## కడప లోక్‌సభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వైఎస్ షర్మిల

కడప: కడప నుంచి లోక్‌సభ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల కొద్దిసేపటి క్రితం నామినేషన్ దాఖలు చేశారు. వైఎస్ వివేకా కుమార్తె సునీతతో కలిసి కడప కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అందించారు. అంతకుముందు ఇడుపులపాయలో వైఎస్ ఘాట్ వద్ద నామినేషన్ పత్రాలను ఉంచి షర్మిల నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడప నియోజకవర్గ ప్రజలు ఈ ఎన్నికల్లో మంచి తీర్పు ఇస్తారని భావిస్తున్నట్టు పేర్కొన్నారు. అంతకుముందు షర్మిల ఎక్స్‌లో పోస్టును షేర్ చేస్తూ.. “ఒక అపురూప ఘట్టం ఆవిష్కరించబోతున్న ఈ సందర్భంలో, దేవుని దీవెనలు, నాన్న ఆశీర్వాదం, నా ప్రియమైన అమ్మ, ముద్దుల బిడ్డల శుభాకాంక్షలు అందుకుని, న్యాయం కొరకు, విజయం వైపు ఈ అడుగు వేస్తున్నాను. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గారిని, వైఎస్ వివేకానందరెడ్డి గారిని మరిచిపోలేని ప్రజలు, అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నా. ధర్మం వైపే మన కడప ప్రజలు నిలబడతారని ఆశిస్తుంది మీ రాజశేఖర్ రెడ్డి బిడ్డ” అని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన సివిల్స్ ర్యాంకర్ అనన్యరెడ్డి

హైదరాబాద్: సివిల్స్ థర్డ్ ర్యాంకర్ అనన్యరెడ్డి శనివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ముఖ్యమంత్రి ఆమెకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు. అనన్యరెడ్డి తొలి ప్రయత్నంలోనే మూడో ర్యాంకు సాధించారు. తెలంగాణ విద్యార్థినికి వరుసగా రెండోసారి మూడో ర్యాంకు వచ్చింది. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే సివిల్ సర్వీసెస్ పరీక్ష 2023లో తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు సత్తా చాటారు. తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు అరవై మంది విజేతలుగా నిలిచారు. మహబూబ్ నగర్‌కు చెందిన దోనూరి అనన్యరెడ్డి తొలి ప్రయత్నంలో జాతీయస్థాయిలో మూడో ర్యాంకు సాధించారు. దీంతో ఆమెకు అభినందనలు వెల్లువెత్తాయి.

### ఆవు పాలలో హెచ్5ఎన్1 బర్డ్ ఫ్లూ వైరస్...

## డబ్ల్యూహెచ్ఓ హెచ్చరిక

ఢిల్లీ: అమెరికాలో బర్డ్ ఫ్లూ కలకలం రేగింది. మొదటిసారిగా ఆవు పాలలో హెచ్5ఎన్1 బర్డ్ ఫ్లూ వైరస్ ఆనవాళ్లు కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. టెక్సాస్, కాన్సాస్, మిషిగాన్, న్యూ మెక్సికో, ఇడాహో, ఒహాయో, నార్త్ కరోలినా రాష్ట్రాల్లోని 13 పశువుల మందల్లో బర్డ్ ఫ్లూ ప్రబలినట్టు గుర్తించారు. దీనిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కూడా స్పందించింది. అమెరికాలోని ఆవు పాలలో హెచ్5ఎన్1 వైరస్ అధిక సాంద్రతల్లో ఉండడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. పచ్చి పాలలోనే ఈ వైరస్ ఉన్నట్టు గుర్తించగా, పాలను వేడి చేసినప్పుడు ఈ వైరస్ నిర్మూలించబడుతుందని నిపుణులు అంటున్నారు. అయినప్పటికీ అప్రమత్తంగా ఉండాలని డబ్ల్యూహెచ్ఓ హెచ్చరించింది. బర్డ్ ఫ్లూ కారక హెచ్5ఎన్1 వైరస్ 1996లో తొలిసారిగా గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా 2020 నుంచి బర్డ్ ఫ్లూ తీవ్రత అధికమైంది. లక్షలాది పక్షులు, కోళ్లు మృత్యువాతపడ్డాయి. అయితే మనుషులు, పిల్లులు, ఎలుగుబంట్లు, నక్కలు, పెంగ్విన్లు, మింక్స్ వంటి జీవుల్లోనూ ఈ వైరస్ ఇన్ఫెక్షన్లు కలిగిస్తుండడం కలవరపరుస్తోంది. ఆవులు, మేకలను బర్డ్ ఫ్లూ ఏమీ చేయదనే భావన గతంలో ఉండేది. అయితే ఇటీవల పరిణామాలతో బర్డ్ ఫ్లూ బాధిత జీవుల్లో ఆవులు, మేకలను కూడా చేర్చారు.

### భారత్ లో ఇక ఏ వయసు వారైనా

## ఆరోగ్య బీమా పాలసీ తీసుకోవచ్చు!

ఢిల్లీ: భారత్ లో ఇక ఏ వయసు వారైనా హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు కొనుగోలు చేయవచ్చు. ఇప్పటివరకు భారత్ లో 65 ఏళ్ల వయసు వరకు మాత్రమే హెల్త్ పాలసీలు తీసుకునే అవకాశం ఉంది. అయితే, ఇప్పుడా నిబంధనను ఎత్తివేశారు. 65 ఏళ్లకు పైబడిన వృద్ధులు సైతం ఆరోగ్య బీమా పాలసీలను కొనుగోలు చేయవచ్చు. ఈ మేరకు ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్ మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్ డీఏఐ) ప్రకటన చేసింది. ఇది 2024 ఏప్రిల్ 1 నుంచి వర్తిస్తుందని ఐఆర్ డీఏఐ వెల్లడించింది. అన్ని వయసుల వారికి ఆరోగ్య భద్రత కల్పించడమే తమ ఉద్దేశం అని స్పష్టం చేసింది. తమ తాజా నిర్ణయం ద్వారా... ఇకపై బీమా కంపెనీలు వృద్ధులు, విద్యార్థులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు, ఇలా వివిధ వర్గాల వారికి ప్రత్యేకంగా బీమా పాలసీలు రూపొందించే అవకాశం ఉంటుందని ఐఆర్ డీఏఐ వివరించింది. అంతేకాదు, బీమా విధానంలో ఇటీవల తెచ్చిన మార్పులతో ఇక మీదట బీమా కంపెనీలు క్యాన్సర్, గుండె, మూత్ర పిండాల వైఫల్యం, ఎయిడ్స్ వంటి ప్రమాదకర జబ్బులతో బాధపడేవారికి బీమా పాలసీలు నిరాకరించడం కుదరదు. ఇంతకుమునుపే వున్న కొన్ని వ్యాధుల విషయంలో హెల్త్ ఇన్సూరెన్స్ వెయిటింగ్ పీరియడ్ ను 48 నెలల నుంచి 36 నెలలకు తగ్గిస్తున్నట్టు ఐఆర్ డీఏఐ తన నోటిఫికేషన్ లో పేర్కొంది. అంతేకాదు, పాలసీ సమయంలో ఆ వ్యాధులను పాలసీదారు వెల్లడించినా, వెల్లడించకపోయినా 36 నెలల తర్వాత ఆయా క్లెయిమ్లను తిరస్కరించడానికి ఇకపై వీల్లేదు. ముఖ్యంగా, పాలసీదారులు ఆసుపత్రిలో చేరినప్పుడు వారికి ఆసుపత్రి ఖర్చులను భర్తీ చేసేందుకు బీమా సంస్థలు నష్టపరిహారం విధానం అవలంబిస్తుంటాయి. అయితే ఈ నష్టపరిహారం విధానంపై కేంద్రం నిషేధం విధించింది. ఇకమీదట బీమా కంపెనీలు తమ కవరేజిలో ఉన్న వ్యాధితో బాధపడే వ్యక్తికి స్థిరమైన ఖర్చులను అందించాల్సి ఉంటుంది. ప్రయోజన ఆధారిత పాలసీలను మాత్రమే వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంటుంది.

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గళం..

## నాగర్ కర్నూల్‌కు బలం

మొదటి పేజి తరువాయి

భుజాన ఎత్తుకొని ప్రజాసేవలోకి అడుగుపెట్టారని చెప్పారు. ఐపీఎస్‌గా పదవిలో ఉన్నప్పుడు పోలీస్ వ్యవస్థలో ఎన్నో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కి ఆయనే ఆద్యుడని వెల్లడించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు ఐక్యరాజ్యసమితి కోసం ఒకప్పటి యుగోస్లావియాలో కూడా పని చేశారని గుర్తుచేశారు. తన సేవలకు గాను రాష్ట్రపతి పురస్కారం, యునైటెడ్ నేషన్స్ పోలీస్ మెడల్, పోలీస్ గ్యాలంట్రి మెడల్ వంటి ఎన్నో అత్యున్నత పురస్కారాలను అందుకున్నారని తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాక కేసీఆర్ నాయకత్వంలో జరిగిన గురుకుల విద్యావిప్లవంలో ప్రవీణ్ కుమార్ నిర్వహించిన పాత్ర అమోఘమైనదని చెప్పారు. సాంఘిక సంక్షేమ గురుకులాల ద్వారా ఎందరో బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు అందుకోవడానికి, ప్రతిష్టాత్మక విద్యాలయాల్లో సీట్లు సంపాదించడానికి.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో క్రీడలో రాణించడానికి తన తోడ్పాటును అందించారని తెలిపారు. ప్రవీణ్ కుమార్ ఇప్పుడు నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారని వెల్లడించారు. సమర్థత గల నాయకులు పార్లమెంట్‌లో ఉంటే ఆ పదవికి వన్నె తేవడం ఖాయమని, మన సమస్యల పరిష్కారం తథ్యమన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గళం.. నాగర్‌కర్నూల్‌కు బలమంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాగా, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై బీఆర్ఎస్ పార్టీ ఓ వీడియోని విడుదల చేసింది.

## హామీలపైన ఉత్కంఠ...!!

మొదటి పేజి తరువాయి



**భారీ అంచనాలు**

ఏపీలో ఎన్నికల సమయంలో మేనిఫెస్టో పైన రాజకీయంగా భారీ అంచనాలు ఉన్నాయి. టీడీపీ గత మహానాడు లో సూపర్ సిక్స్ పేరుతో సంక్షేమ పథకాలు ప్రకటించారు. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో ప్రతీ సభలో వీటిని ప్రస్తావిస్తున్నారు. జగన్ ఎన్నికల మేనిఫెస్టో పైన గతంలో స్పష్టత ఇచ్చారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేసామని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఇప్పుడు తాము అమలు చేసేదే చెబుతామని జగన్ చెప్పుకొచ్చారు. ఈ సారి మేనిఫెస్టోలో కూటమి, వైసీపీ నుంచి ఎలాంటి హామీలు ఇస్తారనేది కీలకంగా మారుతోంది. హోరా హోరీగా సాగుతున్న ఎన్నికల యుద్ధంలో ఇప్పుడు రెండు వైపులా మేనిఫెస్టోల పైన రాజకీయంగా చర్చ సాగుతోంది.

రుణమాఫీ ఉండేనా

వైసీపీ మేనిఫెస్టోలో రైతు రుణమాఫీ పైన హామీ ఇస్తారా లేదా అనేది కీలక అంశంగా మారుతోంది. జగన్ తన బస్సు యాత్రలో భాగంగా పలు వర్గాల ప్రజలతో మమేకం అయ్యారు. ఆ సమయంలోనూ అనేక మంది రైతు రుణమాఫీ చేయాలని అభ్యర్థించారు. పార్టీ నేతలు సైతం ఇదే అంశాన్ని జగన్ వద్ద ప్రస్తావించారు. కానీ, జగన్ మాత్రం రుణమాఫీ పైన ఎలాంటి హామీ ఇవ్వలేదు. ఇప్పుడు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్న ఎన్నికల యుద్ధంలో జగన్ రుణమాఫీ చేస్తారా..చేస్తే ఎంత మేర చేస్తారనేది పార్టీలో చర్చ సాగుతోంది. 2014 లో చంద్రబాబు రైతు రుణమాఫీ హామీ ఇచ్చి..అమలు చేయని అంశాన్ని జగన్ ప్రతీ సభలోనూ ప్రస్తావన చేస్తున్నారు. ఇటు కూటమి సైతం రుణమాఫీ పైన హామీ ఇస్తుందనే వాదన వినిపిస్తోంది.

రాజకీయ ఉత్కంఠ


2019 ఎన్నికల సమయంలో డ్వాక్రా మహిళలకు రైతు రుణమాఫీ హామీ ఇచ్చి అమలు చేసారు. ఈ సారి మహిళలకు ఎలాంటి హామీలు దక్కుతాయనేది చర్చ సాగుతోంది. మహిళలకు ఆర్థిక ప్రయోజనం కలిగేలా హామీలు ఉంటాయని చెబుతున్నారు. అదే విధంగా ప్రస్తుతం అందిస్తున్న రూ 3 వేల పెన్షన్ పెంపు పైనా ప్రకటన ఉండే అవకాశం ఉంది. రైతు భరోసా పెంపు పైన కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. కూటమి ఇచ్చే హామీలు..వైసీపీ మేనిఫెస్టోలో ఇచ్చే హామీలు ఓటింగ్ లో ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. దీంతో..జగన్ విడదల చేసే మేనిఫెస్టోలో ఇప్పుడు ఎలాంటి హామీలు ఉంటాయనేది రాజకీయంగా ఆసక్తిని పెంచుతోంది.

# రెండు పార్టీలకు చెక్ పెట్టేలా వ్యూహరచన



అమరావతి: బస్సు యాత్రతో రెండు పార్టీలకు చెక్ పెట్టేశారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. ఏపీలో మరోసారి అధికారంలోకి రావడం మాత్రమే తన లక్ష్యం కాదని, రాజకీయంగా టీడీపీ, జనసేన పార్టీలు కోలుకోలేని దెబ్బ కొట్టేలే ప్లాన్ చేశారు. పలువురు కీలక నేతలతో సమావేశమైన జగన్ వ్యూహాలకు పదును పెట్టారు. అస్సలు ఇంతకు బస్సు యాత్రతో వైఎస్ జగన్ వేసిన అడుగులు ఎంటీ..? తెలుగుదేశం, జనసేన పార్టీలకు వైఎస్ చెక్ పెట్టేసినట్లేనా..?. రెండోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్రతో విపక్షాల వ్యూహాలకు అంతు చిక్కడం లేదు. సీఎం జగన్ బస్సు యాత్రతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పర్యటనకు అడుగడుగునా ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోంది. మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఒక వైపు ప్రజలో వస్తున్న స్పందన, రెండోవైపు పార్టీ నేతలు జోష్ నింపితూ ఎక్కడికక్కడే వ్యూహరచన చేస్తున్నారు. తాజాగా జగన్ బస్సు యాత్రతో విపక్షాలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందట. నిన్న మొన్నటి వరకు పరదాల వీరుడు అంటూ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎగతాళి చేసిన విపక్షాల నేతలు బస్సు యాత్రతో ప్రజల్లోకి వెళ్ళడం వైసీపీకి అనుకున్నంత దానికంటే అధికంగా మైలేజ్ రావడంతో వైసీపీలో జోష్ నింపుతోంది. తాజాగా విపక్షాలకు గట్టి కౌంటర్ ఇచ్చేందుకు అంతే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ ముందుకు వెళ్తున్నారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా రాయలసీమ, కోస్తా జిల్లాల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బస్సు యాత్ర విజయవంతం అయ్యింది. ఇతర పార్టీల నుంచి చేరికలు, బహిరంగ సభలు, ముఖాముఖీలు, రోడ్ షోలతో ఇప్పటి వరకు ఫుల్ జోష్‌తో ముందుకు వెళ్తున్న సీఎం జగన్ తాజాగా బస్సు యాత్రతో మరో దెబ్బ కొట్టారు. విపక్షాలు మేల్కొనే లోపు రెండు పార్టీలకు కంటి మీద కునుకు లేకుండా చేశారట వైసీపీ అధినేత. బస్సు యాత్రతో టీడీపి, జనసేన పార్టీలకు వైఎస్ జగన్ చెక్ పెట్టేశారట. తెర వెనుక ఉంటూనే రెండు పార్టీల ఊహకు అందని విధంగా అడుగులు వేశారు. ఒకవైపు ప్రజల్లో ఉంటూనే కూటమితో కలిసి అడుగులు వేస్తూ ముందుకు వెళ్తున్న పవన్ కల్యాణ్, చంద్ర బాబుకు చెక్ పెట్టేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం అమలు చేస్తున్నారట. తన బస్సు యాత్రతో ఆయా జిల్లాల్లో పర్యటిస్తున్న సీఎం జగన్, తాజాగా టీడీపి, జన సేన పార్టీకి భారీ దెబ్బ కొట్టారట. అందులో మొదట వరుసలో ఉంది జనసేన. దాదాపు జన సేన పార్టీకి మొదటి నుంచి అండగా నిలిచిన రాష్ట్ర స్థాయిలో కీలక నేతలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేతలను వైసీపీలోకి ఆహ్వానించారు. ఇప్పటికే టీడీపీని కోలుకోలేని విధంగా దెబ్బ కొట్టిన జగన్, తాజాగా జనసేన పార్టీకి భారీగానే పూడ్చుకోలేని నష్టాన్ని సీఎం జగన్ ఆపార్టీకి తెచ్చారట. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీని అంటిపెట్టుకుని ఉన్న పార్టీ ముఖ్యనేతలతో పాటు నియోజకవర్గాల ఇంచార్జిలు, మండల స్థాయి ముఖ్య నేతలతో పాటు నియోజక వర్గంలో ఓటర్లను ప్రభావితం చేయగలిగిన ముఖ్య నేతలను వైసీపీలో ఆహ్వానించి పార్టీ కండువా కప్పేశారు సీఎం జగన్. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా కీలక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు వారే అని దాదాపు డిసైడయిన 15 మందికి పైగా కీలక నేతలు అంతా వైసీపీలో చేరారట. టికెట్ ఇవ్వలేదని లేదన్న అసంతృప్తితో ఉన్న నేతలు ఆంతా అన్ కండీషనల్‌గా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతుండంతో ఇప్పుడు వీరంతా పవన్ కళ్యాణ్ కు ఏకుకు మేకై కూర్చున్నారట. ఇక జన సేన పార్టీ మాత్రమే కాకుండా టీడీపీకి సైతం తన బస్సు యాత్రతో చెక్ పెడుతూ వస్తున్నారు సీఎం జగన్. టీడీపీ అధినేత వరుస పర్యటనలతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న వేళ ఆ పార్టీ క్రియా సీలక నేతలకు గాలం వేస్తోంది వైసీపీ. ఇప్పటికే టీడీపి నుంచి రాయలసీమ, కోస్తా జిల్లాలకు చెందిన కీలక నేతలు వైసీపీలో చేరడంతో త్వరలోనే మరికొన్ని చేరికలు ఉండేలాగా వైసీపీ కార్యాచరణ సిద్ధం చేస్తోందట. పొత్తుల పంచాయితీతో పాటు టీడీపీకి పట్టున్న నియోజవర్గం పరిధిలో అసంతృప్తులకు గాలం వేస్తోంది వైసీపీ. ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీగా ఉన్న సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యేలోపు మరికొన్ని చేరికలు వైసీపీలో ఉండేలా అడుగులు వేస్తున్నారు.

# కేజీఎఫ్-3ని చూడాలంటే సర్వేపల్లికి రావాలి



నెల్లూరు జిల్లా: టీడీపీ అధినేత చంద్రబాబు ఇవాళ నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరులో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.... ఈ ఎండల కారణంగా కలుగుతున్న మంట కంటే, ఈ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న మంటే ఎక్కువగా ఉందని అన్నారు. ఎండల బాదుడు కంటే వైసీపీ ప్రభుత్వ బాదుడే ఎక్కువగా ఉందని ఈ సభను చూస్తే అర్థమవుతోందని, రాజకీయ వేడి ముందు వేసవి వేడి కొట్టుకుపోతుందని పేర్కొన్నారు. ఈ అగ్నిలో మే 13న వైసీపీ మసైపోతుందని వ్యాఖ్యానించారు. “ఈ ముఖ్యమంత్రికి ఒళ్లంతా అహంకారం. ఎక్కడికక్కడ దోచుకోవడం తప్ప ఇంకేమీ తెలియదు. ఇలాంటి ముఖ్యమంత్రిని ఇంటికి పంపించాలి. ఇందాక సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కొన్ని విషయాలు చెప్పారు. నేను ఎప్పుడో కేజీఎఫ్-1, కేజీఎఫ్-2 అని విన్నాను. ఎందుకంటే, నా నియోజకవర్గం కుప్పం పక్కనే కేజీఎఫ్ ఉంటుంది. కుప్పంలో కూడా గోల్డ్ మైన్స్ ఉన్నాయి. కానీ కేజీఎఫ్-1, కేజీఎఫ్-2 చూడాలంటే కోలార్ వెళ్లాలి... కేజీఎఫ్-3 చూడాలంటే సర్వేపల్లికి రావాలి. కేజీఎఫ్ అంటే కాకాణి గోవర్ధన్ ఫీల్డ్స్. కాకాణీ... కేజీఎఫ్ ను సృష్టించుకున్నావు... అందులోనే నిన్ను పాతిపెడతా! అక్రమంగా క్వార్ట్జ్ తవ్వకాలు, సిలికా తవ్వకాలు, గ్రావెల్ తవ్వకాలు... ఈ అవినీతి మంత్రి ఎంత లోతుకు కూరుకుపోయాడంటే... మళ్లీ పైకొచ్చే అవకాశమే లేదు... శాశ్వతంగా గోతిలోనే ఉంటాడు! నువ్వు తవ్విన గోతులే, నువ్వు కొట్టిన కొండలే, నువ్వు దోచిన ఈ సహజ వనరులే నీ రాజకీయ జీవితానికి సమాధి కట్టబోతున్నాయి... ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తున్నా. ఇది కాకాణి ఇలాకా... ఆయన వ్యవసాయ మంత్రిగా ఉన్నారు. ఆయనకు రైతుల కష్టాలు తెలుసా? రైతులకు ఆయన వల్ల మేలు జరిగిందా? ఇలాంటి మంత్రి ఉండడం సర్వేపల్లికి పట్టిన ఖర్మ! ఈయన అరాచకాలు, అక్రమ టోల్ గేట్ తో కృష్ణపట్నం నుంచి కంటైనర్ టెర్మినల్ తమిళనాడుకు వెళ్లిపోయింది... తద్వారా 10 వేల మంది ఉపాధి కోల్పోయారు. మితిమీరిన జోక్యం, మితిమీరిన దోపిడీతో ఇష్టారాజ్యంగా వ్యవహరించాడు. అలాంటి వ్యక్తిపై పోరాడి పోరాడి సోమిరెడ్డి బక్కచిక్కిపోయాడు... అతడు మాత్రం దోచుకుని దోచుకుని ఒళ్లు బలిసిపోయింది. ఈ గూడూరు ప్రాంతంలో ఒక్క సిలికా ద్వారానే రూ.4,500 కోట్లు దోపిడీ జరిగింది. లీజుదారులను తరిమేసి టన్నుకు రూ.1400 వసూలు చేస్తున్నారు. క్వార్ట్జ్ టన్ను రూ.3 వేలు ఉంటే, అక్రమంగా తవ్వేస్తూ రూ.50 వేలకు అమ్ముకుంటున్నారు. క్వార్ట్జ్ లోనూ దాదాపుగా రూ.4 వేల కోట్లు దోచేశారంటే వీళ్లను ఏమనాలి?” అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

## రేవంత్ మాటలు బూమ్ రాంగ్ అయ్యాయా ?




హైదరాబాద్: మహబూబ్ నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నామినేషన్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగం బూమ్ రాంగ్ అయిందా ? ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ఇటీవల రేవంత్ చేస్తున్న ప్రసంగాలు కాంగ్రెస్ పార్టీకి ఇబ్బంది కలిగిస్తున్నాయా అంటే పార్టీ వర్గాలు నిజమే అంటున్నాయి. తాజా పరిణామాలు అదే విషయం స్పష్టం చేస్తున్నాయి. తాజాగా పాలమూరులో మాట్లాడిన రేవంత్ “కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు మీరు ఎన్ని కుట్రలు చేసినా పండబెట్టి తొక్కుకుంటూ పోయి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని లోక్ సభకు పంపిస్తాం” అని అన్నాడు. తాజాగా ఈ వాఖ్యలపై మహబూబ్ నగర్ బీజేపీ అభ్యర్థి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ స్పందించారు. “పండబెట్టి తొక్కుకుంటూ పోతావా ? ఎక్కడ తొక్కుతావే ప్లేస్ చెప్పు రేవంత్ .. నేను అక్కడికి వస్తా .. రేవంత్ వ్యాఖ్యలపై మొత్తం పాలమూరు మహిళలు స్పందించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పాలి” అని పిలుపునిచ్చారు. రేవంత్ వ్యాఖ్యల్లో ఎక్కడా బీజేపీ, డీకే అరుణ ప్రస్తావన లేకపోయినా ఆమె స్పందించడం కలకలం రేపుతున్నది. ఈ పరిణామాలు పార్లమెంటు ఎన్నికల్లో ఎక్కడికి దారితీస్తాయో అని కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి.

### లోకేశ్ కోసం మంగళగిరి నియోజకవర్గంలో

## నారా బ్రాహ్మణి ఎన్నికల ప్రచారం

మొదటి పేజి తరువాయి



సంస్థ నిర్వాహకులను అడిగి వాటి వివరాలు తెలుసుకున్నారు. అంతేకాదు, మిరపకాయలు వలిచి ఉపాధి పొందుతున్న మహిళలతో నారా బ్రాహ్మణి ముచ్చటించారు. గతంలో ఇక్కడ అన్నా క్యాంటీన్ ఉన్నప్పుడు తమకు భోజనానికి ఇబ్బంది ఉండేది కాదని, ఇప్పుడు ఇంటి నుంచే భోజనం తెచ్చుకుంటున్నామని వారు బ్రాహ్మణికి వివరించారు. ఈ విషయాన్ని నేను తప్పకుండా లోకేశ్ సార్ కు చెబుతాను అని బ్రాహ్మణి బదులిచ్చారు. ఇక, చంద్రబాబు గారు తీసుకువస్తున్న సూపర్ సిక్స్ గురించి మీకు తెలుసా? అని వారిని ఆమె ప్రశ్నించారు. అంతేకాదు, సూపర్ సిక్స్ పథకాలను వారికి వివరించారు. మహిళలు బాగుండాలని చంద్రబాబు ఎల్లప్పుడూ కోరుకునే వ్యక్తి అని, ఇంట్లో కూడా ఆయన తమను ఎంతో ప్రోత్సహిస్తుంటారని, ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని చెబుతుంటారని బ్రాహ్మణి వివరించారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె చంద్రబాబు పుట్టినరోజు వేడుకల్లోనూ పాల్గొన్నారు. టీడీపీ శ్రేణులు తీసుకువచ్చిన కేక్ ను కట్ చేసి వారి ఆనందంలో పాలుపంచుకున్నారు.

# నేను బచ్చా అయితే... నా చేతిలో చిత్తుచిత్తుగా ఓడిన నిన్నేమనాలి?



అనకాపల్లి జిల్లా : ఏపీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇవాళ అనకాపల్లి జిల్లా చింతపాలెంలో మేమంతా సిద్ధం సభకు హాజరయ్యారు. నేడు చింతపాలెంలో జనసముద్రం కనిపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. పెత్తందార్లపై యుద్ధం ప్రకటించడానికి వచ్చిన సైన్యంలా ఉందని అభివర్ణించారు. చేసిన మంచి ఏదీ లేక మోసాల, కుట్రలు, అబద్ధాలు, పొత్తులతో వస్తున్న వారిని ఈ ఎన్నికల్లో ఎదుర్కొంటున్నాం... మీరంతా సిద్ధమేనా? అని ప్రశ్నించారు. ప్రతి ఇంటికి, ప్రతి వర్గానికి మంచి చేసి, చేసిన మంచిని చూపించి మనం ఎన్నికలకు వస్తున్నాం అని వివరించారు. చేసిన మంచి ఏదీ లేక... మేం వస్తే ఇది చేస్తాం, ఇకమీదట ఇది చూస్తాం అంటూ మళ్లీ భ్రమలు కల్పిస్తున్న ఇలాంటి అన్యాయస్తులను ఓడించేందుకు మీరంతా సిద్ధమనా? అని అన్నారు. “జగన్ ను ఓడించాలని వారు... పేదలను గెలిపించాలి, ఇంటింటి అభివృద్ధి కొనసాగించాలని మనం చేయబోతున్న ఈ పోరాటంతో 2024 ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయి. అందుకు మీరంతా సిద్ధమేనా? మన ఈ సిద్ధం సభలను చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు, బస్సులు పరిగెడుతున్నాయి. ఆ ఉక్రోషం, కడుపుమంట భగ్గుమని చంద్రబాబు నాపై రాళ్లు వేయమంటున్నాడు, నన్ను దగ్ధం చేస్తానంటున్నాడు. ఇదీ చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మల అజెండా. దీనికోసం వాళ్లకు అధికారం కావాలట... జగన్ ను కొట్టడానికి, జగన్ కు హాని చేయడానికి, రాష్ట్రాన్ని దోచుకోవడానికి, దోచుకున్నది పంచుకోవడానికి వీళ్లకు అధికారం కావాలట. ఈ మధ్య బాబు ఏమంటున్నాడంటే... జగన్ ఒక బచ్చా అని కూడా అంటున్నాడు. అయితే, కృష్ణుడిని బచ్చా అనుకున్న కంసుడు, పూతన, కాళిందిని చూస్తే బాబు గుర్తుకు వస్తున్నారు. రాముడ్ని బచ్చా అనుకున్న సుబాహుడు, మారీచుడు ఇప్పుడు రామోజీ వేషంలోనూ, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ వేషంలోనూ కనిపిస్తున్నారు. హనుమంతుడ్ని బచ్చా అనుకున్న రావణుడు కూడా వీళ్లను చూస్తే గుర్తుకొస్తున్నాడు. చరిత్రలో పోయే కాలం వచ్చినప్పుడు విలన్లందరికీ కూడా అటువైపున నిల్చున్నవారు బచ్చాల్లాగానే కనిపిస్తారు. అయ్యా చంద్రబాబూ... నువ్వు బచ్చా అంటున్న నేను అందరికీ మంచి చేసి ధైర్యంగా ప్రజల్లోకి వస్తున్నా. మరి నువ్వు 14 ఏళ్లు సీఎంగా చేశావు కదా... పేదలకు నువ్వు చేసిన మంచి ఉంటే బచ్చాను చూసి ఎందుకు భయపడుతున్నావు? పొత్తుల కోసం ఎందుకు ఎగబడుతున్నావు? ఈ 75 ఏళ్ల వయసులో నువ్వు పదిమందిని ఎందుకు పోగేసుకోవాల్సి వస్తోంది?. ఇవాళ ఇంటింటికీ మంచి చేసిన మీ బిడ్డ చుట్టూ ఎంతమంది బాణాలు పట్టుకుని ఉన్నారో గమనించండి. మీ బిడ్డ ఒక్కడూ ఒకవైపున... అటువైపున చంద్రబాబు, ఒక ఈనాడు, ఒక ఆంధ్రజ్యోతి, ఒక టీవీ5, ఒక దత్తపుత్రుడు, ఓ బీజేపీ, ఓ కాంగ్రెస్... వీళ్లందరూ సరిపోతున్నట్టుగా కుట్రలు, మోసాలు, అబద్ధాలు... వీరందరూ కలిసి మీ బిడ్డ ఒక్కడి మీద బాణాలు, రాళ్లు, ఆయుధాలు పట్టుకుని చుట్టూ నిలబడి ఉన్నారు. వీళ్లందరి మధ్య మీకు మంచి చేసిన మీ బిడ్డ ఒక్కడే నిలబడి ఉన్నాడు. మరి మీ బిడ్డ జగన్ కు తోడెవరు...? జగన్ కు తోడు ఆ దేవుడు, కోట్లమంది పేదలు, ఇంటింట్లో ఉన్న అక్కచెల్లెమ్మలు అని గర్వంగా చెప్పుకుంటున్నా. నేను సింగిల్ గానే వస్తున్నా నీకెందుకయ్యా బాబూ ఇంత భయం? సింగిల్ గా వస్తున్న ఒక్కడ్ని ఎదుర్కోవాడినికి ఇన్ని నక్కలు ఏకమవుతున్నాయి. అయ్యా బాబూ... నేను బచ్చా అయితే నా చేతిలో చిత్తుచిత్తుగా ఓడిపోయి కేవలం 23 ఎమ్మెల్యేలను మాత్రమే గెలిపించుకున్న నిన్ను ఏమనాలి? నేను బచ్చా అయితే... ఐదేళ్ల తర్వాత కూడా నాతో పోటీకి నువ్వొక్కడివే రావడానికి నీకు ధైర్యం చాలడంలేదు... అరడజను మందిని వెనకేసుకుని వస్తున్న నిన్ను ఏమనాలి?. నేను బచ్చా అయితే... ఈ 58 నెలల్లో గ్రామాలకు, రైతులకు, పేదలకు, అక్కచెల్లెమ్మలకు, పిల్లలకు, అవ్వాతాతలకు, సామాజిక వర్గాలకు నేను చేసిన మంచి, ఇంటింటికీ చేసిన అభివృద్ధి... నువ్వు 14 ఏళ్లు సీఎంగా ఉన్నా ఎందుకు చేయలేకపోయావు బాబూ? నిన్ను ఏమనాలి?” అంటూ సీఎం జగన్ వాడీవేడిగా ప్రసంగించారు.

# విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో విద్యుత్ ప్రమాదాల నివారణ అవగాహన సదస్సు

### మహబూబాబాద్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జె నరేష్





బయ్యారం)(**గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నామలపాడు లో ఏకలవ్య మోడల్ స్కూల్లో విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో విద్యుత్ ప్రమాద నివారణ సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మహబూబాబాద్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జె.నరేష్ మాట్లాడుతూ ఇంతకు ముందు జరిగిన విద్యుత్ ప్రమాదాలకు గల కారణాలను వివరిస్తూ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రజెంటేషన్ రూపంలో తెలియజేశారు,తద్వారా విద్యార్థులను తమ తల్లిదండ్రులకు, బంధుమిత్రులకు, తోటి వారికి విద్యుత్ ప్రమాదాల పట్ల అవగాహన కల్పించవలసిందిగా కోరారు,అలాగే విద్యుత్తును పొదుపుగా వినియోగిస్తూ , విద్యుత్ వినియోగం పట్ల తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా వివరించారు, ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రవి బాబు,వైస్ ప్రిన్సిపల్ గీతా,విద్యుత్ అధికారులు ఎస్.ఏ.వో సంతోష్, డి.ఈ లు శ్రీకాంత్ , విజయ్, మధుసూదన్, సునీత దేవి, ఏడిఈ ఇందిరాతో పాటు ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు నీల్



టేకులపల్లి (**గౌతమ్ న్యూస్ ):** ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో నీరు, నీడ.ప్రథమ చికిత్స , సౌకర్యాలను విధిగా కల్పించాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ డిమాండ్ చేశారు. మండలంలోని తుమ్మలచెలక ఉపాధి హామీ. కూలీలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూలీలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు వేసవికాలంలో జీవనం కోసం ఉపాధి పని చేస్తున్న కూలీలకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. గత సంవత్సరం ఉపాధి హామీ వేతనాలు అందలేదని వాటిని తక్షణమే ఉపాధి హామీ కూలి ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు అందజేయాలని కోరారు.కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 750 రూపాయలు కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఊకే రామకృష్ణ ,చింత, రవి సువర్ణభాక రాంబాబు, వీసం రెడ్డయ్య,బుచ్చయ్య,కోరం లక్ష్మి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# భానుడి కోపాగ్నికి కారు దగ్ధం



నల్లబెల్లి(**గౌతమ్ న్యూస్ ):** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ సమీపంలో కారు దగ్ధమైంది గూడెప్పాడ్ చెందిన వ్యక్తులు తాసిల్దార్ కార్యాలయంలో పని నిమిత్తం వచ్చి కారు పార్కింగ్ చేసి పని చూసుకొని బయటికి వచ్చేసరికి కారు దగ్ధమైతూ కనిపించింది స్థానికులు సకాలంలో స్పందించి మంటలు ఆర్పివేశారు లేనిచో కారు పూర్తిగా కాలిపోయేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..


# అగ్ని ప్రమాదాలను అరికడదాం





మెట్టుపల్లి(**గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ వారోత్సవాలను చివరి రోజు భాగంగా శనివారం అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ ఎక్విప్మెంట్ స్టాల్ పెట్టి పట్టణంలోని గ్రామ ప్రజలు మరియు పరిసరాలు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఎస్టిఓ ఏ.శంకర్ పాల్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో బి.మల్లికార్జున్ యాదవ్ అగ్నిమాపక అధికారి,ప్రసాద్ గంగాధర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మధు యాష్కిగౌడ్ ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరం చంద్



మెట్టుపల్లి(**గౌతమ్ న్యూస్ ):** టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ని సుప్రీంకోర్టు న్యాయవాది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి కరం చంద్ ఈ రోజు ఉదయం బంజారాహిల్స్ లోని ఆయన నివాసానికి వచ్చి పరామర్శించారు. మధుయాష్కి గౌడ్ వారి తల్లి అనసూయ.ఇటీవల మరణించిన నేపథ్యంలో.. కొమిరెడ్డి కరం చంద్ . ఆమె చిత్రపటాన్ని నివాళులర్పించి తన సంతాపాన్ని ప్రకటించారు. మధుయాష్కి గౌడ్ ను సానుభూతిని తెలియజేశారు....

# పాలిటెక్నిక్ కళాశాలలో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్ ):** వనపర్తి జిల్లా కేంద్రంలో గల శ్రీ కృష్ణదేవరాయ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2024- 25 విద్యా సంవత్సరానికి గాను వివిధ కోర్సుల్లో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.చంద్రశేఖర్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు వచ్చే నెల ఏప్రిల్ 22 వరకు దరఖాస్తులు చేసుకోవాలని పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష మే 17న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఒకటిగా పేరుగాంచిన వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రతి సంవత్సరం వివిధ కోర్సుల్లో విద్యార్థులు పెద్ద ఎత్తున చేరుతున్నారని ఆయన తెలిపారు, సాంకేతిక విద్య కున్న



ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో ఉద్యోగ పరంగా ఎంతో ప్రాముఖ్యత గాంచిన పాలిటెక్నిక్ సాంకేతిక విద్య నిరుద్యోగ



యువతీ యువకుల భవిష్యత్తుకు మార్గదర్శనం చూపిస్తుందని ప్రిన్సిపాల్ అన్నారు. వనపర్తి కెడిఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గల కోర్సుల వివరాలను ఆయన వెల్లడిస్తూ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులు ఉన్నాయని ఇందులో చేరడానికి పదవ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ అర్హతతో డీఫార్మసీలో కూడా సీట్లు ఉన్నాయని తెలిపారు. మొత్తం ఒక్కొక్క కోర్సులో 60 సీట్లు చొప్పున ఖాళీలు ఉన్నాయని వీటి కోసం ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో వచ్చేనెల ఏప్రిల్ 22 వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించిందని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. వంద రూపాయల అపరాధ రుసుముతో ఏప్రిల్ 24 తేదీ వరకు దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉందని, 300 రూపాయల అపరాధ రుసుముతో ఏప్రిల్ 26 వరకు పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని ఆయన తెలిపారు.

# రికార్డు స్థాయిలో "బీరుల"అమ్మకాలు

## అధిక ఉష్ణోగ్రతలే కారణం!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో (**గౌతమ్ న్యూస్ ):** తెలంగాణలో దంచి కొడుతున్న ఎండల వల్ల మద్యం షాప్ లో బీరుల్ల అమ్మకాలు రికార్డ్ స్థాయికి చేరుకున్నది, ఏప్రిల్ నెలలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతతో ప్రజలు అవుతున్న తరుణంలో దాహం తట్టుకోలేక మందుబాబులు వైన్స్ షాపులకు ఎగబడుతున్నారు, ఏప్రిల్ ఒకటి నుంచి 18 తారీకు వరకు 670 కోట్ల రూపాయల కేవలం బీరుల్లు విక్రయాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు, దాదాపు 28% ఒక ఏప్రిల్ నెలలోనే రికార్డు స్థాయిలో బీర్ల అమ్మకాలు



జరిగాయి, ఎండకు తట్టుకోలేక మందు ప్రియులు వైన్స్ షాపులలో ప్రతినిత్యం కిటకిటలాడుతున్నారు, ఉదయం 11 గంటల నుంచి మొదలుకుంటే రాత్రి 10 గంటల వరకు వైన్ షాపులు మందు బాబులతో మజాగా కొనసాగుతున్నాయి, మద్యమం అమ్మకాలపై ప్రభుత్వం పూర్తిగా స్వేచ్ఛను ఇవ్వడం బెల్ట్ షాపులో కూడా జలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి, ప్రభుత్వమే ప్రోత్సహిస్తుందని ఎక్సైజ్ అధికారులు సమాధానం చెబుతున్నారు, ఎక్కడ బెల్ట్ షాపుల్లో మద్యమం అరికట్టడానికి కేసులు




నమోదు చేయడానికి వెళ్ళిన ఎక్సైజ్ మద్యపాన శాఖ అధికారులకు ఎమ్మెల్యేలు మంత్రుల గురించి రికమెండ్ పైరవీలు వస్తున్నాయని ఎక్సైజ్ శాఖ అధికారులు అంటున్నారు, మొత్తం మీద మద్యపానం ప్రజల జీవితాలకు ప్రాణ సంకటంగా మారినప్పటికీ మందు ప్రియులు మద్యమం లేకపోతే ఒక నిమిషం కూడా తమ ఆరోగ్యాలు అదుపులో ఉండడం లేదని వెంటనే పక్షవాతం వస్తుందని భావించి మందు తాగుతే తప్ప తమ ఆరోగ్యం కుదుటపడడం లేదని భావించిన మందు ప్రియులు వైన్ షాపుల వైపు మొగ్గు చూపుతున్నారు, ఈసారి ఎన్నడూ లేనంత ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో ప్రజలు ఎండ వేడిమికి తట్టుకోలేక చిన్న వయసులో ఉన్న యువత కూడా వైన్ షాపుల్లో బీర్లు తాగి సేద తీర్చుకుంటున్నారు, వయసుతో సంబంధం లేకుండా ఈ ఎండాకాలంలో బీరులను సేవించడం వల్ల ఆనందాన్ని పొందుతున్నారు, నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపుల్లో సిట్టింగ్ అనుమతి లేకపోయినప్పటికీ సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారుల అండదండలతో అక్రమసిటింగ్ నడిపిస్తూ వైన్ షాపు యజమానులు మూడు పూలు ఆరు కాయలుగా తమ తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, ఎండలకు తట్టుకోలేక వైన్ షాపుల్లో బీరులు దొరకక ఒకరిపై ఒకరు పోటీపడుతూ అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారని ఇదే అదునుగా భావించిన వైన్ షాప్ యజమానులు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని మందు ప్రియులు ఆరోపిస్తున్నారు, ఎమ్మార్పీ ధరకు మద్యమాని విక్రయించాలని నిబంధనలు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఈ ఎండాకాలంలో బీర్ల కొరత ఏర్పడడం అను కున్నంత స్టాకు రాకపోవడం వల్లనే అధిక ధరలకు బీరులను కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తుంది, మొత్తం మీద ఏప్రిల్ నెలలోనే ఈ విధంగా ఉంటే వచ్చే మే నెలలో మద్యమం షాపుల్లో బీర్ల కొరత అధికమయ్యే అవకాశం లేకపోలేదు, పెరుగుతున్న డిమాండ్కు అనుగుణంగా వైన్ షాప్ యజమానులు కూడా ఇదే అదునుగా భావించి మద్యమం ధరలను అధిక ధరలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి, ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యమం ధరలను నియంత్రణలో పెట్టాలని మందుబాబులు డిమాండ్ చేస్తున్నారు,



# తప్పుల తడకగా విద్యాశాఖ టైం టేబుల్



నల్లబెల్లి(**గౌతమ్ న్యూస్ ):** 9వ తరగతి బయాలజికల్ పరీక్ష ఉదయం 10:45 నుంచి మధ్యాహ్నం 12:15 గంటల వరకు ఎనిమిదో తరగతి బయోలాజికల్ పరీక్ష మధ్యాహ్నం 12:30 నుంచి 3:15 గంటల వరకు మండుటెండలో పరీక్ష ఎలా రాయాలని 8 తరగతి విద్యార్థుల ఆందోళన టైం టేబుల్ సవరించాలని విద్యార్థి ఉపాధ్యాయ సంఘాల డిమాండ్ తప్పుల తడకగా ఎస్ ఏ- 2 పరీక్షల టైం టేబుల్ విద్యాశాఖ అధికారుల ఆనాలోచిత నిర్ణయాలతో పరీక్షల టైం టేబుల్ లో తప్పులు దొరికాయి 8వ తరగతి బయోలాజికల్ సైన్స్ పరీక్ష ఈనెల 20న మధ్యాహ్నం 12:30 నుంచి 3:15 గంటల వరకు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు ఎండలు మండుతుండడంతో పరీక్షలు ఎలా రాయాలని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు ఒకటి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షలకు ఎస్ఏ-2 సంబంధించిన టైం టేబుల్ రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ మండలి డైరెక్టర్ రూపొందించారు .అన్ని సబ్జెక్టులకు ఒకే పేపర్తో పరీక్షలు నిర్వహిస్తుండగా 8 9 తరగతి తరగతుల ఫిజికల్ సైన్స్ బయాలజికల్ సైన్స్ పరీక్షల్లోనూ వేర్వేరు సమయాల్లో నిర్వహించాలి 9వ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ పరీక్ష ఉదయం 9 నుంచి 10:30 గంటల వరకు బయాలజికల్ సైన్స్ పరీక్ష ఉదయం 10:45 నుంచి మధ్యాహ్నం 12:15 గంటల వరకు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు./ కానీ 8వ తరగతి ఫిజికల్ సైన్స్ పరీక్ష ఉదయం 9 నుంచి 11:45 గంటల వరకు బయాలజికల్ సైన్స్ పరీక్ష మధ్యాహ్నం 12:30 నుంచి 3:15 గంటల వరకు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు తొమ్మిదవ తరగతి కంటే ఎనిమిదో తరగతి విద్యార్థులకు పరీక్షా సమయం ఎక్కువగా నిర్ణయించారని పొరపాటు జరిగి ఉంటే ఎందుకు సరి చేయడం లేదని విద్యావేత్తలు ఉపాధ్యాయ విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. మండుటెండలో మధ్యాహ్నం 3:15 గంటల వరకు పరీక్షలు ఎలా నిర్వహిస్తారో విద్యాశాఖ అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు ఈ నిర్ణయంతో విద్యార్థులు వాళ్ళు ఆందోళన చెందుతున్నారు వెంటనే పరీక్షల సమయాన్ని సరిచేయాలని కోరుతున్నారు ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది మధ్యాహ్నం 3 .15 వరకు పరీక్షలు నిర్వహిస్తే విద్యార్థులు వడదెబ్బతో అస్వస్థకు గురయ్యే ప్రమాదం పొంచి ఉంది 9వ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ బయాలజికల్ సైన్స్ పరీక్ష గంటన్నర చొప్పున నిర్వహించేందుకు సమయం నిర్ణయించి ,ఎనిమిదవ తరగతి విద్యార్థులకు రెండు 45 గంటల సమయం నిర్ణయించడం సరికాదు విద్యాశాఖ అధికారులు పునరాలోచన చేయాలి. 1 నుంచి 9వ తరగతి ఎస్ఏ-2 పరీక్షల టైం టేబుల్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు నిర్ణయించారు వారి ఆదేశాల మేరకే జిల్లాలో పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాటు చేశాం విద్యార్థులు వడదెబ్బకు గురికాకుండా అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకుంటాయి -వాసంతి డిఇఓ

# బీసీ గురుకులకు అన్నా చెల్లెలు ఎంపిక

### రాజిపేట ఆదిత్య, రాజిపేట ఆరాధ్య





నర్సాపూర్ (**గౌతమ్ న్యూస్ ):** శివ్వంపేట: బీసీ గురుకుల పాఠశాల 5వ తరగతికి అన్నా చెల్లెలు ఎంపికయ్యారు. మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన రాజిపేట ఆదిత్య, రాజిపేట ఆరాధ్య గోమారంలోని అక్షర ది ప్లానెట్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నారు. బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల 5వ తరగతి ప్రవేశ పరీక్ష రాశారు. వెలువడిన ఫలితాల్లో ఆదిత్య కౌడిపల్లి తునికి బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలకు, ఆరాధ్య నర్సాపూర్ బీసీ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల(రావెల్లి)కు ఎంపికయ్యారు. అన్నా చెల్లెలు ఇద్దరు ఎంపిక కావడంతో తల్లి దండ్రులు రాజిపేట లావణ్య, రాజిపేట వెంకటేశం, పాఠశాల యాజమాన్యం అభినందించారు.

# రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల ధ్యేయం

### జిల్లా కాంగ్రెస్ నాయకులు,డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (**గౌతమ్ న్యూస్ ):** పాల్వంచ : దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన గాంధీ కుటుంబం నుండి వచ్చిన ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీని భారత ప్రధానిగా చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ కార్యకర్తల కృషి చేయాలనీ డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పాత పాల్వంచలోని 77, 78, 79, 80 పోలింగ్ బూతుల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పట్ల, గాంధీ కుటుంబం పట్ల, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల అపారమైన నమ్మకమున్నదని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ కే సాధ్యం అనే విశ్వాసం ప్రజల్లో ఉందన్నారు. పార్లమెంట్ కు జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు కంకణ బద్దులు కావాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న, పాత పాల్వంచ ముస్లిం మైనారిటీ నాయకులు ఎస్.కె. ఖాజామియా, ఎస్.కె.గౌస్, ఎస్.కె. రెహ్మాన్, ఎస్.కె. కరీం, కాంగ్రెస్ నాయకులు వజ్జల రాము, గడదేసి ప్రభాకర్, లోగాని సురేష్, లోగాని రామకృష్ణ, లోగాని వేణు, వివి.చారి, సోములపెల్లి శ్రీదేవి, కొండపల్లి తిరుపతమ్మ, మసనం శరత్, వెంకట్, దుర్గారావు, ప్రభాకర్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ గురుకుల ప్రవేశ పరీక్ష

టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** టేకులపల్లి మండలం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఈ నెల 28న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ భద్రయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు ఆన్లైన్లో దరఖాస్తు చేసిన విద్యార్థులు అడ్మిట్ కార్డును డౌన్లోడ్ చేసుకోవాలని తమకు కేటాయించిన పరీక్ష కేంద్రానికి తగిన నిర్ణిత సమయంలో హాజరుకావాలని కోరారు.ఏకలవ్య మోడల్ గురుకుల ప్రవేశ పరీక్ష రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## మున్సిపల్ కార్మికుడు మృతికి సీఐటీయూ సంతాపం

### మృతుడి కుటుంభం లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి



ఇల్లందు **(గౌతమ్ న్యూస్ ):** మున్సిపల్ వాటర్ వర్క్స్ లో పనిచేస్తూ అనారోగ్యం కారణంగా మృతి చెందిన ముకుందం మృతికి సీపీఎం,సీఐటీయూ నేతలు సంతాపం తెలిపి వారి కుటుంభానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ముందుగా మృతుడి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం సీపీఎం పార్టీ,సీఐటీయూ నేతలు మాట్లాడుతూ మృతుడి కుటుంబ సభ్యులకు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు గారిని కోరారు. ఈ కార్యక్రమం లో అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్ రావు,తాళ్లూరి కృష్ణ పాల్గొన్నారు.

## స్కూల్లో పరికరాలతో పిల్లలు సీడీపీవో తార



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** అంగన్వాడీ పాఠశాలలో ప్రీస్కూల్ను సద్వినియోగం చేసుకోవాలని టేకులపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ కె.ఎం.తార అన్నారు. శనివారం టేకులపల్లి మండలం చింతోని చెలక గ్రామ పంచాయితీ పరిధిలో అంగన్వాడీ వార్షికోత్సవాల ప్రోగ్రామ్లో భాగంగా హాజరైన పిల్లల తల్లులకు సీడీపీవో కె.ఎం తార ఆధ్వర్యంలో ప్రీస్కూల్పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్కి పిల్లల్ని పంపించడం వలన శారీరకంగా మానసికంగా సాంఘికంగా అభివృద్ధి చెందుతారు అని ప్రీస్కూల్ను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జి.లక్ష్మీ, టీచర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కె లక్ష్మీపురం గ్రామంలో ముత్యాలమ్మ పండగ సంబరాలు



భద్రాద్రికొత్తగూడెం**(గౌతమ్ న్యూస్ ):** భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండల పరిధిలోని కే లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ గుడి పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్మించారు. ముత్యాలమ్మ గుడి భూదానం చేసిన నంది సత్యంకు గ్రామ కమిటీ సభ్యులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమం సమక్షంలో కొర్రల దేవునికి ఆటపాటలతో మహిళలు జలబిందెలు బోనాలు సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ముఖ్య అదితిగా పాల్గొన్న పోదేం విరయ్య హాజరయ్యారు.కె లక్ష్మీపురం గ్రామస్తులు జీలకర్ర సోమనాథ. జీలకర్ర రమేష్. జీలకర్ర వెంకటేష్. జీలకర్ర ఎల్లయ్య , అనంతుల సత్యనారాయణ, అనంతుల రమేష్ , గంధసిరి వెంకన్న, కొన్నె రాములు, జలగం రాజేష్ , కనుబుద్ది శ్రీనువాస్ బిల్లా సామ్ రెడ్డి, కీర్తి నరసింహారావు, కటొజూ రాజాచారి, నూకల కృష్ణ, దొంతు సర్ప పుల్లయ్య, నూకల వీరయ్య , కొంపెల్లి దుర్గయ్య చిన్న, కొంపెల్లి మహేష్, యాస నారాయణరెడ్డి , ఉలవ కోటయ్య,శింగు అంజయ్య, ధసుపెల్లి లక్ష్మయ్య,తదితరులు కే లక్ష్మీపురం బంధువులు వివిధ జిల్లాల నుండి జిల్లా నుండి మండల నుండి గ్రామంలో బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ పోలీస్ అన్న


### రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రున్ని కాపాడిన టూ టౌన్ కానిస్టేబుల్ రాజా.





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ లోని సెయింట్ జోసెఫ్ స్కూల్ కి చెందిన అకౌంటెంట్ గోపాల్ పని నిమిత్తము రుద్రంపూర్ నుంచి కొత్తగూడెం వెళ్తున్న క్రమంలో రామవరం లోని ఎస్సీబీ నగర్ దగ్గర రోడ్డు మీద ఉన్న కంకర వల్ల బండిమీద నుంచి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి ఆ సమయంలో అటుగా వెళు తున్న టూ టౌన్ కానిస్టేబుల్ రాజా తక్షణమే స్పందించి,108 వాహనం కి ఫోన్ చేసి గాయపడిన గోపాల్ ను హాస్పిటల్ కి తరలించి అతనిని ప్రాణాపాయం నుండి కాపాడాడు. తప్పు చేసే వారిని శిక్షించడమే కాదు ఆపదలో ఉన్న వారిని రక్షించడం లో కూడా పోలీసులు ముందుంటారని మరొకసారి నిరూపించారు. క్షతగాత్రుని ఆసుపత్రికి తరలించిన అనంతరం కానిస్టేబుల్ రాజా జెసిబి ని తెప్పించి రోడ్డుమీద కంకరని తొలగించారు.ఒకరి ప్రాణాలను కాపాడిన టూ టౌన్ కానిస్టేబుల్ రాజా ని పలువురు అభినందించారు. గాయ పడిన గోపాల్ నీ మెరుగైన చికిత్స కోసం ఖమ్మం కు తరలించారు.

## లక్ష్మీనారాయణ నగర్ లో డి.వి.ఆర్. కార్యాలయంలో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు 74వ జన్మదిన వేడుకలు



అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో రత్నాకర్ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే అన్న ఎన్టీఆర్ స్థాపించిన నీతి నిజాయితీ గల పార్టీ అని అన్నారు. నందమూరి తారక రామారావు తర్వాత చంద్రబాబు నాయుడు కృషి పట్టుదలతో పార్టీని సుదీర్ఘ కాలం పాటు నడిపిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు కి జై అంటూ నినాదాలు చేశారు. దాడి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులను టచ్ చేస్తే...

### కొడితే మైండ్ దిమ్మె తిరగాలి...!!?

### రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్...!!



మెదక్,(గౌతమ్ న్యూస్ ): మెతుకు సీమ గడ్డ పై మాజీ సీఎం కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ఇ చ్చారు. ఇక్కడి వరకు ఊరికే రాలేదు తొక్కు కుంటు వచ్చాం, మా ఎమ్మెల్యేలను టచ్ చేస్తే బట్టలు ఊడదీసి రోడ్డు పై తరిమేస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కు మద్దతు కు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మెదక్ లోని రాందాస్ చౌరస్తా వద్ద శనివారం నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో అభ్యర్థి నీలం మధు తో పాటు మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండ సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ హాజరయ్యారు.కాంగ్రెస్ హయంలో ఇందిరా గాంధీ ప్రధానిగా మెదక్ జిల్లాలో బీ హెచ్ ఈ ఎల్, బీ డి ఎల్, ఆర్డీన్స్ ఫ్యాక్టరీ, ఇక్రిశాట్ లాంటి ఎన్నో పరిశ్రమలను నిర్మించిందన్నారు. గత 25 ఏళ్లుగా బీజేపీ,బీఆర్ఎస్ అభ్యర్థులు ఎంపీగా గెలిచి జిల్లాకు



తెచ్చిన పరిశ్రమలు ఎన్ని, ఎంత మందికి ఉద్యోగ, ఉపాధికల్పించారో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు కానీ, మూడు నెలలకే వెనక నుంచి కట్టెలు పెడుతున్నారని ఆరోపించారు. మోడీ ప్రధానిగా, కేసీఆర్ సీఎం గా జిల్లాకు పైసా ఇవ్వలేదని అన్నారు. కారు తుక్కు పట్టి ఖర్కానాకు పోయిందని, తుక్కు కింద అమ్మాల్సిందే అన్నారు. గజ్వేల్ వద్ద పాత సామాన్లు కొంటామని తిరుగుతున్నారని చెప్పారు. కేసీఆర్ కాంగ్రెస్ ఖాళీ అయిందని అంటున్నా డు కాంగ్రెస్ ఏమైనా ఫుల్ - బాటిల్ అనుకుంటున్నావా. టచ్ చేసి చూడు మాడి మసైపోతావ్ జాగ్రత్త అని హెచ్చరించారు. నేను జైపాల్, జాన రెడ్డిని కాదు బట్టలు ఊడదీసి ఊరికించి రోడ్డు పై కొడతామని హెచ్చరించారు. బలహీన వర్గాలు బిడ్డను గెలిపించేందుకుతరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులను చూస్తే ఉత్సాహంగా ఉందన్నారు. మెదక్ గడ్డ మీద ఇందిరమ్మ ను గెలిపిస్తే ప్రధాని అయ్యాక పరిశ్రమలు తీసుకువచ్చిందని, గత 25 ఏళ్లుగాబీజేపీ, బీ ఆర్ ఎస్ ఎంపీలు గెలిచి తెచ్చిన పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధి ఎంతో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్ హయంలో వచ్చిన పరిశ్రమలవల్ల దేశం కార్మికులు,ఉద్యోగులు పొందుతున్నారన్నారు. నలుమూలలవచ్చినుంచి ఉపాధి మెదక్ పార్లమెంట్ 1999 నుంచి నేటి వరకుబీఆర్ఎస్ చేతిలో ఉంది, కానీ ఇందిరమ్మ తెచ్చిన పరిశ్రమలు తప్ప బీజేపీ బీఆర్ఎస్ లు ఏమీతేలేరన్నారు. 2014 నుంచి 2024 వరకు,రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పరిశ్రమలుతెచ్చింద్రా అని ప్రశ్నించారు. మాకు ఓట్లెయండి అని బీజేపీ,బీఆర్ఎస్ లు మాట్లాడుతున్నారన్నారు. దుబ్బాక ను మోడీ ద్వారాఏమి అభివృద్ధి చేశావో బీజేపీ అభ్యర్థి



రఘునందన్ రావ్ చెప్పాలని డిమాండ్ చేశారు. దుబ్బాక లో ఓడించిన రఘునందన్ రావు మెదక్ లో ఎంపీ అవుతారా, పద్మశాలి ల మీద జీఎస్టీ తెచ్చి బీజేపీ చేనేత పరిశ్రమను దెబ్బతీసిందని ఆరోపించారు. కేంద్రంలో మోడీ పదేండ్లు 20 కోట్ల ఉద్యోగాలు చేస్తామని మోసం చేశారు. రైతులను చంపిన బీజేపీ ని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. నల్లధనాన్ని తెచ్చి పేదల ఖాతాల్లో 15



లక్షలు వేస్తామని వేయలేదని, మోడీ సర్కార్ ను గద్దె దించాలి కోరారు. పేదలకు అండగా నిలిచేది మూడు రంగుల జెండా మాత్రమేనని చెప్పారు. ముదిరాజుల ప్రతిష్ట ను కాపాడుకోవాలని, ముదిరాజ్ బిడ్డ నీలం మధు ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ముదిరాజ్, బిసి లపై ఉందన్నారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాలను ముంచి వేలకోట్లు సంపాదించిన వ్యక్తి బీఆర్ఎస్ టికెటెచ్చుకున్నాడని, వెంకట్రామిరెడ్డి ఏ ఊరు వ్యక్తి అని మెదక్ ఎంపీ టిక్కెట్ ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కు బువ్వ లేనప్పుడు బువ్వ పెట్టింది మదన్ రెడ్డి కానీ టికెట్ ఇవ్వకుండా రైతులకు చెందిన వేల ఎకరాలు భూమిని దౌర్జన్యంగా లాగేసుకున్న వ్యక్తికి టిక్కెట్ ఇస్తారా అని ప్రశ్నించారు. ఢిల్లీలో మోడీ ని చూశాం. గల్లీ లో కేడి ని చూశాం, 10 ఏండ్లు బీఆర్ఎస్, బీజేపీ కి వేశారు.. నేడు బీసీ బిడ్డకు ఓటేయండి కోరారు.మణులు, మాణిక్యాలు అడగడం లేదు పేదింటి బిసిబిడ్డ నీలం మధు ని గెలిపించాలని కోరారు.

# చిట్యాల మండల కేంద్రం కాషాయమయం

### ఆరూరి రమేష్ గెలుపుకై భారీ ర్యాలీ..

చిట్యాల **(గౌతమ్ న్యూస్ ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో బిజెపి వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆరూరి రమేష్ గెలుపుకై భారీ ర్యాలీ నిర్వహించిన బిజెపి యువజన మోర్చా పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్న మహిళలు యువతి యువకులు అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జూకల్ గ్రామం నుండి చిట్యాల మండల కేంద్రం వరకు బిజెపి నాయకులు నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆరూరి రమేష్ పాల్గొని ప్రజలకు అభివాదం చేస్తూ మాట్లాడుతూ బిజెపి వరంగల్ పార్లమెంటు అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని నన్ను ఆశీర్వదించి గెలిపించాలని ఈ ఎన్నికలు రాష్ట్ర ఎన్నికలు కాదు కేంద్ర ఎన్నికలు అని ఆలోచించి ఓటు వేసి మోడీని గెలిపించి కేంద్రంలో





మళ్లీ బిజెపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దేశంలో ఎప్పుడూ అల్లర్లు బార్డర్లో లొల్లిలు మత ఘర్షణలు బాంబు పేలులు ఉండేవని మోడీ ప్రధానమంత్రి అయ్యాక దేశం అన్నిట్లో అగ్రగామిగా నిలిచిందని కరోనా సమయంలో దేశ ప్రజలు ఇబ్బంది పడొద్దు అని ఉచిత వ్యాక్సిన్లు పంపిణీ చేసి ప్రజలకు అండగా నిలిచారని చిట్యాల మండలంలో పేద ప్రజలు సాగు చేసుకుంటున్నభూములకు పట్టాలు మంజూరు చేయించే బాధ్యత నేను తీసుకుంటానని నేను వర్ధన్నపేట నియోజకవర్గంలో 10 సంవత్సరాలలో ఉమ్మడి వరంగల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపానని అదేవిధంగా వరంగల్ పార్లమెంటును కూడా అభివృద్ధి చేసే బాధ్యత నాదని భూపాలపల్లి చిరకాల కోరిక రైల్వేలైనుతీసుకు వస్తానని ఈ ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని నైన్ పాక మరియు కోటంచ ఆలయాలను టూరిజం కింద అభివృద్ధి చేస్తానని చిట్యాల మండల ప్రజలు చాలా చైతన్యవంతులని ఆలోచించి ఓటు వేసి బీజేపీకి మెజారిటీ ఇస్తారని కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తిగా విఫలమైనాయని రాష్ట్రంలో బిజెపి మోడీహవా కొనసాగుతుందని మీయొక్క అమూల్యమైన ఓటు బీజేపీ కమలం గుర్తుకు వేసి నన్ను ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నిసిధర్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు మార్తినేని ధర్మారావు రాష్ట్ర నాయకులు గరికపాటి మోహన్రావు ఎర్రబెల్లి ప్రదీప్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రావు పద్మ గంటా రవి పార్లమెంటరీ ప్రభారి మురళీధర్ పార్లమెంటు కన్వీనర్ కుమారస్వామి అసెంబ్లీ కన్వీనర్ రవీందర్ రెడ్డి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ బిజెపి కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే గండ్ర..



చిట్యాల**(గౌతమ్ న్యూస్ ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి నియోజకవర్గం లోని కొత్త పెల్లి మండలం సుల్తాన్పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ అంబాల చందు గౌడ్ మరియు అతని అనుచరులు ఆ యొక్క గ్రామ వార్డు మెంబర్లు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు వారందరికీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి అందరిని ఆహ్వానించారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు గ్రామ తాజా మాజీ సర్పంచ్ అంబాల చందు గౌడ్ వార్డు మెంబర్లు గాజర్ల పురుషోత్తం కోడూరి శ్రీనివాస్ గట్టు రవి టిఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు కాశెట్టి వరదరాజు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజర్ల రామదాసు అంబాల కుమార స్వామి గాజర్ల వెంకటేష్ తో పాటు టిఆర్ఎస్ కార్యకర్తలు 50 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు అనంతరం చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని రాబోయే కాలంలో కేంద్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తీరుతుందని బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ హస్తం ప్రజల నేస్తం అన్న విధంగా ఇచ్చిన వాగ్దానాలను అన్ని అమలు చేస్తూ రేవంత్ రెడ్డి సర్కారు దూసుకుపోతుందని ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు అభివృద్ధి పలాలు అందుతాయనే విధంగా నేడు కాంగ్రెస్ పార్టీలో గండ్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ వెంట సుల్తాన్పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ తో పాటు జిల్లా నాయకులు ముఖ్య నేతలు యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మతాసామారస్యం వెల్లు విసిరిన వేళ




మెట్టుపల్లి **(గౌతమ్ న్యూస్ ):** మండుటెండలను సైతం లెక్కచేయకుండా కాలినడకన ప్రధాన రహదారి గుండా కొండగట్టు ఆంజనేయ స్వామి దైవదర్శనానికి వెళ్తున్న అంజన్న స్వాములకు శీతల పానీయాలు అందించి మతసామరాస్యాన్ని చాటారు మెట్పల్లి పట్టణానికి చెందిన జమతుల్ ఉల్మా డిస్టిక్ జనరల్ సెక్రటరీ ముక్తి మెహల్ శ్యామ్జి, జాహిద్ ముల్షాఫ్, ఎండి రైస్, ఎండి అజారుద్దీన్ తదితరులు శనివారం స్వామి భక్తులకు శీతల పానీయాలు వితరణ చేయడం పట్ల పలువురు ప్రశంసించారు

## జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు




అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** కోడి పందాలు, జూదం తదితర లు అరికట్టేందుకు చోడవరం మండలంలోని నరసయ్య పేట గ్రామ సమీపంలో పోలీసులకు రాబడిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్న వారిపై రైడ్ చేసి ఒక కేసు నమోదు చేసి, ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, రూ.1,200/- నగదు ను స్వాధీనం చేసుకున్న చోడవరం పోలీసులు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 9 మందిపై కేసులు నమోదు . ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 200 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.26,875/- లు విధించారు. ప్రజలకు దిశా??యాప్ పట్ల అవగాహన కల్పించి, 11 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. 6,03,766 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,13,894 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు. జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 19 కేసులు నమోదు చేసి, 20 మంది నిందితులను అదుపులోనికి తీసుకుని, 23 లీటర్ల అక్రమ మద్యం, 36 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకుని, 700 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసిన పోలీసులు. ఎస్పీ



ఆదేశాలతో రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, పోలింగు కేంద్రాలను సందర్శించి, గ్రామస్తులతో సమావేశమయ్యి ఎన్నికలకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించడం, ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., ఆదేశాలతో సంబంధిత పోలీసు అధికారులు సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ కార్యక్రమాల్లో ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.

## నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు నివాసంలో చంద్రన్న జన్మదిన వేడుకలు



అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా నర్సీపట్నం మాజీ మంత్రివర్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు నివాసం వద్ద అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద్ సత్యనారాయణ తో కలిసి అయ్యన్నపాత్రుడు ని మర్యాదపూర్వకంగా కలిసి నారా చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ తినిపించడం జరిగింది..... ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళీ ,,,మళ్ళా సురేంద్ర ,, చిరికి సన్యాసినాయుడు,, మేడిశెట్టి సన్యాసినాయుడు,, కొండ్రపు అక్కునాయుడు,, కన్నూరు ఏర్రినాయుడు.. చిరికి చైతన్య మరియు ముఖ్యమైన నాయకులు పాల్గొనడం జరిగింది....

# అసెంబ్లీ సెగ్మెంట్ స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాల తరలింపు

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్ ):** అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శనివారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ఆర్ డి ఓ ఆఫీస్ లో గల ఈవీఎం గోదామును పరిశీలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో ఉన్న 5 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి ఈవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన ఈవిఎం యంత్రాలను తరలిస్తున్నామని, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 316 బ్యాలెట్ యూనిట్లు, 316 కంట్రోల్ యూనిట్లు, 354 వివిప్యాట్లు రామచంద్ర డిగ్రీ కాలేజ్ స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చడం జరుగుతుందని అన్నారు. భద్రాచలం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 225 బ్యాలెట్ యూనిట్లు, 225 కంట్రోల్ యూనిట్లు, 252 వివిప్యాట్లు గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో,అశ్వరావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 230 బ్యాలెట్ యూనిట్లు, 230 కంట్రోల్ యూనిట్లు, 257 వివిప్యాట్లు అశ్వరావుపేటలోని అగ్రికల్చరల్ యూనివర్సిటీ కాలేజీలో భద్ర పర్చడం జరుగుతుందని, ఇల్లందు అసెంబ్లీ సెగ్మెంట్కు కేటాయించిన 302 బ్యాలెట్ యూనిట్లు,302 కంట్రోల్ యూనిట్లు,338 వివి ప్యాడ్లు, ఇల్లందు సింగరేణి బాలికల పాఠశాలలో భద్రపరిచినట్లు, పినపాక అసెంబ్లీ సిగ్మెంటు కేటాయించిన 312 బ్యాలెట్ యూనిట్లు,312 కంట్రోల్ యూనిట్లు,350 వివి ప్యాట్లు మణుగూరుజిల్లా పరిషత్ హైస్కూల్లో భద్రపరిచినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ , కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల విభాగం తాసిల్దార్ దార ప్రసాద్ కొత్తగూడెం ఎంఆర్ఓ పుల్లయ్య, బిజెపి నాయకులు శ్రీధర్ యాదవ్,బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సమితి సభ్యులు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ అగర్వాల్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఉమ్మడి అభ్యర్థులను గెలిపించండి



అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** రానున్న ఎన్నికలలో టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి సిఎం రమేష్ సోదరుడు సిఎం సురేష్ నాయుడు పిలుపునిచ్చారు. మాడుగులలో శనివారం బీజేపీ జనసేన ,తెలుగుదేశం పార్టీల ఉమ్మడి మాడుగుల ఏమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమ సభ నిర్వహించారు.ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎం సురేష్ నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి అభ్యర్థుల విజయంతోనే అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలకు చేసి చూపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రెసిడెంట్ తాతరావు , మాడుగుల టీడీపీ ఇంచార్జి పీవీజీ కుమార్ ,మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడు ,టీడీపీ మండల ఇంచార్జి జగ్గారావు , బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి పుట్టా గంగయ్య ,మాజీ ఎంపిపి బ్ పుప్పాల అప్పలరాజు , బీజేపీ మండల పార్టీ ప్రెసిడెంట్ వుండూరి రాజు ,వుండూరి దేవుడు టీడీపీ ,బీజేపీ సమన్వయకర్త సంతోషి సుబ్బలక్ష్మి , బీజేపీ సమన్వయకర్త వడ్డాది వరలక్ష్మి , రబ్బా మహేష్ , రాజ్ కుమార్ ,నందరపు సన్యాసిరావు ,వర్మ ,ఒమ్మి సత్యం ,చిరికి శ్రీనివాసరావు , తెలుగుదేశం ,జనసేన ,బీజేపీ పార్టీల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థులు అసౌకర్యాల పై ఏబీవీపీ ఉద్యమానికి శ్రీకారం చూడతం అని హెచ్చరిస్తుంది



మెట్టుపల్లి**(గౌతమ్ న్యూస్ ):** శనివారం రోజు నా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెట్ పల్లి నగర శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ మెట్ పల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సెంటర్ నిర్వహిస్తుంది. అయితే ప్రస్తుతం డిగ్రీ తృతీయ సంవత్సరం 6వ సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్నాయి. శనివారం ఉదయం వర్షం కురుస్తే కళాశాల ముందు నీరు నిలచి బురదతో నిండి విద్యార్థులు కళాశాల లోనికి వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలగే తరగతి గదులకి కిటికీలు లేక వర్షపు నీరు చేరి విద్యార్థులు అసౌకర్యానికి లోనై ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇంత తేలిక పాటి వర్షానికే ఇలా ఉంటే ఇక వర్ష కాలం వస్తె ఎంత ఇబ్బంది అవుతుందో ప్రభుత్వం గుర్తించాలి అని అన్నారు. కంప్యూటర్ ల్యాబ్ మరియు అనుభవం కలిగిన లెక్చరర్లు ఉండడం సంతోష కరం కానీ ఇంత మంచి కళాశాల నీ పట్టించుకోక పోవడం బాధాకరం అని అన్నారు ఏబీవీపీ నాయకులు. గత ప్రభుత్వాలకు ఎన్ని సార్లు వినతి పత్రాలు అందచేసిన నిమ్మకు నీరువత్తనట్టు ప్రవర్తించింది. కనీసం ఈ కొత్త ప్రభుత్వం ఐన ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బస్టాండ్ కీ సమీపంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్చవలసిందిగా ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేస్తుంది. లేని యెడల విద్యార్థులతో కలిసి ఉద్యమానికి శ్రీకారం చూడతం అని ఏబీవీపీ హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కాసిపాక అరవింద్, సంయుక్త కార్యదర్శి అభి వెంకట్, జయంత్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రయ్య కుటుంబానికి పరామర్శించిన మోకుదెబ్బ నాయకులు




దుగ్గొండి,**(గౌతమ్ న్యూస్ ):** దుగ్గొండి మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి కందుల రామచంద్రయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తో పాటు నాయకులు పరామర్శించారు.మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుమారులు ఐలయ్య గౌడ్,కుమారస్వామి గౌడ్,రమేష్ గౌడ్ లతో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మల్లంపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు గుండెబోయిన రమేష్ గౌడ్, అధ్వర్యంలో కార్యక్రమం జరుగగా మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శులు జునూరి నరేష్ గౌడ్, దుగ్గొండి మండలం అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అరెల్లి ప్రకాష్ గౌడ్, కక్కెర్ల సుభాష్ గౌడ్,ముత్యాల చంద్రమౌళి గౌడ్,కందుల పవన్ గౌడ్,సంవర్షన్ గౌడ్,నితిన్ గౌడ్,సిద్ధార్థ గౌడ్ తదితరులు పరామర్శలో ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు



అన్నపురెడ్డిపల్లి,**(గౌతమ్ న్యూస్ ):** ఎస్సై చంద్రశేఖర్ ఆదేశాల మేరకు అన్నపురెడ్డిపల్లి మండల పరిధి తాటి బుచ్చన్నగూడెం గ్రామంలో ఏఎస్ఐ పుల్లారావు ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మండలం ప్రజలు ఆన్లైన్ మోసాలు గురి కావద్దని, ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ పొల్యూషన్, సంబంధిత పత్రాలు తప్పనిసరి ఉండాలని,ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అలాగే హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, లేకపోతే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు.యువత మత్తు పదార్థాలు, మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గురుకుల పాఠశాల ప్రవేశాలకు బుచ్చన్నగూడెం నుండి ఏడుగురు విద్యార్థులు ఎంపిక




అన్నపురెడ్డి పల్లి, **(గౌతమ్ న్యూస్ ):** అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో బుచ్చన్నగూడెం గ్రామంలో గిరిజన ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఏడుగురు విద్యార్థులు 5 వ తరగతి కి గురుకుల ప్రవేశాలకు పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొట్టెం లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వున్న ప్రభుత్వ పాఠశాల లో ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన ప్రవేశ పెట్టడంతో పిల్లలు చదువులో ముందున్నారని, ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్య బోధనలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. బుచ్చన్నగూడెం గిరిజన ప్రాథమిక పాఠశాల నుంచి ఏడుగురు (7) మడివి ఉమా శ్రీ , వేల్పుల చరిత శ్రీ , సోయం నవ్య, రావూరి అంజలి, తాటి హేమంత్ కుమార్, మెచ్చు అలేఖ్య, మెచ్చు రేణుజ గల విద్యార్థులు తెలంగాణ గురుకుల ప్రవేశాలకు అర్హత సాధించినందుకు విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, తదితరులు అభినందించారు.

## నిజామాబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షం



నిజామాబాద్( గౌతమ్ న్యూస్ ) : నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లిమండలంలో శనివారం ఉదయం వర్షం బీభత్సం సృష్టించింది. సుమారు 40నిమిషాల పాటు బలమైన ఈదురు గాలుల తో కురిసిన భారీ వర్షంతో పలు పంటలకు నష్టం వాటిల్లింది. పలుచోట్ల బలంగా వీచిన ఈదురు గాలులకు వరి, జొన్న, నువ్వు పంటలు నేల వాలాయి. వరి కోతలు కొనసాగుతున్నందున రోడ్లపై ఆరబెట్టిన వరి ధాన్యం భారీ వర్షానికి తడిసిపోయింది. పలువురు రైతులు వరి ధాన్యాన్ని కాపాడుకు నేందు కు ప్లాస్టిక్ కవర్లను కప్పి ఉంచినప్పటికీ ఈదురు గాలుల మూలంగా కవర్లు తొలగిపోవడంతో ధాన్యం తడవగా, మరికొందరు రైతులకు సంబంధించిన మరి దాన్ని ప్లాస్టిక్ కవర్లు ఉన్నప్పటికీ భారీ వర్షం మూలంగా అడుగు భాగం లో ఉన్న ధాన్యం తడిసింది. బలంగా వీచిన ఈదురు గాలులతో కూడిన వర్ష మూలంగా పలుచోట్ల చెట్లు వేర్లతో సహా, మరి కొన్ని చెట్ల కొమ్మలు విరిగి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. భారీ వర్షం, బలంగా వేచిన ఈదురుగాలుల మూలంగా వరి పంటకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోతున్నారు. కోతకు వచ్చిన వరి గింజలు నేలరాలడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో పడిపోయారు.చేతికొచ్చింది అనుకున్న పంట చెడగొట్టు వానల మూలంగా నేల పాలవ్వడంతో లక్షల్లో నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన వరి ధాన్యం రంగు మారి, మొలకలు వస్తే కొను గోలు కేంద్రాల్లో మద్దతు ధర లభించక ఇబ్బందులు ఎదురవుతాయని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. అకాల వర్షాల మూలం గా నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటు న్నారు.

## శివాలయాన్ని దర్శించుకున్న జిల్లా అదనపు కలెక్టర్-వేణుగోపాల్





అన్నపురెడ్డిపల్లి,**(గౌతమ్ న్యూస్ ):** శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్. జిల్లా అదనపు కలెక్టర్ కు ఆలయ ప్రధాన అర్చకులు ఊటుకూరు సత్యనారాయణ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజ లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి, పరమశివుడు ఆలయం యొక్క విశిష్టత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ సంపత్ , అర్చకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చులు విధిగా నమోదు చేయాలి

**వయ్య పరిశీలకులు శంకర్ నంద మిశ్రా, జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం కలెక్టరేట్ : జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తో వెయ్య పరిశీలకులు శంకర్ నంద మిశ్రా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ చేసిన నాటి నుండి పోలింగ్ జరిగే వరకు ప్రతి రూపాయి ఖర్చును వెయ్య పరిశీలకుల బృందాలు నమో దు చేయాలని సూచించారు. అన్ని బృందాలు సమన్వయంతో పని చేయాలన్నారు. డబ్బు మద్యం ప్రలోభాలకు లొంగకుండా ప్రజలను చైతన్యపరచాలన్నారు. బ్యాంకు ఖాతాలను, డిజిటల్ లావాదేవీలను తనిఖీ చేయాలన్నారు. ర్యాలీలు సమావేశాలు జరిగినప్పుడు ఎన్నికల సంఘం నిర్ణయించిన ధర ప్రకారము ఖర్చు నమోదు చేయాలని సూచించారు.

## నూతన ఎస్సై ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన అన్నపురెడ్డిపల్లి(టిడబ్ల్యూజేఎఫ్) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు - కుంజా వెంకటేష్




అన్నపురెడ్డిపల్లి,**(గౌతమ్ న్యూస్ ):** అన్నపురెడ్డిపల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సి హెచ్ చంద్రశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువ తో ఘనంగా సత్కరించిన అన్నపురెడ్డిపల్లి మండల (టిడబ్ల్యూజేఎఫ్) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుంజా వెంకటేష్. ఈ కార్యక్రమంలో ఈలప్రోలు రాఘవులు (తెలుగు వెలుగు న్యూస్), గుడిమెట్ల రమేష్ (పబ్లిక్ న్యూస్- గౌతమ్ న్యూస్ ) తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్లమెంటరీ సన్నాహక సమావేశం



నల్లబెల్లి మండల**(గౌతమ్ న్యూస్ ):** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి మాలోత్ కవిత గెలుపుకు మద్దతుగా నల్లబెల్లి మండల పార్టీ కార్యకర్తలతో సన్నాక సమావేశాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లబెల్లి మండల ప్రజలకు నేను ఏంటో నా ఆలోచన విధానం ఏంటో బాగా తెలుసు మనం ఎన్నో ప్రభుత్వాలను చూసాం కానీ కేవలం నాలుగు నెలలకే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిట్టడం మనం చూస్తున్నాం .గతంలో



ఒకప్పుడు రైతు నీళ్ల కోసం ఆకాశం వైపు చూసేవాడు కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలలకే రైతులు మళ్లీ కెసిఆర్ వైపు చూస్తున్నారు. మళ్లీ కెసిఆర్ గారే ఈ రాష్ట్రానికి దిక్కు తెలంగాణ వ్యవసాయ రంగంపై కేసీఆర్ వేసిన ముద్రలు ఎవరూ చెరు పలేరు గులాబీ బాస్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మళ్లీ నర్సంపేటలోకి అడుగుపెట్టనున్నాడు మార్పు కోరుకున్న ప్రజలు నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం నీ తపనను, ప్రయాసను, ఎందుకు అర్థం చేసుకోలేదు కేసిఆర్ అడగదలచుకున్నాడు. నేను ఓడిపోవడం వల్ల నష్టపోయింది ఏమీ లేదు కానీ నియోజకవర్గ ప్రాధాన్యత తగ్గిపోతుంది ఏమో అన్నదే నా బాధ నా బాధను పార్లమెంటు ఎన్నికల ద్వారా బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించి తీర్చగలరని మిమ్మల్ని కోరుతున్నాను.

### పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత మాట్లాడుతూ...

కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయిన పది ఏళ్లలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి జరిగింది ఎక్కడో జిల్లా నడిబొడ్డులో ఉండాల్సిన హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ ను నర్సంపేటకు తీసుకురావడం నిజంగా మీ పెద్దన్న కృషినే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు ఏమైందని ఓట్ల కోసం వచ్చినప్పుడు వారిని నిలదీయండి మానుకోటలో నిన్న జరిగిన సభలో జనాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు గంటలు వేసి ఉన్నాడు. అక్కడే జనాలకు తెలిసిపోయింది కాంగ్రెస్ పాలన గురించి .. ప్రజలు ఆల్రెడీ డిసైడ్ అయ్యారు ఎవరిని గెలిపించాలని కారు గుర్తుకు ఓటెయ్యండి అసలైన అభివృద్ధిని ఆహ్వానించండి.. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ,ఎంపీపీ , సునీత ప్రవీణ్ గౌథ్ వైస్ ఎంపీపీ గందె శ్రీలత,మండల పార్టీ అధ్యక్షులు సారంగపాణి,పిఎసిఎస్ చైర్మన్ చెట్టు పెల్లి మురళి ధర్, ఎంపిటిసిలు ,మాజీ సర్పంచులు ,క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ బాధ్యులు ,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్సీ టాపర్ అనన్య రెడ్డిని సన్మానించిన సీఎం



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్ ) : యూపీఎస్సీ సివిల్స్ 2023 టాపర్ దోనూరి అనన్య రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఏప్రిల్ 20వ తేదీ శనివారం జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి తన కుటుంబ సభ్యుల తోపాటు వెళ్లి ఆయనను కలిసింది అనన్య. ఈ సందర్భంగా ఆమెను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఆమెకు శాలువ కప్పి సన్మానించా రు. ఇటీవల ప్రకటించిన యూపీఎస్సీ సివిల్స్ 2023 ఫలితాల్లో జాతీయ స్థాయి లో పాలమూరుకు చెందిన అనన్య రెడ్డి మూడో ర్యాంకు సాధించిన సంగతి తెలిసిందే.

## ఎన్ఎస్ఈ డిజిగా నళిన్ ప్రభాత్ నియామకం

### ఉమ్మడి ఎపిలో సమర్థుడైన అధికారిగా గుర్తింపు



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్ ) : ఉగ్రవాదులపై పోరు కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్జీ) డిజీగా ఉమ్మడి ఎపి కేడర్కు చెందిన సీని యర్ ఐపిఎస్ అధికారి నలిన్ ప్రభాత్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్రం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది.. 1992 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన నళీణ్ ప్రబాత్ మొదట ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో ఏఎస్పీగా కొంతకాలం ఉద్యోగం చేసి అనంతరం కరీంనగర్, వరంగల్ కడప జిల్లాలకు ఎస్పీగా పనిచేశారు. క రీంనగర్ ఎసిపిగా ఆయన వున్న సమయంలోనే మావోయిస్టు అగ్ర నాయకులు నల్లా ఆదిరెడ్డి, శీలం నరేష్, సంతోష్ సహా పలువురి ఎన్ కౌంటర్ జరిగింది. అప్పట్లో పీ పుల్స్ వార్ వున్న సమయంలో నల్లా ఆదిరెడ్డి పీపుల్స్ రెబరేషన్ ఆర్మీ అనే సాయుధ బలగాన్ని స్థాపించి దానికి బాస్ గా వుండేవారు. దీంతో పాటు లోకల్ గెరిల్లా స్క్వాడ్స్ (ఎల్ఎస్సీను కూడా స్థాపించి, పోలీసులపై పోరాడినిక వాడేవాడు. నళిణ్ ప్రభాత్ కరీంనగర్ ఎస్పిగా వున్న సమయంలో నక్సలైట్లు హత్యాయత్నం చేయగా ఆయన తృటిలో తప్పించుకున్నారు. అప్పట్లో రామగుండంలో ఎపి ఎక్స్ ప్రెస్ రైలులో ఢిల్లీ వెళుతున్న నళిణ్ ప్రభాత్ను నక్సలైట్లు టార్గెట్ చేసి, రైలు బయలుదేరే సమ యంలో కాల్పులు జరిపేందుకు పథకం రచించగా అనుకోకుండా. రైలు ఒక్క నిమిషం ముందుగానే బయలుదేరడంతో నక్సలైట్ల వ్యూహం ఫలించలేదు. ఆయన హయాం లోనే కరీంనగర్ లో నక్సలైట్లకు భారీగా ఎదురుదెబ్బ తగిలింది. 2004లో డిఐజి కేడర్లో వుండగా. కేంద్ర సర్వీసులకు వెళ్లిన ఆయన మొదట జాతీయ విపత్తుల విభాగం డిఐజిగా బాధ్యతలు చేబట్టారు. ఆ తరువాత సిఆర్పిఎఫ్, ఐటిబిపిలో పనిచేసి ప్రస్తుతం సీఆర్పిఎఫ్లో అదనపు డిజి హెూదాలో వున్నారు. విధి నిర్వహణలో నిక్కచ్చి అధికారిగా పేరొందిన నళీణ్ ప్రభాత్కు పలు అవార్డులు, రివార్డులు దక్కాయి. కాగాఎన్ ఎస్ఈ చీఫ్ గా నలిణ్ ప్రభాత్ ఆయన పదవీ విరమణ చేసే 2028 ఆగస్టు 31వ తేదీ వరకు కొనసాగుతారు.

## సమ్మర్ క్రికెట్ క్యాంప్ ప్రారంభం






మహబూబాబాద్ (గౌతమ్ న్యూస్ ) : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో జిల్లా కేంద్రంలో సమ్మర్ క్రికెట్ క్యాంప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మహబూబాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఇన్చార్జి బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో క్రికెట్ క్రీడాకారులు సమ్మర్ క్యాంపును ఉపయోగించుకోవాలని కోరారు. ఈ క్రికెట్ క్యాంపు ద్వారా జిల్లా ,రాష్ట్ర, జాతీయస్థాయిలో క్రికెట్ ఆడేందుకు క్రీడాకారులకు దోహదపడుతుందన్నారు, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఈ కార్యక్రమం ద్వారా మంచి ఆలోచన చేసి వరంగల్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో ఈ క్యాంపు నెల రోజులపాటు కొనసాగుతుందని అన్నారు. ఈ క్యాంపులో 150 మంది లింకు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు భవిష్యత్తులో వీరిని మంచి క్రీడాకారులుగా తయారుచేసి భవిష్యత్తులో భారత క్రికెట్ జట్టుకు ఆడే స్థాయిలో ఈ క్యాంపులో మెలకువలు నేర్పించి క్రీడాకారులను తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు బి విజయ సారథి,కోచ్ మెతుకు కుమార్ సహాయ కోచ్ తోట వినయ్, జాయింట్ సెక్రటరీ రావుల నవీన్ రెడ్డి అడ్వైజర్ శ్రీనివాస్ అడ్వైజర్ పెరుగు కుమార్ స్థల దాత నీలం వెంకటేశ్వర్లు సీనియర్ క్రీడాకారుడు అంజి సీనియర్ క్రీడాకారుడు పిట్టల శ్రావణ్,, ముజాహిద్ అనిర్వేశ్ ధర్మచరణ్ రెడ్డి బాబి చింతకుంట్ల వెంకన్న రమణ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి మారణ హెూమానికి 43 ఏళ్లు



ఆదిలాబాద్ జిల్లా (గౌతమ్ న్యూస్ ) : మరో జలియన్ వాలాభాగ్ దురంతంగా చరిత్ర పుటల్లో కెక్కిన ఇంద్రవెల్లి కాల్పుల ఘటనకు సరిగ్గా ఈరోజు కు 43 ఏళ్లు నిండాయి. జల్ ..జంగల్.. జమీన్ నినాదంతో భూమి, భుక్తి అడవి పై హక్కు కోసం ఆదివాసీలు సంఘటితమై 1981 ఏప్రిల్ 20న ఇంద్ర వెల్లి లో సభ నిర్వహిం చారు. పోలీసుల అనుమతి లేదం టూ అధికారులు ఛీంక రించి సభను రద్దు చేయా లని నిషేధాజ్ఞలు విధించా రు. పోలీసుల ఆదేశాలు బే ఖాతరు చేయడంతో అప్పటి ఆర్డీవో కాల్పులకు ఆదేశించారు. కాల్పుల్లో 13 మంది చని పోయారని అధికారులు ప్రకటించగా, అనధికారిక లెక్కల ప్రకారం 113 మంది చనిపోయినట్టు ఆదివాసు లు పేర్కొన్నారు. అయితే మరుసటి సంవత్సరమే కాల్పుల ఘటన స్థలిలో అమరవీరుల స్థూపం నిర్మించిన ఆదివాసీలు ప్రతి ఏటా అక్కడ నివాళులర్పిం చడం ఆనవాయితీగా వస్తోంది. నివాళులర్పించిన సీతక్క అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఇంద్రవెల్లిలో ఈరోజు మధ్యాహ్నం పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అయిన ధనసరి సీతక్క అమర వీరులకు నివాళులు అర్పించారు. కాల్పుల ఘటనను దురదృష్టక సంఘటనగా పేర్కొంటూ అమరవీరుల ఆశయాలు సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. ఆదివాసి సంఘాలు స్మారక స్థూపం వద్ద ప్రత్యేక సాంప్రదాయ పూజలు నిర్వహించి అమరవీరులను స్మరించుకుంటూ మౌనంగా నివాళులర్పించారు. అమరవీరులకు జోహార్లు అన్న నినాదాలు ఇంద్రవెల్లి అడవుల్లో మార్మోగాయి. అదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు తుఫాన్ వద్ద పూజలు చేసి నివాళులర్పిం చారు. కాల్పులు జరిగి నలభై ఏళ్లు దాటినా ఇంకా భూమి కోసం ఆదివాసి బిడ్డలు పోరాడాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు ఎందరు మారినా పోడు భూముల సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీలంతా సంఘటి తమై ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపుని చ్చారు.

## ఖనిలో గంజాయి స్వాధీనం... అదుపులో ఇద్దరు వ్యక్తులు



గోదావరిఖని ,(గౌతమ్ న్యూస్ ) : ఖనిలో గంజాయి స్వాధీనం... అదుపులో ఇద్దరు వ్యక్తులు గోదావరిఖని 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి కాకతీయ నగర్ లోని ఒక ఇంటిలో శనివారం టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రవి ప్రసాద్ సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా 750 గ్రాముల డ్రై గంజాయితో పాటు బీరవేని అభిలాష్(21) కాకతీయ నగర్, గంధ్రేటి కార్తీక్ (21) హనుమాన్ నగర్ లను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణ కోసం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు.

# అందరూ కోటీశ్వరులే!

హైదరాబాద్ (గౌతమ్ న్యూస్ ) : ఎన్నికల అఫిడవిట్లలో అభ్యర్థుల ఆస్తులు, అప్పుల లెక్కలు లోక్‌సభ ఎన్నికలకు ఇప్పటిదాకా నామినేషన్లు దాఖలు చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో దాదాపు అందరూ కోటీశ్వరులే ఉన్నారు. నామినేషన్లతో పాటు వారు సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. రూ.కోట్ల విలువైన స్థిర, చర ఆస్తులు కలిగిన అభ్యర్థులు కొందరు తమకు సొంతిళ్లు, వాహనాలు లేవని పేర్కొనడం గమనార్హం. నా భార్య నాకు రూ.1.20 కోట్లు బాకీ: హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి ఆయన సతీమణి రూ.1.20 కోట్లు బాకీ ఉన్నారు. రూ.18.89 కోట్ల విలువైన స్థిరచరాస్తులు కలిగిన ఒవైసీ లోక్‌సభ ఇచ్చే వేతనంతోనే జీవనం సాగిస్తున్నారు. ఎంఐఎం తరఫున హైదరాబాద్ ఎంపీగా నామినేషన్ దాఖలు చేసిన అసదుద్దీన్ తన ఆస్తులు, అప్పులు, క్రిమినల్ కేసుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్నారు. దాని ప్రకారం.. ప్రస్తుతం శాస్త్రిపురం మైలార్‌దేవ్‌పల్లిలోని తమ నివాసం మొత్తం విస్తీర్ణం 1,30,680 ఎస్ఎఫటి ఉండగా, ఇందులో 36,250 ఎస్ఎఫటీలో భవన నిర్మాణం ఉందని తెలిపారు. ఇందులో తనకు 3/4, భార్యకు నాలుగోవంతు వాటా ఉందన్నారు. 36,250 ఎస్ఎఫటీల్లో చేపట్టిన భవన నిర్మాణ ఖర్చులో తన భార్య వాటా కింద తనకు రూ.1.20 కోట్లు బాకీ ఉందన్నారు. హైదరాబాద్‌లోని మిస్రీగంజ్‌లో 3843 ఎస్ఎఫటి స్థలంలో మరో నివాసం ఉందన్నారు. ఈ భవనాన్ని రూ.2.04 కోట్లకు కొనుగోలు చేయగా ప్రస్తుత విలువ దాదాపు రూ.19.65 కోట్లు ఉందని తెలిపారు. మొత్తం రూ. 2.88 కోట్ల విలువైన చరాస్తులు, రూ.16.01 కోట్ల స్థిరాస్తులు కలిపి మొత్తం రూ.18.89 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని తెలిపారు. తన పేరున రూ.4.30 కోట్లు, భార్య పేరుతో రూ. 2.75 కోట్ల చొప్పున మొత్తం రూ.7.05 కోట్ల అప్పులున్నాయన్నారు. లోక్‌సభ ఇచ్చే వేతనమే తన జీవనాధారమని పేర్కొన్నారు. తన వద్ద రూ.2లక్షలు, తన భార్య వద్ద రూ. 50వేలు నగదు ఉండగా.. మూడు బ్యాంకుల్లో కలిపి రూ.1.56 కోట్లు, తన భార్య పేరున ఒక బ్యాంకులో రూ.1.30 లక్షలున్నాయని ప్రకటించారు. తనతోపాటు కుటుంబసభ్యుల పేరిట ఎలాంటి వాహనాలు లేవని తెలిపారు. భార్య పేరిట రూ. 14.41 లక్షల విలువైన 20 తులాల బంగారం ఉందని వెల్లడించారు. ఇక, ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, హైదరాబాద్‌లో తనపై మొత్తం 5 క్రిమినల్ కేసులు నమోదయ్యాయని ప్రకటించారు.,

### తాండ్ర దంపతులకు 7 కిలోల బంగారం

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు దంపతుల వద్ద సుమారు ఏడు కిలోల బంగారం ఉంది. వినోదరావు దాఖలు చేసిన అఫిడవిట్ ప్రకారం.. ఆ దంపతులకు రూ.16.23 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఇందులో వినోదరావు పేరిట రూ.11.65 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఇందులోని రూ.7.04 కోట్ల చరాస్తుల్లో రూ.1.90 కోట్లు విలువ చేసే మూడున్నర కిలోల బంగారం, రూ.1.82 లక్షల విలువైన 32.700 గ్రాముల వెండి ఉన్నాయి. వినోదరావు సతీమణి పేరిట రూ.1.92 కోట్లు విలువ చేసే 3.261 కిలోల బంగారం, రూ.19.66 లక్షల విలువైన 29.800 గ్రాముల వెండి ఉన్నాయి. వినోదరావు పేరిట రూ.3.42లక్షల అప్పులు ఉన్నాయి.

### ఆర్ ఎస్ ప్రవీణ్‌కు సొంత వాహనాల్లేవు

నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తన కుటుంబానికి రూ.1.41 కోట్లు ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. అలాగే తన మీద 3 ఎఫ్ఐఆర్‌లు ఉన్నట్లు తెలిపారు. రూ.16500 నగదు మాత్రమే ఉన్నట్లు చెప్పారు. తనతోపాటు తన కుటుంబంలో ఎవరికీ సొంత వాహనాలు లేవని పేర్కొన్నారు.

### వంశీచంద్‌కు సొంతిల్లు లేదు

మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి సొంతిల్లు లేదు. తన కుటుంబానికి రూ.3,31,71,049 ఆస్తులు ఉన్నాయని ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన పేరిట రూ.71,28,903 లక్షల చరాస్తులు, రూ.35 లక్షల స్థిరాస్తులు ఉన్నట్లు పేర్కొనగా, తన భార్య ఆశ్లేషారెడ్డి పేరిట రూ.1,90,42,146 చరాస్థులు, రూ.35ల క్షల విలువ చేసే స్థిరాస్థులు ఉన్నట్లు తెలిపారు. వంశీకి సంబంధించి రూ.15.92 లక్షలు విలువ చేసే 240 గ్రాముల బంగారు, తన భార్యపై రూ.99.54 లక్షలు విలువ చేసే 1500గ్రాముల నగలు, రూ.75 లక్షలు విలువ చేసే వజ్రాల నగలు ఉన్నట్లు పేర్కొన్నారు. తన స్వగ్రామం అప్పారెడ్డిపల్లిలో 5 ఎకరాలు, తన భార్య పేరిట మరో 5 ఎకరాల భూమి ఉన్నదని వెల్లడించారు. తనకు ఒక ఫార్చునర్ కారు, రూ. 20.76 లక్షల కారు లోను ఉందని వెల్లడించారు.

### బూర నర్సయ్య ఆస్తులు 46.99కోట్లు

భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ తన కుటుంబానికి రూ.46,99,78,409 ఆస్తులు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్‌లో ఆయన పేర్కొన్నారు. ఆయన పేరున స్థిర, చరాస్థులు మొత్తం రూ.35,03,18,818, ఆయన భార్య అనిత పేరు మీద రూ.11,96,59,593 ఉన్నాయని తెలిపారు. తనకు రూ.1,28,17,844 అప్పు ఉండగా, భార్యకు రూ.1,93,83,212 అప్పులున్నాయని చెప్పారు.

### కోటీశ్వరుడే కానీ కారు లేదు. !

పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ తరఫున నామినేషన్ వేసిన గడ్డం వంశీకృష్ణ కోటీశ్వరుడే కానీ ఆయనకు సొంత కారు లేదు. వంశీకృష్ణ సమర్పించిన అఫిడవిట్ ప్రకారం ఆయనకు రూ.21,59.73,094 స్థిర, చరాస్తులు ఉన్నాయి. స్థిర ఆస్తుల విలువ రూ.4,17,05,497 కాగా, ఆయన భార్య పేరిట రూ.52,03,178 విలువైన ఆస్తులు ఉన్నాయి. అలాగే రూ.6.83 కోట్ల విలువైన రుణాలు ఉన్నాయి. వంశీకృష్ణ పేరిట రూ.17,42,67,687 విలువైన చరాస్తులు ఉన్నాయి. ఆయనపై ఎలాంటి కేసులు లేవు.

### కొప్పుల ఆస్తులు రూ.1.30 కోట్లు

పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తనకు రూ.1,30,34,911 విలువైన స్థిర, చరాస్తులు ఉన్నాయని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన పేరిట రూ.40 లక్షలు, భార్య పేరిట కోటి 23 లక్షల స్థిర ఆస్తులు ఉన్నాయని తెలిపారు. ఆయన పేరిట రూ.90,34,911, భార్య పేరిట రూ.2,69,25,849 విలువైన చరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. తన వద్ద రూ.20 వేలు, భార్య వద్ద రూ.15 వేలు నగదు ఉందన్నారు. తనకు రెండు ఇన్నోవా వాహనాలు, భార్యకు ఒక బొలేరో వాహనం ఉన్నాయని, తనపై ఎలాంటి కేసుల్లేవని పేర్కొన్నారు. తనకు రూ.28,75,465, భార్య పేరిట రూ.1,74,81,512 అప్పులు ఉన్నాయని ఈశ్వర్ వెల్లడించారు.

### కిషన్‌రెడ్డి దంపతుల ఆస్తి 4.53 కోట్లు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఆ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి కిషన్‌రెడ్డి తమ దంపతులకు రూ.4,53,55,087 విలువైన ఆస్తులు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తన వద్ద రూ.70 వేలు, భార్య వద్ద రూ.25 వేలు నగదు ఉన్నదని తెలిపారు. అలాగే తమ కుమార్తె వద్ద రూ.15 వేలు, కొడుకు వద్ద రూ.10 వేలు ఉన్నట్లు చూపించారు. తన పేరిట వేర్వేరు బ్యాంకు ఖాతాల్లో కలిపి రూ.18.71 లక్షలు ఉన్నాయని, భార్య కావ్య పేరిట రూ.2.38 లక్షలు ఉన్నట్లు చూపించారు. భార్య పేరు మీద 1.63 కోట్ల అప్పు ఉన్నట్లు తెలిపారు. తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని అఫిడవిట్‌లో వివరించారు.

### బాజిరెడ్డికి భారీగా భూములు

నిజామాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు రూ.3,85,90,017 విలువైన స్థిర, చరాస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు. చీమన్‌పల్లిలో 25 ఎకరాల భూమి, భార్య పేరు మీద 6 ఎకరాల 21 గుంట భూమి ఉన్నట్లు పేర్కొన్నారు. నిజామాబాద్‌లో ఒక ఇల్లు, రాజేంద్రనగర్‌లో 500 గజాలు, కొండాపూర్‌లో 100 గజాలు, జక్రాన్‌పల్లిలో 6 ఎకరాల 20 గుంటల భూమి, బీబీపూర్‌లో 3 ఎకరాల భూమి ఉన్నట్లు పేర్కొన్నారు.

### పద్మారావుగౌడ్‌కు స్థిరాస్తుల్లేవు

సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు రూ.2.69 కోట్లు, భార్య స్వరూప పేరిట రూ.92.90 లక్షల విలువైన చరాస్తులున్నాయి. తనకు 600 గ్రాములు, సతీమణికి 750 గ్రాముల బంగారం, 17 కిలోల వెండి ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే, తన పేరిట స్థిరాస్తులు లేవని చూపిన ఆయన భార్య పేరిట వివిధ ప్రాంతాల్లో రూ.93.96 లక్షల విలువైన భవనాలు ఉన్నట్లు పేర్కొన్నారు. రూ.97 లక్షల విలువైన వోల్వో కారు, రూ.21.03 లక్షల స్కార్పియో, భార్య పేరిట రూ.20.16 లక్షల హ్యూండయ్ వెర్నా కారు, రూ.50 లక్షల వాహన రుణం ఉన్నట్లు చూపారు.

### ధర్మపురి అర్వింద్ స్థిరచర ఆస్తులు రూ.97 కోట్లు

నిజామాబాద్ ఎంపీ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ తమకు రూ.97,53,52,312 విలువైన స్థిర,చరాస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో ప్రకటించారు. చరాస్తుల విలువ రూ.47,71,90,312, స్థిరాస్తుల విలువ రూ.49,51,62,200గా చూపించారు. భార్య పేరిట రూ.12,11,70,114 విలువైన చరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. డిపెండెంట్ పేరు మీద రూ.24,97,647 ఉన్నట్లు తెలిపారు. తనకు రూ.19,17,38,918లు, భార్య పేరిట రూ.11,43,63,000 అప్పులు ఉన్నట్టు పేర్కొన్నారు. తన పేరిట ఓ ఫార్చ్యునర్ కారు, భార్యపేరు మీద ఇన్నోవా కారు ఉన్నట్లు తెలిపారు. 850 గ్రాముల బంగారం, రూ.92,89,000 విలువైన షేర్లు ఉన్నాయని వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లోని కమర్షియల్ బిల్డింగ్‌లో 39,200 స్క్వేర్ ఫీట్ల ఫ్లాట్, నందిహిల్స్‌లో ఒక ప్లాట్ ఉన్నట్లు పేర్కొన్నారు. తనపై 22 కేసులు ఉన్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు.

### రఘునందన్ ఆస్తులు 21.07 కోట్లు

మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు తనకు రూ.21.07 కోట్లు విలువైన స్థిర, చరాస్తులు ఉన్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇందులో స్థిరాస్తులు రూ.12.94 కోట్లు, చరాస్తులు రూ.9.13 కోట్లుగా చూపించారు. అలాగే, రూ.12.11 కోట్ల రుణాలున్నట్లు తెలిపారు. తన వద్ద రూ.2.5 లక్షలు నగదు ఉందని, బ్యాంకు ఖాతాల్లో రూ.5.2 కోట్లు ఉన్నాయని వెల్లడించారు. తమ కుటుంబానికి 46.25 ఎకరాల వ్యవసాయ, వ్యవసాయేతర భూములున్నాయని పేర్కొన్నారు. తన భార్య మంజులకు 14 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని వివరించారు.

## బలరాంనాయక్‌పై కిడ్నాప్ కేసు

మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ తనపై చెన్నైలో కిడ్నాప్ కేసు నమోదైందనిఅఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే, తన మీద చెక్ బౌన్స్ సహా ఆరు కేసులు ఉన్నట్లు తెలిపారు. మజీద్‌పూర్‌లో 2కోట్ల విలువ చేసే సాగుభూమి ఉందని, 2.45కోట్ల అప్పు ఉన్నట్లు పేర్కొన్నారు. బంజారా హిల్స్‌లో 50లక్షల విలువైన భవనం ఉందని తన భార్య పేరిట రూ.94,00,392 ఆస్తులున్నట్టు పేర్కొన్నారు.

## శోభయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకుందాం




వరంగల్ (గౌతమ్ న్యూస్ ) : శోభయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకుందాం హనుమాన్ శోభా యాత్ర ను ప్రశాంతంగా నిర్వహించుకుందామని సెంట్రల్ జోన్ డీసీపీ తెలిపారు. ఈనెల 23 ట్రైసిటిలో నిర్వహించబోయే హనుమాన్ శోభాయాత్ర ను ప్రశాంతంగా నిర్వహించెందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు వివిధ పోలీసులు, వివిధ ప్రభుత్వ విభాగాలతో పాటు శోభా యాత్ర నిర్వాహకులతో డీసీపీ సమన్వయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ యాత్ర సజావుగా సాగేలా శోభయాత్ర కొనసాగే మార్గాలపై డీసీపీ చర్చించారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్



తిరుమలగిరి **(గౌతమ్ న్యూస్ ):** తుంగతుర్తి నియోజకవర్గం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో బాలాజి గార్డెన్ లో జరిగిన కడెం మల్లయ్య( మేస్త్రి) కుమారుడు శివ కుమార్ - అఖిల పెళ్లికి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మతాసామారస్యం వెల్లు విరిసిన వేళ



మెట్టుపల్లి**(గౌతమ్ న్యూస్ ):** మండుటెండలను సైతం లెక్కచేయకుండా కాలినడకన ప్రధాన రహదారి గుండా కొండగట్టు ఆంజనేయ స్వామి దైవదర్శనానికి వెళ్తున్న అంజన్న స్వాములకు శీతల పానీయాలు అందించి మతసామరాస్యాన్ని చాటారు మెట్పల్లి పట్టణానికి చెందిన జమతుల్ ఉల్మా డిస్టిక్ జనరల్ సెక్రటరీ ముక్తి మెహల్ శ్యామ్జి, జాహిద్ ముల్షాప్, ఎండి రైస్, ఎండి అజారుద్దీన్ తదితరులు శనివారం స్వామి భక్తులకు శీతల పానీయాలు వితరణ చేయడం పట్ల పలువురు ప్రశంసించారు

## నాణ్యమైన విద్యా కానీ నాణ్యతలేని రహదారి




మెట్టుపల్లి **(గౌతమ్ న్యూస్ ):** శనివారం రోజు నా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెట్ పల్లి నగర శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ మెట్ పల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సెంటర్ నిర్వహిస్తుంది. అయితే ప్రస్తుతం డిగ్రీ తృతీయ సంవత్సరం 6వ సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్నాయి. శనివారం ఉదయం వర్షం కురుస్తే కళాశాల ముందు నీరు నిలచి బురదతో నిండి విద్యార్థులు కళాశాల లోనికి వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలగే తరగతి గదులకి కిటికీలు లేక వర్షపు నీరు చేరి విద్యార్థులు అసౌకర్యానికి లోనై ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇంత తేలిక పాటి వర్షానికే ఇలా ఉంటే ఇక వర్ష కాలం వస్తె ఎంత ఇబ్బంది అవుతుందో ప్రభుత్వం గుర్తించాలి అని అన్నారు. కంప్యూటర్ ల్యాబ్ మరియు అనుభవం కలిగిన లెక్చరర్లు ఉండడం సంతోష కరం కానీ ఇంత మంచి కళాశాల నీ పట్టించుకోక పోవడం బాధాకరం అని అన్నారు ఏబీవీపీ నాయకులు. గత ప్రభుత్వాలకు ఎన్ని సార్లు వినతి పత్రాలు అందచేసిన నిమ్మకు నీరుఎత్తనట్టు ప్రవర్తించింది. కనీసం ఈ కొత్త ప్రభుత్వం ఐన ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బస్టాండ్ కీ సమీపంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్చవలసిందిగా ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేస్తుంది. లేని యెడల విద్యార్థులతో కలిసి ఉద్యమానికి శ్రీకారం చూడతం అని ఏబీవీపీ హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కాసిపాక అరవింద్, సంయుక్త కార్యదర్శి అభి వెంకట్, జయంత్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో దేశంలో రాజకీయాలను ప్రభావితం చేసే సత్తా కమ్యూనిస్టులకు ఉంది

### తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క.

### కుదిరిన సిపిఐ కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల పొత్తు.

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ ఎ**(గౌతమ్ న్యూస్ ):** హైదరాబాద్ : దేశంలో జరుగుతున్న ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా మతతత్వ బిజెపి బిఆర్ఎస్ ను రాష్టం నుండి దేశం నుండి తరిమి కొట్టేందుకు ఇండియా కూటమిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నీ పార్లమెంటు ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ ),కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయి మద్దతు తెలియజేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూన్ భవన్ కి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లుబట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో,దేశంలో రాజకీయాలను ప్రభావితం చేసే సత్తా కమ్యూనిస్టు పార్టీలకు ఉందని వారితో ప్రయాణం మాకు ఎంతో సంతోషకరంగా ఉందని ప్రజల్ని చైతన్యవంతం చేసే దాంట్లో కమ్యూనిస్టులా ప్రాధాన్యత అత్యంత కీలకమని వారు పేర్కొన్నారు ఈ యొక్క సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా, సిపిఐ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, పశ్య పద్మ, ఈటి నరసింహారావు, వి.ఎస్ బోస్, బాల మల్లేష్, కలివేణి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎంపీ స్వతంత్ర అభ్యర్థిగా..
# నామినేషన్ వేయనున్న మంద నరేష్...

విద్యార్థుల సమస్యల గురించి పోరాడుతున్న విద్యార్థి నాయకుడికి పట్టం కట్టాలి

ఏ బి ఎస్ ఎఫ్ కే యూ ఇంచార్జ్ మచ్చ పవన్ కళ్యాణ్



హన్మకొండ(**గౌతమ్ న్యూస్ ):** కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు మంద నరేష్ సోమవారం వరంగల్ ఎంపీ స్వతంత్ర అభ్యర్థి గా నామినేషన్ వేయనున్న సందర్భంగా విద్యార్థులు, నిరుద్యోగ యువత హాజరై విజయవంతం చేయాలనీ ఏబీఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ మచ్చ పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం కాకతీయ యూనివర్సిటీ క్యాంటిన్ దగ్గర ఏబీఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షకార్యదర్శి దూడపాక నరేందర్ బండారి పృథ్వీ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా మచ్చ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గత 15సంత్సరాలుగా విద్యార్థులకోసమే ఏబీఎస్ఎఫ్ జెండా పట్టుకొని నిరంతరం పోరాడుతూ,తెలంగాణ ఉద్యమంలో చురుకైనా పాత్ర పోషించారని గుర్తు చేసారు. విద్యార్థులకోసం నిరంతరం పోరాడుతున్న విద్యార్థి నాయకుడు మంద నరేష్ కు వరంగల్ ప్రజలు అండగా ఉండాలని, విద్యార్థులు,నిరుద్యోగ యువత మంద నరేష్ ఓటు వేయాలని మచ్చ పవన్ కళ్యాణ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏ బీ ఎస్ ఏఫ్ కెయు అధికార ప్రతినిధి అరిస్టాటిల్, రాజ్ కిరణ్, వెంకటేష్ సాయి, మనోజ్ అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న అంబేద్కర్ భవన్ రోడ్డు





హన్మకొండ(**గౌతమ్ న్యూస్ ):** హనుమకొండ నగరంలో శనివారం కురిసిన వర్షానికి గోకుల్ జంక్షన్ నుండి ఎఫ్ సి ఐ గోదాం వరకు రోడ్డుపై మురుగునీరు రావడంతో వాహనదారులు,పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నగరంలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడటం వల్ల చెత్త మరియు ప్లాస్టిక్ వస్తువులతో డ్రైనేజీలు నిండిపోయి మురుగనీరు రోడ్లపై ప్రవహిస్తుంది. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

సైబర్ నేరాలపట్ల అప్రమతంగా వుండాలి





అన్నపురెడ్డిపల్లి (**గౌతమ్ న్యూస్ ):** ఎస్సై చంద్రశేఖర్ ఆదేశాల మేరకు అన్నపురెడ్డిపల్లి మండల పరిధి తాటి బుచ్చన్నగూడెం గ్రామంలో ఏఎస్ఐ పుల్లారావు ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మండలం ప్రజలు ఆన్లైన్ మోసాలు గురి కావద్దని, ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ పొల్యూషన్, సంబంధిత పత్రాలు తప్పనిసరి ఉండాలని,ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అలాగే హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, లేకపోతే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు.యువత మత్తు పదార్థాలు, మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా అడ్మిషన్లు కళాశాలకు తాళం

నిజామాబాద్ (గౌతమ్ న్యూస్ ) : ఎలాంటి అనుమతి లేకుం డా అడ్మిషన్లు నిర్వహిస్తున్న అల్ ఫోర్స్ కళాశాలను నిజామాబాద్ జిల్లా విద్యా శాఖ అధికారి రవికుమార్ శనివారం తాళం వేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఆల్ ఫోర్స్ కళాశాల పేరుతో ప్రచారాల ఫ్లెక్సీలు తొలగిం చారు. అనంతరం కళాశాల అడ్మిషన్ తీసుకుంటున్న బాధ్యులతో డిఐఈఓ మాట్లాడుతూ.అనుమతి లేకుండా అడ్మిషన్లు తీసు కుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ఆరు నెలలుగా ఎలాం టి అనుమతులు లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్నా రని విద్యార్థి సంఘాల నేతల ఆందోళనలు, మీడియాలో ఫిర్యాదులు రావడంతో విద్యాశాఖ ఈ చర్య తీసుకుంది. నగరంలోని నాలుగు ప్రాంతాల్లో బ్రాంచీలను ఏర్పాటు చేసిన ఆల్ ఫోర్స్ కాలేజీ తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. నిజామాబాద్ నగరంలోని ముబారక్ నగర్ ప్రాంతంలో సొంత భవనాన్ని కూడా నిర్మించుకుని ఎలాంటి బోర్డు, అనుమ తులు లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తోంది.విశ్వశాంతి కళాశాల అనుమతులు రద్దు చేయాలి నిజామాబాద్ నగరంలోని విశ్వశాంతి కాలేజీ సెంటర్ లో ఆల్ ఫోర్స్ కాలేజీ అంటూ ప్రచారాలు నిర్వహించి ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేస్తున్నారు.విశ్వశాంతి కళాశాలపై చర్యలు తీసుకోవాలని.. ఆ కాలేజీ గుర్తింపు రద్దు చేయా లని కోరుతూ అఖిల భారత విద్యార్థి సంఘం జిల్లా కమిటీ కార్యదర్శి జ్వాల ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విభాగం అధికారికి వినతిపత్రం అందజేశారు.

## ఊపిరి పీల్చుకున్న ఉద్యాననగరి..!



బెంగళూరు బెంగ తీరిపోయింది. ఎట్టకేలకు వరుణదేవుడు ఈ ఉద్యాననగరిని పలకరించాడు. రెండు రోజులుగా బెంగళూరులో సాధారణం నుంచి ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతోంది. దాదాపుగా 150 రోజుల తరువాత బెంగళూరులో వర్షం కురవడం ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. బెంగళూరు శివారు ప్రాంతాల్లో ఒకట్రెండు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వైట్ ఫీల్డ్, వర్తూరు, సర్జాపురా రోడ్, మార్థహల్లి, బెళ్లందూరు, బొమ్మనహల్లి, బీటీఎం లే అవుట్, జయనగర, కోరమంగళ, జేపీ నగర, హెచ్ఎస్ఆర్ లేఅవుట్, బనశంకరి, ఉత్తరహల్లి, రాజరాజేశ్వరి నగర, కెంగేరి, మైసూరు రోడ్‌లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ప్రతి సంవత్సరం కూడా మార్చి/ఏప్రిల్ ప్రారంభంలోనే బెంగళూరులో చెప్పుకోదగ్గ వర్షాలు పడేవి. గత సీజన్‌లో ఆశించిన స్థాయిలో వర్షాలు లేవు. ఈ ఏడాది కూడా అంచనాలు తప్పాయి. గతంలో బెంగళూరులో ఎప్పుడూ లేనంతగా ఎండ తీవ్రత నమోదవుతూ వచ్చింది ఇన్ని రోజులు. అత్యధికంగా 38-39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదైన సందర్భాలు ఉన్నాయి. ఏప్రిల్‌లోనే ఈ స్థాయిలో ఎండ తీవ్రత ఉంటే మే లో 40 డిగ్రీలను దాటిపోవచ్చనే అంచనాలు బెంగళూరియన్లను ఆందోళనకు గురి చేశాయి. గత సీజన్‌లో సరైన వర్షాలు పడకపోవడం వల్ల నీటి కొరత సైతం ఏర్పడిన విషయం తెలిసిందే. భూగర్భ జలాలు అడుగంటాయి. బెంగళూరు సిటీతో పాటు శివార్లల్లో ఉన్న చెరువులు ఎండిపోయాయి. అనేక ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో బెంగళూరులో ఓ మోస్తరు వర్షాలు పడటం ఊరట కలిగించినట్టయింది. తమ ప్రాంతంలో వర్షాలు పడటాన్ని మొబైల్ ఫోన్ల ద్వారా వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తోన్నారు బెంగళూరియన్లు. అనే హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. అటు రాష్ట్రవ్యాప్తంగా కూడా మంచి వర్షాలు పడుతున్నాయి. ఈ ఉదయం 8:30 గంటల వరకు వివిధ జిల్లాల్లో పడిన వర్షపాతం వివరాలను కర్ణాటక వెదర్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. దీని ప్రకారం చూస్తే- ఉడుపి జిల్లాలో అత్యధికంగా 155 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. ఉత్తర కన్నడ- 146, దక్షిణ కన్నడ- 113, చిక్‌మగళూరు- 94, దావణగెరె- 87, హాసన్- 87, శివమొగ్గ- 77, విజయపుర- 58, బీదర్- 56, కొప్పల్- 45, గదగ్- 33, మండ్య- 32, బళ్లారి- 31, తుంకూరు- 30, బెళగావి- 29, మైసూరు- 26, కొడగు- 25, రామనగర- 19, బెంగళూరు రూరల్- 16, చామరాజనగర- 11, బెంగళూరు అర్బన్- 9 మిల్లీమీటర్ల మేర వర్షపాతం నమోదైంది.

# పాలస్తీనాపై అమెరికా 'ప్రేమ'!



మన కళ్లను మనమే నమ్మలేని అరుదైన అసాధారణమైన ఉదంతాలు చరిత్రలో అప్పుడప్పుడు చోటు చేసుకుంటాయి. సోమవారం భద్రతామండలిలో జరిగిందదే. గాజాలో ఇజ్రాయెల్ దాష్టీకాన్ని నిలిపేయాలని, తక్షణం బేషరతు కాల్పుల విరమణ పాటించాలని కోరే తీర్మానంపై జరిగిన వోటింగ్‌కు అమెరికా గైర్హాజరైంది. నిరుడు అక్టోబర్‌లో హమాస్ మిలిటెంట్లు హఠాత్తుగా దాడిచేసి 1,200 మంది ఇజ్రాయెల్ పౌరులను హతమార్చి 250 మందిని బందీలుగా తీసుకుపోయారు. ఆ ఘటనలో అనేకమంది గాయాలపాలయ్యారు. ఆ సంస్థ చెరలో ఇంకా 134 మంది వరకూ వున్నారని అంచనా. ఆనాటినుంచీ ఇజ్రాయెల్ పగబట్టి గాజాలోని జనావాస ప్రాంతాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపిస్తోంది. బాంబుల మోత మోగిస్తోంది. ఎడతెగని ఈ దాడుల్లో ఇంతవరకూ 32,000 మంది పాలస్తీనా పౌరులు మరణించారు. లక్షలమంది తీవ్రంగా గాయపడ్డారు. ఆకలితో అలమటిస్తున్న వారు ఆహారం తీసుకొచ్చిన వాహనాలపైకి ఎగబడినప్పుడు వారిని అదుపు చేసే పేరిట అమానుషంగా ప్రవర్తించటంతోపాటు కాల్చిచంపుతున్న ఉదంతాలకు కొదవలేదు. మంచినీరు, ఆహారం,మందుల కొరతతో పాలస్తీనా పౌరులు పడుతున్న అగచాట్లు అన్నీ ఇన్నీ కాదు. ఇజ్రాయెల్ సాగిస్తున్న నరమేథం, విధ్వంసం ఆధునిక చరిత్రలో కనీవినీ ఎరుగనివి. ఇజ్రాయెల్‌ను సమర్థించటానికి అలవాటుపడిన అమెరికా, పాశ్చాత్య దేశాలు దీన్నంతటినీ నిర్వికారంగా చూశాయి. అదేమంత విషయం కాదన్నట్టు మొదట్లో వ్యాఖ్యానించాయి. భద్రతామండలిలో ఇజ్రాయెల్‌ను అభిశంసిస్తూ ఇంతవరకూ వచ్చిన మూడు తీర్మానాలను వీటో చేశాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ 'యుద్ధం సాగుతున్నప్పుడు పౌరుల మరణాలు సంభవించటం రివాజే' అని వ్యాఖ్యానిస్తే ప్రపంచవ్యాప్తంగా నిరసన వ్యక్తమైంది. ఒకపక్క ఇజ్రాయెల్‌కు ఆయుధాలు, ఇతర యుద్ధ సామగ్రి అందజేస్తూ, అంత ర్జాతీయ వేదికలపై దాని దురాగతాలను సమర్థిస్తూ... మరోపక్క పౌర ప్రాంతాల విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఆ దేశానికి సుద్దులు చెబుతూ అమెరికా కాలక్షేపం చేసింది. హమాస్ అంత మొందేవరకూ ఇజ్రాయెల్ దాడులు ఆగరాదనీ, అలా ఆపితే అది ఆ మిలిటెంటు సంస్థకు బలం చేకూరుస్తుందనీ వాదించింది. అంతర్జాతీయంగానూ, స్వదేశంలోనూ వస్తున్న ఒత్తిళ్ల కారణంగా దాదాపు ఆర్నెల్లయ్యాక ఇన్నాళ్లకు ఇజ్రాయెల్‌ను వ్యతిరేకించే తీర్మానంపై వోటింగ్‌లో గైర్హాజరైంది. నిజానికి ఇది కంటి తుడుపు చర్య. ఆ తీర్మానాన్ని సమర్థించి, ప్రతీకారానికి కూడా హద్దులుంటాయని చెప్తే వేరుగా వుండేది. ఇకపై ఇజ్రాయెల్‌కు అన్ని రకాల సాయం నిలిపేస్తామని ప్రకటించివుంటే హుందాగా వుండేది. వాటన్నిటి బదులూ వోటింగ్‌కు గైర్హాజరు కావటంవల్ల పెద్దగా ఒరిగేది వుండదు. హమాస్ ఉగ్ర దాడిని ఎవరూ సమర్థించటం లేదు.దాని దుందుడుకు చేష్టలు స్వతంత్ర పాలస్తీనా లక్ష్యానికి విఘాతం కలిగిస్తాయని, రాజ్యాల అమానుష కృత్యాలకు సాధారణ పౌరులపై కక్ష తీర్చుకోవటం పరిష్కారం కాదని ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలు దుయ్యబట్టాయి. అయితే గత ఏడు దశాబ్దాలుగా ఇజ్రాయెల్ సాగిస్తున్న దురాగతాలు తక్కువేమీ కాదు. నిజానికి పాలస్తీనా సమస్య సాకుగా ఇజ్రాయెల్‌లో జాతీయవాదాన్ని రెచ్చగొట్టి ఎన్నికల్లో పబ్బం గడుపుకోవాలన్న మితవాద పక్షాల వైఖరివల్లే పరిష్కారం జటిలంగా మారింది. పాలస్తీనా పౌరుల నిరాశానిస్పృహలే మిలిటెంటు సంస్థ లకు ఊపిరులూదాయి. పాలస్తీనా మనోభావాలను బేఖాతరు చేసి ఇజ్రాయెల్ ఆవిర్భావానికి కారణమై, దాని దురాక్రమణలకు వంతపాడుతూ వచ్చిన అమెరికా, పాశ్చాత్య దేశాల వైఖరి సైతం మిలిటెంట్లకు బలం చేకూర్చింది. భద్రతామండలి తీర్మానాన్ని అమెరికా వీటో చేయకుండా గైర్హాజరు కావటం సహజంగానే ఇజ్రాయెల్‌కు మింగుడుపడటం లేదు. ఆ దేశ ప్రధాని నెతన్యాహూ అలకబూనారు. జో బైడెన్‌తో చర్చల కోసం వాషింగ్టన్ వెళ్లబోతున్న ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం పర్యటనను చివరి నిమిషంలో రద్దుచేశారు. చరిత్ర తిరగేస్తే ప్రతి మలుపులోనూ ఇజ్రాయెల్‌కు అమెరికా అండగా నిలబడిన సంగతి కనబడుతుంది. దాని అకృత్యాలను తక్కువచేసి చూపడం లేదా మూర?ంగా సమర్థించటం కళ్లకు కడుతుంది. అదే సమయంలో ప్రతి సందర్భంలోనూ అమెరికా హితవచనాలను ఇజ్రాయెల్ బేఖాతరు చేయటం కూడా తేటతెల్లమవుతుంది. ఈ యేడాది అమెరికా అధ్యక్ష ఎన్నికలుండటం, ఇజ్రాయెల్ సేనలు నిరాటంకంగా ఊచకోతను కొనసాగించటం బైడెన్‌కు ఇబ్బందిగా మారింది. ఒకపక్క ఇజ్రాయెల్‌కు అన్నివిధాలా సాయపడుతూ కూడా దాన్ని కించిత్తు కూడా ప్రభావితం చేయ లేని బైడెన్ తీరు ఆయన బలహీనతను ప్రస్ఫుటం చేసింది. ఇదంతా చివరకు తన విజయావకా శాలను దెబ్బతీసేలా వున్నదని ఆయన గ్రహించారు.

పర్యవసానంగా భద్రతామండలిలో భిన్నమైన వైఖరి తీసుకున్నారు. ఇది తమ విధానానికి అనుగుణంగానే వున్నదని అమెరికా చెబుతున్నా ఇజ్రాయెల్ స్పందననుబట్టే నిజానిజాలేమిటో గ్రహించవచ్చు. ఏదేమైనా భద్రతామండలి తీర్మానం ఆశించిన విధంగా గాజాలో తక్షణం కాల్పుల విరమణ అమల్లోకి రావాలి. రంజాన్ మాసం పూర్తయ్యే వరకూ ఇది అమల్లోవుండాలని తీర్మానం కాంక్షిస్తున్నా ఈ కాలంలో ఉద్రిక్తతలు ఉపశమిస్తే... బందీల విడుదల జరిగితే అది శాంతికి దోహదపడుతుంది. ఆ పరిణామం సమస్య శాశ్వత పరిష్కారానికి దారితీస్తే అంతకన్నా కావలసిందేముంది? ఇజ్రాయెల్ మంకుపట్టు విడనాడాలి. గాజాలో హంతక దాడులకు స్వస్తి చెప్పాలి. తన సైన్యం చేసిన దురాగతాలపై విచారణకు అంగీకరించాలి.

# రక్త దాహం!






తక్షణమే కాల్పుల విరమణ చేయాలంటూ భద్రతా మండలి చేసిన తీర్మానాన్ని ఖాతరుచేయబోనంటూ ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు చేసిన ప్రకటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ దాడుల్లో పాలస్తీనా ఇప్పటికే నెలల తరబడి నెత్తురోడుతోంది. అక్టోబర్ ఏడున ఈ అమానుష కాండ ప్రారంభమైనప్పటి నుండి ఈ నెల మొదటి వారానికి 30 వేల మందికి పైగా పాలస్తీనీయులు మృతి చెందారు. వీరిలో అత్యధికులు మహిళలు, చిన్నారులే! పదివేల మంది మైనర్లు మరణించినట్లు గాజా మంత్రివర్గం అధికారికంగా ప్రకటించింది. సొరంగాల సాకుతో ఆసుపత్రులపైన కూడా బాంబులు, తూటాల వర్షం కురిపించి మంచాలమీద కదలలేని స్థితిలో ఉన్న వందలాది రోగులను కూడా అత్యంత క్రూరంగా హత్యచేయించిన దుర్మార్గం ఇజ్రాయిల్ సొంతం! ఏకపక్ష యుద్ధ కాండలో ఇప్పటివరకు 1.10 లక్షల మంది గాయపడ్డారు. ఇది గాజా జనాభాలో సుమారు 5 శాతం! గాయపడ్డవారిలో 68.1 శాతం మంది సాధారణ పౌరులని లాన్‌సెట్ అంచనా వేసింది. వీరుగాక మరో పది వేల మంది ఆచూకీ గల్లంతైంది. వీరు బతికి, కళ్ల ముందు కనపడతారన్న ఆశలు ఎవరికీ లేవు. మృతదేహాలు దొరకలేదు కాబట్టి విగత జీవుల లెక్కల్లో వీరిని చేర్చలేదు అంతే! అక్కడ కనిపించే హృదయ విదారక దృశ్యాల గురించి ఎంత చెప్పినా తక్కువే! ఇంత ఘోరం జరుగుతోంది కాబట్టే కాల్పుల విరమణ చేయాలంటూ ఆలస్యంగానైనా భద్రతామండలి తీర్మానాన్ని చేసింది. ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసం ఒకవైపు జరుగుతుండగా, మరోవైపు ఇప్పటివరకు మీనమేషాలను లెక్కించిన భూగోళపు అత్యున్నత భద్రతా సంస్థ ఎట్టకేలకు శాంతి సందేశాన్ని వినిపించింది. గతంలో మూడు సార్లు వీటో చేసి ఈ తీర్మానాన్ని అడ్డుకున్న అమెరికా ఈ సారి ఓటింగ్‌కు గైర్హాజరుకావడం గమనార్హం. మండలిలో మిగిలిన 14 దేశాలూ తీర్మానానికి అనుకూలంగా ఓటువేశాయి. ఈ తీర్మానాన్ని భద్రతామండలి చర్చిస్తున్న సమయంలో కూడా గాజాలో నెత్తుటి ధారలను పారించి క్రూరత్వాన్ని చాటుకున్న ఇజ్రాయిల్, అమెరికా అనుసరించిన వైఖరిని తీవ్రంగా తప్పు పట్టింది. ఈ సారి కూడా వీటో ఎందుకు ఉపయోగించలేదని నిలదీసింది. దీనికి ప్రతిగా భూతల దాడులకు ప్రత్యామ్నాయాలను వెదికేందుకు తమ దౌత్య బృందం తలపెట్టిన వైట్‌హౌస్ సందర్శనను రద్దుచేస్తున్నట్లు ప్రకటించింది. అదే సమయంలో తమ దాడులు కొనసాగుతాయని, భద్రతామండలి తీర్మానాన్ని ఖాతరు చేసేది లేదని నెతన్యాహు తేల్చిచెప్పారు. చెప్పినట్లుగానే భద్రతా మండలి తీర్మానం చేసిన 24 గంటల తరువాత కూడా గాజా వీధుల్లో సైనికుల పదఘట్టనలు, కాల్పుల శబ్దాలు, బాంబుల మోతలు వినిపిస్తున్నట్లు వార్తలు వస్తుండటం బాధాకరం! అదే సమయంలో అమెరికా ఇప్పుడు తీసుకున్న వైఖరికి కూడా కట్టుబడి ఉండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ దేశ అధ్యక్ష పదవికి జరగనున్న ఎన్నికలే దీనికి కారణం కావచ్చు. గాజాలో విస్తృతంగా పర్యటించిన ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి ఫ్రాన్సిస్ స్కా అల్బనీస్ ఇజ్రాయిల్ ఊచకోత (జినోసైడ్) కు పాల్పడుతోందని స్పష్టం చేశారు. ఈ మేరకు 'ది అనాటమీ ఆఫ్ ఎ జినోసైడ్' పేరుతో రూపొందించిన నివేదికను ఐక్యరాజ్యసమితి మానవహక్కుల సంఘానికి మంగళవారం అందచేశారు. 'గాజాలో ఒక సమూహంగా పాలస్తీనీయన్లపై మారణహోమం జరుగుతోంది. దీనిని నిర్ధారించడానికి అవసరమైన సాక్ష్యాధారాలు ఉన్నాయి. మానవత్వంపై జరుగుతున్న ఈ అమానుష హింసా కాండను నివేదించడం నా కర్తవ్యం. సభ్య దేశాలు తక్షణం స్పందించకుంటే మరింత ఘోరం జరుగుతుంది. ఇజ్రాయిల్‌పై తక్షణం ఆంక్షలు విధించాలి. ఆ దేశానికి ఆయుధాల అమ్మకాలను నిలిపివేయాలి. ఇటువంటి హింసాకాండ మళ్లీ జరగకుండా చూడాలి' అంటూ అని ఆమె నివేదికలో పేర్కొన్న అంశాలు క్షేత్రస్థాయిలో నెలకొన్న భయానక పరిస్థితికి అద్దం పడుతున్నాయి. ఈ నేపథ్యంలో, గాజా ప్రజానీకం ప్రశాంతంగా ఊపిరి పీల్చడానికి అవసరమైన కార్యాచరణను చేపట్టాలి. రంజాన్ మాసం ముగియడానికి మరో రెండు వారాలు మాత్రమే సయయం ఉండటంతో ఆ లోగానే కాల్పుల విరమణను పాటించేలా ఇజ్రాయిల్‌ను కట్టడి చేయాలి. లేనిపక్షంలో పేరు గొప్ప ఊరు దిబ్బగా భద్రతా మండలి మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# అరచేతిలోనే బూచాడు



బడిపంతులు సినిమాలో టీవీలో బూచాడున్నాడనే పాట కాదు, ఇక్కడ అరచేతిలోని సెల్ఫోన్లల్లోనే 'పెగాసస్' బూచాళ్లే కాదు, స్థానిక బూచాళ్లూ నిండిపోయారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మోడీ 2001లో గుజరాత్ సీఎం అయిన తర్వాత ప్రారంభమైన 'డీప్స్టేట్' నమూనా నేడు దేశమంతా యధేచ్ఛగా విస్తరించింది. ఇప్పుడు మన రాష్ట్రంలో అదే హాట్టాపిక్. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా? అన్నట్టు పైకివెన్ని తిట్లు, శాపనార్థాలు పెట్టుకున్నా మోడీ దారిలోనే గులాబీబాస్ వెళ్తారనేందుకు నిదర్శనం నేడు చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ లొల్లి. కేంద్రంలోనీ మోడీ సర్కారు రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూనే ఉంది. తన వికృత చేష్టలను కొనసాగిస్తున్నది. రాష్ట్రంలోని గత బీఆర్ఎస్ సర్కారు తమ అధికారాన్ని శాశ్వతం చేసుకోవడానికి పాలన అడ్డంగా నడిపిందని చెప్పడానికి ఫోన్ ట్యాపింగే సాక్ష్యం. ఒకవైపు ఈడీ, ఐటీ, సీబీఐని ఉసిగొల్పి మోడీ, ఫోన్ట్యాపింగ్ ద్వారా కేసీఆర్ ప్రభుత్వాలు ఇష్టారాజ్యంగా వ్యవహరించాయని చెప్పడానికి ప్రస్తుతం దేశం, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలే నిదర్శనం. రాజ్యంలో పరిపాలనను సక్రమంగా అందించడానికి, శాంతిభద్రతలు కాపాడటానికి పోలీసులు, సైన్యం తదితర రాజ్యాంగ వ్యవస్థలు కావాల్సి రావచ్చు. అయితే వీటిని స్వార్థ రాజకీయాల కోసం దుర్వినియోగం చేయడం ప్రజాస్వామ్య భారతంలో పరిపాటైంది. సాధారణంగా శాంతిభద్రతల కోసం, తమ పరిపాలన ఎలా ఉందో తెలుసుకోవడం, ప్రజలు ఏమీ కోరుకుంటున్నారో అంచనా వేయడం కోసం ఇంటెలిజెన్స్ వ్యవస్థ(నిఘా)ను వాడుకుంటారు.ఆ సంగతి వదిలేసి ప్రతిపక్షాలు, హక్కుల సంస్థల ప్రతినిధులు, మేధావులు, జర్నలిస్టులను టార్గెట్ చేస్తున్నాయి. జైల్లో పెట్టి పైశాచికానందాన్ని పొందుతున్నాయి. దేశాన్ని సరైన దిశగా నడిపించే చేతగాక తప్పుడు విధానాలు, అణచివేత చర్యలకు పాల్పడుతున్నాయి. అందుకే ప్రజల్లో నుంచి నిరసన, ఆందోళన గొంతుకలు ఉవ్వెత్తున లేస్తున్నాయి. నేడు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ఢిల్లీ, జార?ండ్ ముఖ్యమంత్రులపైకి ఈడీ, ఐటీ, సీబీఐని ఉసిగొల్పింది. ఇతర బీజేపీయేతర రాష్ట్రాల్లో అడ్డంపెట్టుకుని ఇబ్బందుల పాల్జేసేందుకు నిరంతరం మోడీ సర్కారు ప్రయత్నిస్తూనే ఉంది. తెలంగాణ అందుకు మినహాయింపు కాదు. గత పదేండ్ల బీఆర్ఎస్ ఏలుబడిలో ఫోన్ ట్యాపింగ్ జోరుగానే సాగింది. ప్రణీత్రావు అరెస్ట్, రక్షకులే భక్షకుల వుతున్న వైనాన్ని తేల్చిచెప్పింది. సామాన్య ప్రజల ఆవేదన, ఆక్రందన వినేవారేరి!? ఏ తప్పుచేయకున్నా వికలాంగు డైన ప్రొఫెసర్ సాయిబాబాను ఏండ్ల తరబడి జైల్లో వేసిన ఘనత మోడీ సర్కారుదే కదా. ఇప్పటి ప్రధాని, అప్పటి గుజరాత్ సీఎం అయిన నరేంద్ర మోడీ తన ముఖ్యకార్యదర్శి పీకే మిశ్రా సహకారంతో ఫోన్ట్యాపింగ్ను చట్టబద్ధం చేసే వికృత ప్రక్రియకు 2003లోనే శ్రీకారం చుట్టారు. ఆ బిల్లును అప్పటి ప్రధాని వాజ్పెయి నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తూ, మళ్లీ గుజరాత్ అసెంబ్లీకి తిప్పిపంపారు.2008లో ప్రతిభాపాటిల్, 2015లో ప్రణబ్ముఖర్జీలూ వెనక్కికొట్టారు. చివరకు 2019లో రాంనాథ్ కోవింద్ చేత ఆమోదముద్ర వేయించుకుని పబ్బం గడుపుకునే పనిలో ఉన్నారు. ప్రతిపక్షనేతలు శంకర్సింగ్ వాఘేలా, హారేన్పాండ్యా లాంటి నేతల ఫోన్లు ట్యాప్ చేయడానికి ఆ బిల్లులను తెచ్చినట్టు రుజువైంది. బీఆర్ఎస్ పాలనలో అప్పటి ప్రతిపక్ష నేత, ఇప్పటి సీఎం రేవంత్రెడ్డితోపాటు సెలెబ్రెటీలు, వ్యాపారులు, జర్నలిస్టుల తదితర ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేయడం సహించరానిది. సీఎం ఇంటికి 300 మీటర్ల దూరంలో నిఘా డెన్ను నడపడం కూడా దుర్మార్గం. వ్యక్తిత్వాలను మంటగలిపి, కుటుంబాలను రోడ్డుకిడ్చే పనులుచేసే రాజకీయ నేతలు, పోలీసు అధికారులను న్యాయస్థానాల బోనులో నిలబెట్టాల్సిందే. అక్రమార్కుల సొమ్ముతో హవాలా రాజ్యాలను నడిపే హక్కు అటు కేంద్రానికి, ఇటు రాష్ట్రానికి లేదు. అసలు ఫోన్ ట్యాపింగ్ చేయాలంటే కేంద్రం అనుమతి తప్పనిసరి. బీఆర్ఎస్ సర్కారుకు మోడీ ప్రభుత్వం అధికారికంగా అనుమతి ఇచ్చిందా? లేక లోపాయకారి ఒప్పందం మేరకు ఇద్దరూ కలిసే చేశారా? అలా కాకపోతే ఇజ్రాయిల్ నుంచి ఆధునిక పరికరాలను ప్రభాకర్రావు అండ్ కంపెనీ ఎలా తెచ్చారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. వ్యక్తిగత స్వేచ్ఛ అనేది రాజ్యాంగం సాకారం చేసిన ప్రాథమిక హక్కు. ఆ హక్కుకు భంగం కలిగితే,

నేరుగా తమ మెట్లు ఎక్కొచ్చంటూ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు అందరి మదిలో ఉండాలి. ఫోన్ట్యాపింగ్కు బాధ్యులైన ఎస్ఐబీ మాజీ చీఫ్తో సహా నిందితులందరినీ కోర్టుకిడ్చి చట్టప్రకారం

# ఇజ్రాయెల్ ప్రతీకార దాడి



దుబాయ్: ప్రతీకార దాడితో పశ్చిమాసియా మళ్లీ భగ్గున మండింది. తమ భూభాగంపై ఇరాన్ దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇప్పటికే ప్రకటించిన ఇజ్రాయెల్ అనుకున్నంత పని చేసి చూపించింది. తమ డ్రోన్‌లను రంగంలోకి దింపింది. అమెరికా తయారీ ఎఫ్-14 టామ్‌క్యాట్స్ యుద్ధవిమానాలు ఉన్న ఇరాన్‌లోని ఇస్ఫహాన్ సిటీ వైమానిక స్థావరం, అణు కార్యక్రమాల ప్రాంతం వద్ద శుక్రవారం ఉదయం భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి. అయితే ఇస్ఫహాన్ నగర గగనతలంలో చక్కర్లు కొడుతున్న డ్రోన్లను కూల్చేశామని, దాడిని విజయవంతంగా అడ్డుకున్నామని ఇరాన్ ప్రకటించింది. ఇరాన్‌పై దాడి పని ఇజ్రాయెల్‌దేనని అమెరికా సైన్యాధికారులు ప్రకటించారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయాతొల్లా అలీ ఖమేనీ 85వ పుట్టినరోజు జరుపుకుంటున్న శుక్రవారం రోజే ఇజ్రాయెల్ ఈ దాడులు చేయడం గమనార్హం. అణుకార్యక్రమాలు జరిగే ఆగ్నేయ జెర్దెంజన్ ప్రాంతంలో శత్రు విమానాలు, డ్రోన్లను నేలమట్టం చేసే అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను ఇరాన్ క్రియాశీలం చేసింది. ఈ అణుకేంద్రంలో చైనా సరఫరాచేసిన స్వల్పస్థాయి అణు పరిశోధనా రియాక్టర్లు ఉన్నాయి. పౌర అణు అవసరాల కోసం అణు ఇంధనాన్ని ఇక్కడ ఉత్పత్తిచేస్తారు. ఇదే నగరంలో భూగర్భ అణు శుద్ధి కర్మాగారం ఉంది. దీనిని లక్ష్యంగా చేసుకునే ఇజ్రాయెల్ ఈ దాడి చేసి ఉంటుందని భావిస్తున్నారు.

## ఇజ్రాయెల్‌కు ఇరాన్ వార్నింగ్..
## అదే నిజమైతే తీవ్రంగా స్పందిస్తాం



టెహ్రాన్: తమ భూభాగంపై డ్రోన్లతో దాడికి పాల్పడిన ఘటనపై ఇరాన్ విదేశి వ్యవహారాల శాఖ మంత్రి హొస్సేన్ అమిరాబ్దొల్లాహియాన్ ఇజ్రాయెల్‌ను హెచ్చరించారు. డ్రోన్ దాడులను ఇజ్రాయెల్ ప్రతీకారంతో చేసినట్లు అయితే తాము కూడా అంతకుమించి ప్రతిదాడులు చేస్తామని అన్నారు. శుక్రవారం జరిగిన డ్రోన్ దాడులకు సంబంధించి పూర్తి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఇరాన్‌లోని ఇస్ఫహాన్ సిటీ వైమానిక స్థావరం, అణు కార్యక్రమాల ప్రాంతంలోకి చొచుకొచ్చినవి డ్రోన్లు కాదని.. అవి పిల్లలు ఆడుకునే బొమ్మలు అని ఎద్దేవా చేశారు. 'ఈ డ్రోన్ల దాడికి ఇజ్రాయెల్‌తో సంబంధాలు ఉన్నట్లు ఇంకా నిర్ధారణ కాలేదు. ఈ ఘటనపై ఇరాన్ దర్యాప్తు చేపట్టింది. డ్రోన్ దాడులకు సంబంధించి మీడియాలో వచ్చే కథనాల్లో స్పష్టత లేదు. ఇరాన్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ ప్రతీకారంగా డ్రోన్ దాడులకు పాల్పడినట్లు నిర్ధారణ అయితే వెంటనే అంతకు మించి మేము ప్రతిదాడులను చేపడతాము. అలా కాకపోతే మేము ఇక్కడితో ముగిస్తాం' అని హొస్సేన్ అమిరాబ్దొల్లాహియాన్ అన్నారు. నిన్న అమెరికా తయారీ ఎఫ్-14 టామ్‌క్యాట్స్ యుద్ధవిమానాలు ఉన్న ఇరాన్‌లోని ఇస్ఫహాన్ సిటీ వైమానిక స్థావరం, అణు కార్యక్రమాల ప్రాంతం వద్ద శుక్రవారం ఉదయం భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి. అయితే ఇస్ఫహాన్ నగర గగనతలంలో చక్కర్లు కొడుతున్న డ్రోన్లను కూల్చేశామని, దాడిని విజయవంతంగా అడ్డుకున్నామని ఇరాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక.. ఇరాన్‌పై దాడి పని ఇజ్రాయెల్‌దేనని అమెరికా సైన్యాధికారులు ప్రకటించటంలో వెలుగులోకి వచ్చింది.

## తొలి బిడ్డ దక్కలే.. ఇపుడు ఏకంగా ఆరుగురు



పాకిస్థాన్‌లో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. రావల్పిండికి చెందిన జీనత్ వాహీద్ అనే మహిళ ఒకే కాన్పులో ఏకంగా ఆరుగురు బిడ్డలకు జన్మనిచ్చింది. వీరిలో నలుగురు మగ, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. వీరంతా ఆరోగ్యంగా ఉండటం విశేషం. దీంతో గతంలో ఒక బిడ్డను కోల్పోయిన ఈ జంట సంతోషంలో మునిగి తేలుతున్నారు. సుదీర్ఘ ఆపరేషన్ చేసి మరీ వైద్యులు తల్లీబిడ్డల్ని రక్షించారు. తల్లి, ఆమె ఆరుగురు పిల్లలు ఏ సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్ జాఫర్ తెలిపారు. అలాగే శిశువుల శరీర బరువు కూడా సాధారణంగానే ఉందన్నారు. కుటుంబానికి అన్ని వైద్య సహాయం , సౌకర్యాలు అందించినట్లు ఆస్పత్రి అధికారులు తెలిపారు. ఇక సెక్స్‌టప్లెట్స్ వివిధ రకాలు. ఆరు వేర్వేరు అండాలు, స్పెర్మ్ కలయికల నుండి వచ్చేవి ఒక రకమైనవి కాగా. అలాగే ఒకే ఫలదీకరణ అండం బహుళ పిండాలుగా విడిపోయినప్పుడు వచ్చే సెక్స్‌టప్లెట్స్ మరో రకానికి చెందినవిగా వైద్య నిపుణులు పేర్కొనడం జరుగుతుంది.

## పాకిస్తాన్‌లో భారీ వర్షాలు.. 87 మంది మృతి!



పాకిస్తాన్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు సంభవించిన వివిధ ఘటనల్లో 87 మంది మృతి చెందగా, 82 మంది గాయపడ్డారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డిఎంఎ) ఈ వివరాలను మీడియాకు అందించింది. పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాల్లో ఇప్పటికీ వర్షం కురుస్తూనే ఉంది. వార్తా సంస్థ జిన్హువా నివేదిక ప్రకారం వర్షాల కారణంగా దేశవ్యాప్తంగా 2,715 ఇళ్లు పాక్షికంగా లేదా పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇళ్లు కూలడం, పిడుగులు పడటం, వరదలకు సంబంధించిన పలు ఘటనల్లో పలువురు మృతి చెందారు. పాకిస్తాన్‌లోని వాయువ్య ఖైబర్ పఖ్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లో అత్యధిక ప్రాణనష్టం సంభవించినట్లు ఎన్‌డీఎంఏ తెలిపింది. ఈ ప్రాంతంలో కుండపోత వర్షాల కారణంగా 36 మంది ప్రాణాలు కోల్పోగా, 53 మంది గాయపడ్డారు. తూర్పు పంజాబ్ ప్రావిన్స్‌లో 25 మరణాలు నమోదయ్యాయి. ఎనిమిది మంది గాయపడినట్లు సమాచారం. నైరుతి బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో మొత్తం 15 మంది మృతి చెందారు. 10 మంది గాయపడ్డారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో భారీ వర్షాల కారణంగా 11 మంది మృతి చెందారు. మరో 11 మంది గాయపడ్డారని ఎన్ఎండీఏ తెలిపింది. వర్షాల కారణంగా ప్రాణ, ఆస్తి నష్టంపై పాకిస్తాన్ ప్రధాని షాబాజ్ షరీఫ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ తన అంచనా నివేదికలో ఏప్రిల్ 22 వరకు వర్షాలు కొనసాగుతాయని పేర్కొంది. వర్షాల కారణంగా దేశంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని కూడా హెచ్చరిక జారీ చేసింది.

# కమలదళం.. వికేంద్రీకరణం!

### క్షేత్రస్థాయిలో పోలింగ్ బూత్‌లు కేంద్రంగా ప్రచార ప్రణాళికలు

### వీలైనన్ని ఎక్కువసార్లు ఓటర్లను కలిసేలా సన్నాహాలు

### అగ్రనేతలు వచ్చినప్పుడే పెద్ద బహిరంగ సభలు

### ఇంటింటి ప్రచారంపైనే ప్రధానంగా దృష్టి

### వీధి మలుపు సమావేశాలు, 'ఔట్‌రీచ్'కు ప్రాధాన్యత

### డబుల్ డిజిట్ సీట్ల కోసం బీజేపీ వ్యూహం

హైదరాబాద్ : రాష్ట్రంలో డబుల్ డిజిట్ ఎంపీ సీట్లు గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న కమలదళం ఇందుకోసం వికేంద్రీకరణ వ్యూహాన్ని అమలు చేస్తోంది. క్షేత్రస్థాయిలో పోలింగ్ బూత్‌లు కేంద్రంగా ప్రణాళికలు రచించింది. గత నెల ఎల్‌బీ స్టేడియంలో రాష్ట్రవ్యాప్తంగా 30 వేల మంది పోలింగ్ బూత్ కమిటీల అధ్యక్షులు, ఆపై మండల, జిల్లా స్థాయి అధ్యక్షులకు పార్టీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన దిశానిర్దేశానికి అనుగుణంగా ముందుకు సాగనుంది. పోలింగ్ బూత్‌ల కేంద్రంగా కార్యకలాపాలపై ప్రత్యేకంగా దృష్టిని కేంద్రీకరిస్తోంది. వికేంద్రీకరణ పద్ధతిలో క్షేత్రస్థాయికి ప్రాధాన్యతనిస్తూ వివిధ స్థాయిల్లో వివిధ రకాల ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడుతోంది.

### ఓటర్లను పలుమార్లు కలిసేలా..

వచ్చేనెల 13న పోలింగ్ జరిగేలోగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పోలింగ్ బూత్ పరిధిలోని ప్రతి ఇంటి తలుపు మూడుమార్లు తట్టి ఓటర్లను కలుసుకుని బీజేపీకి మద్దతు కోరాలని ఇప్పటికే నిర్ణయించారు. దీనితో పాటు ఒక్కో లోక్‌సభ సీటు పరిధిలో కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేసుకుని బూత్ కమిటీలను పరవేక్షించనున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల నుంచి క్రమం తప్పకుండా ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం, తమ వద్దనున్న డేటాతో సరి చూసుకోవడం లాంటివి చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఈ నెల 15, 16, 17 తేదీల్లో తొలివిడత కార్యక్రమం ముగిసింది. ఈ నెల 28, 29, 30 తేదీల్లో రెండో విడత, సరిగ్గా పోలింగ్‌కు ముందు మే 9, 10, 11 తేదీల్లో మూడోవిడతలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి ఓటర్‌ను కలిసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధమవుతున్నారు. బూత్ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులను కలిసి పూర్తిస్థాయిలో మద్దతు కూడగట్టాలని, ఈ నెల 29న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిశాక క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలని నిర్ణయించారు.

### నామినేషన్ కార్యక్రమాలకు కేంద్ర మంత్రులు

ఈ నెల 25 నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ కాగా 22 నుంచి బీజేపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాల సమర్పణ ఊపందుకోనుంది. తొలి రెండురోజుల్లో సికింద్రాబాద్ (కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి) సహా ఐదుచోట్ల అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇక 22న జహీరాబాద్‌లో బీబీ పాటిల్, చేవెళ్లలో కొండా విశ్వేశ్వరరెడ్డి, నల్లగొండలో సైదిరెడ్డి, మహబుబాబాద్‌లో సీతారాం నాయక్ నామినేషన్లు దాఖలు చేయనున్నారు. 23న భువనగిరిలో బూర నర్సయ్య, 24న పెద్దపల్లిలో గోమాస శ్రీనివాస్, ఆదిలాబాద్‌లో నగేష్, హైదరాబాద్ మాధవీలత, వరంగల్‌లో ఆరూరి రమేష్, చివరిరోజు 25న కరీంనగర్‌లో బండి సంజయ్, నిజామాబాద్‌లో అర్వింద్, నాగర్‌కర్నూల్‌లో భరత్ ప్రసాద్ నామినేషన్లు వేస్తారు. ఈ కార్యక్రమాల్లో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, జైశంకర్, అనురాగ్ ఠాకూర్, కిరణ్ రిజిజు, గుజరాత్, ఉత్తరాఖండ్ సీఎంలు భూపేంద్ర పటేల్, పుష్కర్‌సింగ్‌లు పాల్గొననున్నారు.

### మే మొదటి వారంలో కార్నర్ మీటింగులు

ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేయడంలో భాగంగా మే 1 నుంచి 8 దాకా కార్నర్ మీటింగులు నిర్వహించాలని బీజేపీ నిర్ణయించింది. మూడు, నాలుగు పోలింగ్ బూత్‌లకు కలిపి ఓ కార్నర్ మీట్‌ను నిర్వహించి ఓటర్లను స్వయంగా కలుసుకోవడం ద్వారా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం మరోసారి అప్పీల్ చేయనున్నారు. పోలింగ్‌కు ముందు పదిరోజులు అభ్యర్థులు పూర్తిగా క్షేత్రస్థాయి సమావేశాలు, బూత్ పర్యటనల్లో పాల్గొనేలా వ్యూహ రచన చేస్తున్నారు. పోలింగ్ బూత్ స్థాయిలో కేడర్‌తో ప్రచారం, ఓటర్ ఔట్ రీచ్ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే 17 ఎంపీ స్థానాలకు పార్లమెంట్ కన్వీనర్లు, ఇన్‌చార్జిలు, పొలిటికల్ ఇన్‌చార్జిల నియామకం పూర్తికావడంతో వారంతా తమకు అప్పగించిన విధుల్లో నిమగ్నమయ్యారు. మే మొదటి వారం నుంచి 11వ తేదీ మధ్య మోదీ, అమిత్‌షా, నడ్డా, ఇతర ముఖ్యనేతలు ఎన్నికల ప్రచారానికి రానున్నారు. వారు వచ్చినప్పుడే పెద్ద బహిరంగ సభలు ఉంటాయి. వికేంద్రీకరణ వ్యూహంలో భాగంగా మిగతా ప్రచారమంతా పలుమార్లు క్షేత్రస్థాయిలో ఓటర్లను కలుసుకోవడం, చిన్న చిన్న సభలు, సమావేశాలు, వీధి చివర మీటింగ్‌లు లాంటి వాటిపైనే పూర్తి స్థాయిలో దృష్టి పెట్టి నిర్వహించనున్నారు.

# ఎమ్మెల్సీ లేదా చైర్మన్ పోస్టులిస్తాం

### లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వండి

### సీపీఎంకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రతిపాదన

### కలిసి పనిచేసేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్న తమ్మినేని

### కానీ భువనగిరి స్థానంలో తమకు మద్దతివ్వాలని వినతి

### అది కూడా కాంగ్రెస్‌కే ఇవ్వండి.. పదవులిస్తామన్న భట్టి



హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తే సీపీఎంకి ఎమ్మెల్సీ లేదా కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీనిచ్చారు. ఈ మేరకు భట్టి శుక్రవారం సీపీఎం రాష్ట్ర కార్యాలయానికి వచ్చి పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యు లు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య, జూలకంటి రంగారెడ్డితో భేటీ అయ్యారు. సుమారు 45 నిమిషాలకు పైగా పలు అంశాలపై చర్చించిన మీదట ఎట్టకేలకు పార్లమెంటు ఎన్నికల్లో కలిసి ప్రయాణించాలని ఆ రెండు పార్టీలు అంగీకారానికి వచ్చాయి. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణకు సంబంధించి పార్టీ ఆదేశాల మేరకు సీపీఎం కార్యాలయానికి వచ్చానని, ఎన్నికల్లో కలిసి ప్రయాణం చేద్దామని కోరానని చెప్పారు. ఇరు పార్టీల పరంగా అభిప్రాయాలు పంచుకున్నామని చెప్పారు. ఇరువురి అభిప్రాయాలపై సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధిష్టానంతో మాట్లాడి శనివారం ఓ నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సాధారణ ఎన్నికల్లో కలిసి ప్రయాణించాలని ఇరు పార్టీలు సుహృద్భావ వాతావరణంలో ఓ అంగీకారానికి వచ్చామని అన్నారు.

### భువనగిరి స్థానంలో మద్దతు ఇమ్మన్న సీపీఎం

భువనగిరి స్థానానికి కాంగ్రెస్ మద్దతు ఇవ్వాలని సీపీఎం నాయకులు భట్టిని కోరారు. మిగిలిన 16 స్థానాల్లో తాము మద్దతిస్తామని తెలిపారు. అయితే భువనగిరి స్థానంలో కూడా తమకే మద్దతు ఇవ్వాలని భట్టి కోరారు. అందుకు తాము ఎమ్మెల్సీ లేదా చైర్మన్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు.

### భట్టి రావడం హ్యాపీ.. కానీ రేవంత్ అలా మాట్లాడకూడదు: తమ్మినేని

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ పార్టీ కార్యాలయానికి రావడం, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాలంటూ కోరడం సంతోషకరమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. ఇది తమ ఆలోచనలకు అనుగుణంగానే ఉందన్నారు. సీట్లు, మద్దతు విషయంలో భట్టితో మాట్లాడామని చెప్పారు. భువనగిరి మినహా మిగతా స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కలిసి చర్చించినపుడు తుది నిర్ణయానికి వస్తామన్నారు. కేరళలో సీఎం రేవంత్ రెడ్డి అలా మాట్లాడి ఉండాల్సింది కాదని తమ్మినేని వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో మూడు రోజులపాటు వర్షాలు



హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారింది. హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హిమాయత్ నగర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. హైదరాబాద్‌లో అనేక ప్రాంతాల్లో వర్షం కురియడంతో.. ఎండవేడిమి, ఉక్కపోత నుంచి నగర వాసులకు ఉపశమనం కలిగింది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి కారణంగా రాష్ట్రానికి వర్ష సూచన ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో ఒక్కసారిగా మేఘావృతంగా మారింది. రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉంది. నేటి( శనివారం) నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రానికి వర్ష సూచన. వర్షాలు, ఉరుములు మెరుపులు ఈదురుగాలు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉండడంతో రాష్ట్రానికి ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం నల్గొండ రంగారెడ్డి హైదరాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్ సంగారెడ్డి మెదక్ మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. రేపు( ఆదివారం) అదిలాబాదు, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఎల్లుండి యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు హెచ్చరికలు చేశారు.

### నిజామాబాద్‌లో వడగళ్ల వాన బీభత్సం

డొంకేశ్వర్(ఆర్మూర్): జిల్లాలో శుక్రవారం సాయంత్రం కురిసిన వడగళ్ల వాన బీభత్సం సృష్టించింది. బలమైన ఈదురు గాలులకు వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి. ఇళ్లపై రేకులు ఎగిరిపోయా యి. కోతకొచ్చిన మామిడి కాయలు రాలిపోయా యి. ఉరుములు మెరుపులతో పలుచోట్ల పిడుగులు పడ్డాయి.



పిడుగుపాటుకు నందిపేట మండలం ఖుద్వాన్‌పూర్‌లో మూడు గేదెలు చనిపోయాయి. పలు మండలాల్లో విద్యుత్‌కు అంతరాయం కలిగింది. వడగళ్లు, గాలుల ప్రభావంతో వరికి తీవ్ర నష్టం వాటిల్లింది. పలు మండలాల్లో కోతదశకు వచ్చిన వరి గింజలు రాలిపోయాయి. జిల్లా వ్యాప్తంగా ఇంకా 25 శాతం పంట కోయాల్సి ఉంది. అకాల వర్షానికి వెయ్యి ఎకరాలకు పైగా వరికి నష్టం జరిగే అవకాశముందని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. ఎదిగిన నువ్వు పంట దెబ్బతిన్నది. కల్లాల్లో ఆరబోసిన వరిధాన్యం తడిసి ముద్దయింది. వరి కుప్పలపై కప్పిన టార్పాలిన్లు గాలులకు కొట్టుకుపోయాయి. వడగళ్ల వర్షానికి ఇందల్వాయి, ధర్పల్లి, నందిపేట్, మాక్లూర్, డొంకేశ్వర్, మోపాల్, ఆలూ ర్, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్, రెంజల్ మండలాల్లోని కల్లాలు నీటమునిగాయి. పలుచోట్ల వర్షపు నీటిలో ధాన్యం కొట్టుకుపోయింది. వారం రోజులుగా అకాల వర్షాలు పంటలను వెంటాడుతున్నాయి. ఇప్పటికే రెండుసార్లు తడిసిన వడ్లకు మొలకలు వచ్చే అవకాశముంది. కల్లాల్లో నేడో, రేపో అమ్ముడుపోయే ధాన్యం పూర్తిగా తడిసిముద్ద కావడంతో రంగుమారిన పంటను ఎలా అమ్ముడుపోతుందోనని రైతులు దిగులు చెందుతున్నారు. వర్షానికి నేల మెత్తగా మారడంతో వరికోతలు కూడా పూర్తిగా నిలిచిపోయాయి.

### 30 రోజుల్లో మూడుసార్లు...

గత 30 రోజుల్లో మూడుసార్లు వడగళ్ల వర్షం పంటలను దెబ్బతీసింది. మార్చి 16న కురిసిన వానకు జిల్లాలో 6,058 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఈ నెల 8న కురిసిన వర్షానికి 1,726 ఎకరాల్లో పంటలు నష్టపోయాయి. ప్రస్తుతం కురిసిన వడగళ్ల వా నకు వరి, మామిడి, నువ్వు పంటలకు భారీ నష్టం జరిగే అవకాశం ఉంది. వ్యవసాయాధికారులు శని వారం పంటనష్టం వివరాలను సేకరించనున్నారు.

# నా తిండిపై ఈడీ రాజకీయం.. బెయిల్ కోసం పక్షవాతాన్ని కోరుకుంటానా?

## వాళ్లు చెప్పేవన్నీ అబద్ధాలు.. ఢిల్లీ సీఎం డైట్ చార్ట్‌పై వాదనలు పూర్తి.. తీర్పు రిజర్వ్



న్యూఢిల్లీ : ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ శుక్రవారం ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టులో ఈడీపై తీవ్ర విమర్శలు చేశారు. తాను జైలులో తింటున్న ఆహారంపై ఈడీ చిల్లర మల్లరగా వ్యవహరిస్తున్నదని, రాజకీయం చేస్తున్నదని ఆరోపించారు. తన వైద్యుడు రూపొందించిన డైట్ చార్ట్‌కు అనుగుణంగానే తాను ఆహారాన్ని స్వీకరిస్తున్నానని చెప్పారు. మరోవైపు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా స్పందిస్తూ, కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ ఇవ్వడం లేదనే ఆరోపణలపై వైద్య నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనారోగ్య కారణాలను సాకుగా చూపి బెయిల్ పొందేందుకు కేజ్రీవాల్ ప్రయత్నిస్తున్నారన్న ఈడీ ఆరోపణలపై కేజ్రీవాల్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి కోర్టులో వాదనలు వినిపించారు. 'బెయిల్ పొందడానికి నేను పక్షవాతం రిస్క్ తీసుకుంటానా? నేను ఏం తిన్నా, అది నా అరెస్ట్‌కు ముందు నా వైద్యుడు రూపొందించిన డైట్ చార్ట్‌కు అనుగుణంగానే తింటున్నాను' అని కేజ్రీవాల్ చెప్పినట్లు కోర్టుకు తెలిపారు. 'ఇంటి నుంచి పంపించిన 48 భోజనాల్లో కేవలం మూడుసార్లు మాత్రమే మామిడి పండ్లు పెట్టారు. ఈడీ ఆరోపణలు పూర్తిగా తప్పు' అని కేజ్రీవాల్ తెలిపినట్లు సింఘ్వి కోర్టుకు చెప్పారు. ప్రతి రోజూ 15 నిమిషాలపాటు ఫిజిషియన్‌ను సంప్రదించేందుకు అనుమతించాలని కేజ్రీవాల్ కోర్టును కోరారు. ఖైదీని అయినంత మాత్రానికి గౌరవప్రదంగా, ఆరోగ్యంగా జీవించే హక్కు నాకు లేదా? అని ప్రశ్నించారు. కేజ్రీవాల్ ఆరోపణలను ఈడీ తోసిపుచ్చింది. కేజ్రీవాల్ తింటున్న ఆహారం డైట్ చార్ట్‌కు అనుగుణంగా లేదని తెలిపింది. ఆయనకు గల మధుమేహానికి చికిత్స చేయడానికి తగిన వైద్య సదుపాయాలు తీహార్ జైలులో ఉన్నాయని చెప్పింది. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వు చేసింది. దీనిపై అవసరమైతే, సమాధానాన్ని దాఖలు చేయాలని తీహార్ జైలు అధికారులను కోర్టు ఆదేశించింది. సోమవారం తీర్పు వెలువడే అవకాశం ఉంది.

ఏ ప్రమాదమైనా జరగొచ్చు

ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేజ్రీవాల్ ఆరోగ్యంపై జైలులో భారీ కుట్ర జరుగుతున్నదని, ఏ క్షణంలోనైనా, ఏ ప్రమాదమైనా జరగొచ్చునని అన్నారు. హత్య చేసే స్థాయికి బీజేపీ దిగజారగలదని, కేజ్రీవాల్ ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే కుట్రలో భాగస్వాములయ్యే అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆప్ ఆరోపణలు తప్పు: బీజేపీ

కేజ్రీవాల్‌ను జైలులో హత్య చేసేందుకు కుట్ర జరుగుతున్నదని ఆప్ చేసిన ఆరోపణలను బీజేపీ ఖండించింది. బీజేపీ అధికార ప్రతినిధి షాజియా ఇల్మి శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తామంతా కేజ్రీవాల్ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నామని చెప్పారు. కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణించడానికి బాధ్యులం కావాలని ప్రభుత్వ వ్యవస్థ కానీ, జైలు యంత్రాంగం కానీ ఎందుకు కోరుకుంటాయని ప్రశ్నించారు.

# తొలి దశ పోలింగ్ 62 శాతం.. మణిపూర్, బెంగాల్‌లో హింసాత్మక ఘటనలు

## గత ఎన్నికలతో పోలిస్తే 7 శాతం తగ్గిన ఓటింగ్
## ఛత్తీస్‌గఢ్‌లో గ్రనేడ్ పేలి జవాన్ మృతి
## రాత్రి 7 గంటల తర్వాత కూడా సాగిన పోలింగ్



న్యూఢిల్లీ, కోల్‌కతా, ఇంఫాల్, ఏప్రిల్ 19: లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల మొదటి అంకం శుక్రవారం విజయవంతంగా పూర్తయింది. చెదురుమదురు ఘటనలు, కొన్ని చోట్ల హింసాత్మక ఘటనలు మినహా తొలి దశ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కోట్లాది మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 102 సీట్లకు 21 రాష్ట్రాలు, ఏడు కేంద్ర పాలిత ప్రాంతాలో జరిగిన పోలింగ్‌లో రాత్రి 7 గంటల వరకు 62 శాతం పోలింగ్ నమోదైంది. అయితే 2019 ఎన్నికలు (69.43 శాతం) మొదటి విడతతో పోలిస్తే ఇది తక్కువేనని ఈసీ తెలిపింది. పోలింగ్ సాయంత్రం ఆరు గంటలకే ముగిసినా, కొన్ని ప్రాంతాల్లో ఓటర్లు బారులు తీరడంతో రాత్రి 7 గంటల తర్వాత కూడా పోలింగ్ కొనసాగింది. మొదటి విడత ఎన్నికల్లో 1600 మందికి పైగా అభ్యర్థులు పోటీ పడగా, వారిలో 8 మంది కేంద్ర మంత్రులు, ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు, ఒక మాజీ గవర్నర్ ఉన్నారు. మొదటి విడత పోలింగ్‌లో అత్యధికంగా తమిళనాడులో–39, రాజస్థాన్‌లో–12, ఉత్తర ప్రదేశ్‌లో–8, మధ్య ప్రదేశ్‌లో–6, ఉత్తరాఖండ్‌లో–5 లోక్‌సభ స్థానాలలో ఎన్నికలు జరిగాయి. వీటితో పాటు అరుణాచల్ ప్రదేశ్ (60), సిక్కిం (32) అసెంబ్లీలకు కూడా శుక్రవారమే పోలింగ్ జరిగింది.

ఈవీఎంలపై ఫిర్యాదులు

ఛత్తీస్‌గఢ్, మణిపూర్, బెంగాల్ రాష్ట్రాల్లో చెదురుమదురు ఘటనలు మినహా మిగతా రాష్ట్రాల్లో పోలింగ్ ప్రశాంతంగానే ముగిసింది. పలు చోట్ల ఈవీఎంలు పనిచేయలేదంటూ ఫిర్యాదులు అందాయి. అయితే అధికారులు వెంటనే కలుగజేసుకుని వాటి స్థానంలో వేరేవి ఏర్పాటు చేశారు. తమిళనాడులో ఇద్దరు వృద్ధులు పోలింగ్ బూత్‌లలో మరణించారు.


మణిపూర్‌లో గాల్లోకి కాల్పులు

తొలి దశ లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పలు రాష్ట్రాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకొన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలోని గాల్గమ్ గ్రామంలో అండర్ బ్యారెల్ గ్రనేడ్ లాంచర్(యూబీజీఎల్) ప్రమాదవశాత్తూ పేలడంతో విధులు నిర్వర్తిస్తున్న జవాన్ మృతి చెందాడని అధికారులు తెలిపారు. మరో ఘటనలో బైరాంగఢ్ పోలీసుస్టేషన్ పరిధిలోని చిహ్కా పోలింగ్ కేంద్రం సమీపంలో నక్సలైట్లు అమర్చిన ఐఈడీ పేలి మరో సీఆర్‌పీఎఫ్ జవాన్ గాయపడ్డారు. పశ్చిమబెంగాల్‌లో కూచ్‌బెహర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని పలు చోట్ల టీఎంసీ, బీజేపీ కార్యకర్తలు ఘర్షణ పడ్డారు. మణిపూర్‌లోని ఇన్నర్ మణిపూర్ నియోజకవర్గం థమ్నాపోక్పి ఏరియాలో ఓటర్లను చెదరగొట్టేందుకు కొంత మంది సాయుధ వ్యక్తులు గాల్లోకి పలు రౌండ్ల కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు.

'ఈశాన్యం'పై కమలం ఆశలు

ఈసారి ఈశాన్య రాష్ట్రాలలో 22 నుంచి 25 ఎంపీ సీట్లను గెల్చుకోవాలని కమలం పార్టీ గట్టి ఆశతో ఉంది. అలాగే మమత ప్రభుత్వంపై ఏర్పడిన అసంతృప్తి ఈసారి తమకు బెంగాల్‌కు తమకు మరిన్ని సీట్లు తెస్తుందని ఆ పార్టీ భావిస్తున్నది. తమిళనాడులో ద్రవిడ పార్టీల ఆధిపత్యానికి ఈసారి బ్రేక్ పడుతుందని, ఎస్ రాందాస్‌కు చెందిన పీఎంకే లాంటి చిన్న పార్టీలతో ఏర్పాటు చేసుకున్న పొత్తు మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నది. బీహార్‌లో నితీశ్‌తో పొత్తు అనుకూలిస్తుందని భావిస్తున్నది.

# అన్నంత పనీ చేసిన ఇజ్రాయెల్.. ఇరాన్‌పై క్షిపణులతో ప్రతీకార దాడి



ఢిల్లీ : ఇజ్రాయెల్ = అన్నంత పనీ చేసింది. ఇరాన్ పై ప్రతీకార దాడి చేసింది. ఈ విషయంలో సంయమనం పాటించాలన్న ఐక్యరాజ్యసమితి, అమెరికా సూచనలను బేఖాతరు చేస్తూ ఇజ్రాయెల్ విరుచుకుపడింది . శుక్రవారం తెల్లవారుజామున ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణులతో దాడి చేసినట్లు అమెరికా సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. ఇరాన్‌లో అణు కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న ఇస్ఫహాన్ నగరంలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు స్థానిక మీడియా కూడా వెల్లడించింది. ఇస్ఫాహాన్‌లో విమానాశ్రయం, 8వ ఆర్మీ ఎయిర్‌ఫోర్స్ బేస్‌లకు సమీపంలో పేలుడు శబ్దం వినిపించిందని ఇరాన్ వార్తా సంస్థ 'ఫార్స్' పేర్కొంది. ఇరాన్ వైమానిక రక్షణ దళాలు దాడిని తిప్పికొట్టాయని పేర్కొంది. అయితే, మీడియా కథనాలను అక్కడి ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించలేదు. కానీ, ముందు జాగ్రత్తగా దేశవ్యాప్తంగా గగనతలాన్ని మూసివేసింది. టెహ్రాన్, ఇస్ఫాహాన్, షిరాజ్ నగరాల మీదుగా వెళ్లే వాణిజ్య, పౌర విమానాలకు అనుమతులను రద్దు చేసింది. మరికొన్నింటిని ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. ఆ నగరంలో అతిపెద్ద సైనిక శిబిరంతో పాటు పలు అణు కేంద్రాలు ఉన్నాయి. కాగా, ఇజ్రాయెల్ దాడులను అడ్డుకోవడానికి పలు ప్రావిన్సుల్లో గగనతల రక్షణ వ్యవస్థలను ఇరాన్ యాక్టివేట్ చేసింది . గత శనివారం ఇజ్రాయెల్‌పై ఇరాన్ భారీ సంఖ్యలో డ్రోన్‌లు, క్షిపణులతో దాడి చేసిన విషయం తెలిసిందే. 300లకుపైగా డ్రోన్లను ప్రయోగించగా కొన్ని మినహా అన్నింటినీ ఇజ్రాయెల్ విజయవంతంగా కూల్చివేసింది. మిత్రదేశం అమెరికాతో కలిసి అడ్డుకుంది. సిరియాలోని డమాస్కస్‌లోని తమ కాన్సులేట్ కార్యాలయంపై దాడికి ప్రతీకారంగా ఈ దాడి చేశామని ఇరాన్ ప్రకటించింది. అయితే ఈ దాడికి సరైన సమయంలో, సరైన రీతిలో ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయెల్ ప్రకటించిన విషయం తెలిసిందే.

ఇజ్రాయెల్‌పై వందల డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడ్డ ఇరాన్

ఏప్రిల్ 1న సిరియా రాజధాని డమాస్కస్‌లోని తమ కాన్సులేట్ కార్యాలయంపై జరిగిన క్షిపణి దాడితో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ దాడికి ఇజ్రాయెల్ కారణమని భావించిన ఇరాన్ ఇటీవలే ప్రతీకార దాడికి దిగిన విషయం తెలిసిందే. గత శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇజ్రాయెల్ భూభాగంపైకి డ్రోన్లు, క్షిపణుల వర్షం కురిపించింది. దీంతో ఇజ్రాయెల్ వ్యాప్తంగా ఎయిర్ రైడ్ సైరన్‌లు వినిపించాయి. అయితే 'బహుళ అంచెల గగనతల రక్షణ వ్యవస్థ'ను ఉపయోగించి.. ఇరాన్ ప్రయోగించిన 300కు పైగా డ్రోన్లు, క్షిపణుల్లో 99 శాతం కూల్చివేసినట్టు ఇజ్రాయెల్ ఆర్మీ ఆదివారం ప్రకటించింది. ఇరాన్ దాడులను వ్యూహాత్మకంగా తిప్పికొట్టామని ఆర్మీ అధికార ప్రతినిధి డానియెల్ హగేరీ పేర్కొన్నారు. ఇరాన్ తమ భూభాగంపైకి 170 డ్రోన్లు, 30కి పైగా క్రూయిజ్ క్షిపణులు, 120కి పైగా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిందని తెలిపారు. మొత్తంగా వీటిల్లో కొన్ని బాలిస్టిక్ క్షిపణులు మాత్రమే ఇజ్రాయెల్ భూభాగంపైకి వచ్చాయని, ఒక ఎయిర్ బేస్‌కు స్వల్ప నష్టం చేకూరిందని, అయితే అది ఇప్పటికీ పనిచేస్తుందని వెల్లడించారు. కాగా, తమ లక్ష్యాన్ని సాధించామని, ఆదివారం ఉదయానికి దాడి ముగిసిందని ఇరాన్ ప్రకటించింది. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఆపరేషన్ కొనసాగించే అవకాశం లేదని ఇరాన్ సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ మహ్మద్ హుస్సేన్ భగేరీ పేర్కొన్నారు. మరోవైపు తమ దేశ గగనతలాన్ని రీఓపెన్ చేశామని ఇజ్రాయెల్ తెలిపింది. మరోవైపు దాడి నేపథ్యంలో ఇరాన్‌కు ఇజ్రాయెల్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. సమయం వచ్చినప్పుడు ఇరాన్ తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించింది. చెప్పినట్టుగానే తాజాగా ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణులతో ప్రతీకార దాడి చేసింది.

# ఆ 14 గ్రామాలకు రెండు రాష్ట్రాలలో ఓట్లు!






ఢిల్లీ : తెలంగాణ – మహారాష్ట్ర సరిహద్దులలో ఉన్న 14 గ్రామాల ప్రజలు సరిహద్దు వివాదంతో ప్రతిసారి ఎన్నికల్లో రెండు చోట్ల ఓట్లను వినియోగించుకుంటున్నారు. ఈ పార్లమెంటు ఎన్నికలలోనూ వారు అటు మహారాష్ట్ర, ఇటు తెలంగాణలో ఒక్కొక్కరు రెండు ఓట్లు వినియోగించుకోనున్నారు. 3357 మంది ఓటర్లు ఈ 14 గ్రామాల పరిధిలో ఉన్నారు. ఇటీవల తెలంగాణ శాసనసభ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న వీరు ఈ రోజు జరిగిన లోక్ సభ తొలివిడత పోలింగ్ లో మహారాష్ట్రలోని చంద్రపూర్ పార్లమెంట్ పరిధిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. తిరిగి వచ్చే నెల 13న తెలంగాణ పరిధిలోని ఆదిలాబాద్ లోక్ సభ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కొమురంభీం జిల్లా కెరమెరి మండలం, మహారాష్ట్రలోని చంద్రా పూర్ జిల్లా జివితి తాలుకా పరిధిలో ఉన్న కెరమెరి మండలంలోని పరం దోలి, కోట, శంకర్కు లొద్ది, ముకధం గూడ, లెండి గూడ, ఈసాపూర్, మహర్జా గూడ, అనంతపూర్, భోలాపూర్, గౌరీ, లేందీజలా, లక్మాపూర్, జంకపూర్, పద్మావతి గ్రామాలది రెండు రాష్ట్రాలు. రెండు భాషలు. రెండు ఓటు హక్కులు. గత నాలుగు దశాబ్దాలుగా ఈ గ్రామాల వివాదం కొనసాగుతూనే ఉన్నది. ఇక్కడ 3357 మంది ఓటర్లు ఉండగా అందులో 1,763, మహిళలు 1,594 మంది పురుషులు. వీరంతా తెలంగాణలో ఎస్టీ లంబాడాలుగా, మహారాష్ట్రలో వెనకబడిన కులాల్లో సంచార తెగగా గుర్తింపు పొందారు. %టాశ్రీంశీ =ముఃం% – టాలీవుడ్ వణుకుతోందా ? 1983లో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఈ 14 గ్రామాల ప్రజలు ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వస్తారని అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసుకుని నిర్ణయించారు. 1991లో మహారాష్ట్ర రాజురా ఎమ్మెల్యే వామనరావు చాటప్ ఈ గ్రామాలు ఆంధ్రప్రదేశ్ లో కలపడాన్ని శాసనసభలో లేవనెత్తాడు. ఆ తర్వాత 1996లో బీజేపీ, శివసేన ప్రభుత్వం కేబినెట్ ఉత్తర్వులు రద్దు చేసింది. దీనిపై అప్పట్లో ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లినా ఆ వివాదం ఇప్పటి వరకు కొలిక్కి రాలేదు. రెండు చోట్లా ఓటు హక్కు అన్న సంబరం తప్ప ఓట్లయ్యాక ఎవరూ మా సమస్యలు పట్టించుకోవడం లేదని ఓటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఇరాన్‌పై ఇజ్రాయెల్ ప్రతీకార దాడి.. అణు స్థావరాలే లక్ష్యంగా క్షిపణులు, డ్రోన్లతో దాడి




జెరూసలేం : తమపై ఇటీవల ఇరాన్ జరిపిన దాడికి ఇజ్రాయెల్ ప్రతీకార దాడికి దిగింది. ఇరాన్‌లో అణు కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న ఇస్ఫహాన్ నగరంపై శుక్రవారం తెల్లవారుజామున క్షిపణులు, డ్రోన్లతో విరుచుకు పడింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు దక్షిణంగా 350 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇస్ఫహాన్ ఇరాన్ మిలటరీకి ప్రధాన ఎయిర్‌బేస్‌గా కూడా ఉంది. నగరంలో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయని, ఆకాశంలో డ్రోన్లు కన్పించాయని, అయితే అవి దేనికో అర్థం కాలేదని స్థానికులు తెలిపారు. ఆ నగరంలో అతిపెద్ద సైనిక శిబిరంతో పాటు పలు అణు కేంద్రాలు ఉండటంతో ఇరాన్‌ను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇజ్రాయెల్ ఈ దాడికి పాల్పడి ఉండవచ్చునని భావిస్తున్నారు. ఇజ్రాయెల్ దాడితో అప్రమత్తమైన ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ బ్యాటరీలను మోహరించడమే కాక, గగనతల రక్షణ వ్యవస్థను సిద్ధం చేసినట్టు తెలిపింది. తాము జరిపిన దాడుల గురించి ఇజ్రాయెల్ మిలటరీ ఎలాంటి ప్రకటన చేయలేదు.

గగనతలం మూసివేత..

ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌లోని గగనతలాన్ని మూసివేశారు. పౌర, వాణిజ్య విమాన సర్వీసుల రాకపోకలను నిలిపివేశారు. కొన్ని విమానాలను దారి మళ్లించగా, మరికొన్నింటిని వేరే విమానాశ్రయాల్లో ల్యాండింగ్ చేశారు. దీంతో ఏం జరుగుతుంతో తెలియక ప్రయాణికులు అయోమయానికి గురయ్యారు. దుబాయ్ కేంద్రంగా నడుస్తున్న ఎమిరేట్స్, ఫ్లయ్ దుబాయ్ సంస్థలు ఎలాంటి కారణం వెల్లడించకుండా పశ్చిమ ఇరాన్‌కు వెళ్లాల్సిన విమానాలను దారిమళ్లించాయి. కాగా, మధ్య ప్రాచ్యంలో జరుగుతున్న తాజా పరిణామాలపై యూఎస్ స్టేట్ సెక్రటరీ ఆంటోనీ బ్లింకెన్ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

# జగన్ సరే.. వీరి మాటేంటి? కూటమి లైట్ తీసుకుందా?



అమరావతి: ఏపీలో అధికారంలోకి రావాలని గట్టి పట్టుదలతో ఉన్న టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి.. సీఎం జగన్‌ను బలంగా ఎదుర్కొంటోంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకు చీలకుండా చాలా జాగ్రత్తలే తీసుకుంటోంది. ఈ క్రమంలో బలమైన ప్రచారం చేస్తూ.. బలమైన నాయకులను కూడా రంగంలోకి దింపింది. భారీ ఎత్తున విమర్శలు కూడా చేస్తున్నారు. ఇదేసమయంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా కూడా చర్యలు తీసుకుంటున్నారు. ఓకే ఇంత వరకు కూటమి ప్లాన్ బాగానే ఉంది. కానీ, ఇక్కడే పెద్ద చిక్కు వచ్చింది. తొలిరోజు రాష్ట్రంలో నామినేషన్ల పర్వం గురువారం ప్రారంభమైంది. ఈ క్రమంలో అసెంబ్లీకి, పార్లమెంటుకు అనేక మంది నామినేషన్లు దాఖలు చేశారు. పార్లమెంటుకు గురువారం లెక్కల ప్రకారం 43 మంది, అసెంబ్లీకి 236 మంది నామినేషన్లు వేశారు. అయితే.. వీరిలో ప్రముఖులు, ప్రధాన పార్టీల అభ్యర్థుల కంటే కూడా.. ఇండిపెండెంట్లు ఎక్కువగా ఉన్నారు.అంతేకాదు.. బీఎస్పీ, తులసి పార్టీ, పిరమిడ్ పార్టీ, ప్రజాశాంతి పార్టీ.. మరికొన్ని చిన్నా చితకా పార్టీల అభ్యర్థులు భారీ ఎత్తున నామినేషన్లు వేశారు.అంతేకాదు.. అభ్యర్థుల పేర్లు ఒకే విధంగా ఉన్న నియోజకవ ర్గాలు నాలుగు నుంచి ఆరు ఉన్నాయి. అభ్యర్థుల ఇంటిపేర్లు ఒకే విధంగా, గుర్తులు దాదాపు ఒకే విధంగా (ఉదాహరణకు గ్లాసు–బక్కెట్) ఉన్నవి కూడా కనిపించాయి. ఇక, వీరు ప్రచారంలోనూ దూకుడు ప్రదర్శిస్తు న్నారు. వీరు గెలుస్తారని చెప్పలేం కానీ.. కూటమి ఓటు బ్యాంకుపై మాత్రం ఖచ్చితంగా ప్రభావం చూపించడం ఖాయమనే అంచనాలు వస్తున్నాయి. మరి వీరిని లైట్ తీసుకున్నారా? లేక.. అసలు పట్టించుకోలేదా? అన్నది ప్రశ్న. చూడాలి.. కూటమి వ్యూహం ఎలా ఉంటుందో

# దక్షిణాదిన బీజేపీ పాచికలు పారవు



హైదరాబాద్ : లోక్ సభ ఎన్నికల సమరం తారా స్థాయికి చేరింది. హ్యాట్రిక్ విజయం మీద కన్నేసిన కాషాయదళం ఈ సారి దక్షిణాదిన అత్యధిక స్థానాలు సాధించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. కర్ణాటక, తెలంగాణ, ఏపీలలో గణనీయంగా సీట్లు సాధించాలని, తమిళనాడు, కేరళలో ఖాతా తెరవాలన్న తలంపుతో బీజేపీ ఉన్నది. ఈ మేరకు ప్రధానమంత్రి మోడీ పలుమార్లు పర్యటించి పలు పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశాడు. అయితే కాషాయదళం ఆశలు నిజం కావని, దక్షిణాదిన బీజేపీకి స్థానం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నాడు. కేరళ పర్యటనలో ఓ మీడియాతో మాట్లాడిన రేవంత్ "దక్షిణాదిన 130 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. ఇందులో 115 నుండి 120 స్థానాలు ఇండియా కూటమి గెలుచుకుంటుంది. 12 నుండి 15 స్థానాలు మాత్రమే బీజేపీకి వస్తాయి. తెలంగాణలో 17కు 14 స్థానాలు, కేరళలో మొత్తం 20 స్థానాలు ఇండియా కూటమి గెలుస్తుందని రేవంత్ జోస్యం చెప్పాడు.అబ్ కీ బార్ చార్ సౌ పార్ నినాదంతో మిషన్ సౌత్ ప్రకటించిన బీజేపీ కర్ణాటక, ఏపీ, తెలంగాణ, పుదుచ్చేరిలలో అత్యధిక స్థానాలు సాధించాలని ఉవ్విళ్లూరుతున్నది. గత ఎన్నికలలో తెలంగాణలో మాత్రమే బీజేపీ నాలుగు స్థానాలు సాధించగలిగింది. కేరళ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరిలలో ఘోర పరాజయం మూటగట్టుకున్నది. కేవలం రామమందిరం అంశాన్ని ప్రధానంగా చేసుకుని ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నంలో ఆ పార్టీ ఉన్నది. ఈ నేపథ్యంలో ఈ సారి దక్షిణాదిన బీజేపీ ప్రదర్శన ఎలా ఉంటుందో వేచిచూడాలి.

# 'ఎంసీఎంసీ' అనుమతి తప్పనిసరి

సిటీబ్యూరో: ఎలక్ట్రానిక్ మీడియా, లోకల్ కేబుల్, సోషల్ మీడియా ఇతర ఆన్‌లైన్ మాధ్యమాల్లో ప్రకటనలకు తప్పనిసరిగా ఎంసీఎంసీ కమిటీ ద్వారా అనుమతి తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సీపీఆర్వో కార్యాలయం ఎంసీఎంసీ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రకటనలకు తప్పనిసరిగా 48 గంటల ముందు ఎంసీఎంసీ అనుమతి కోసం నిర్ణీత దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థి గానీ తన ఏజెంట్ గానీ ఐప్లె చేసుకోవచ్చున్నారు. ప్రింటింగ్ ప్రెస్ ప్రింట్ చేసిన కరపత్రాలపై పబ్లిషర్ పేరు, అడ్రస్, హ్యాండ్ బిల్ ఇతర పత్రాలు ముద్రించిన సందర్భంలో తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని సూచించారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక





# జూ. మిల్కీ బ్యూటీ క్లీవేజ్ షో అదుర్స్




హీరోయిన్ తమన్నాని ఫ్యాన్స్ మిల్కీ బ్యూటీ అంటూ అభిమానంతో పిలుచుకుంటారు. తమన్నా మాదిరిగా మిల్కీ స్కిన్ టోన్ తో ఆకట్టుకునే విధంగా ఉన్న మెహ్రీన్ కి కెరీర్ ఆరంభంలో జూనియర్ మిల్కీ బ్యూటీ అనే పేరును కొందరు పెట్టారు. తమన్నా మాదిరిగా మెహ్రీన్ కెరీర్ లో ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేక పోయింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా కూడా ఇంకా ఆఫర్ల కోసం, హిట్ కోసం ఎదురు చూస్తూనే ఉన్న మెహ్రీన్ సోషల్ మీడియాలో మాత్రం స్టార్ హీరోయిన్స్ రేంజ్ లో అందాల ఆరబోత చేస్తూ అదుర్స్ అనిపించుకుంటూ ఉంటుంది. తాజాగా మరోసారి మెహ్రీన్ చూపు తిప్పుకోనివ్వని విధంగా షో చేసింది. విభిన్నమైన డిజైనర్ డ్రెస్ లో క్లీవేజ్ షో చేస్తూ థైస్ అందాన్ని చూపించిన ముద్దుగుమ్మ మెహ్రీన్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇంతటి అందగత్తెకు ఎందుకు టాలీవుడ్ లో కానీ ఇతర భాషల్లో కానీ ఆఫర్లు రావడం లేదు అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోకు నేను కూడా ఈ ఫోటోను చూస్తూ ఉండి పోతున్నాను. స్క్రోలింగ్ చేయకుండా అలాగే చూస్తున్నాను అన్నట్లుగా మెహ్రీన్ ఈ ఫోటోకు కామెంట్ పెట్టింది. సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మెహ్రీన్ ఈ ఫోటోలతో ఆఫర్లు దక్కించుకోవడం ఖాయం అనిపిస్తుంది.


# ఫియర్‌లెస్ ఆండ్రియా కిల్లింగ్ ఫోజ్



సూటులోన దాగెను అందం చందం. మతిచెడే రూపలావణ్యానికి తగ్గట్టే బోల్డ్ ఫోటోషూట్లతో మతులు చెడగొట్టడం పాపులర్ గాయని ఆండ్రియా స్టైల్. పాత ప్రేమాయణాలకు టాటా చెప్పేసిన ఈ బ్యూటీ ఇప్పుడు కొత్తగా ఫ్యాషన్ అండ్ సెన్స్ తో ప్రేమలో పడినట్టే కనిపిస్తోంది. తాజాగా సూటులోన స్పెషల్ డిజైనర్ ఆభరణాలతో మతులు చెడగొడుతోంది. భారీ తనం నిండిన స్పెషల్ డిజైనర్ ఆభరణాలు.. నాచు రంగు బ్లేజర్.. దానికి తగ్గట్టే డార్క్ గ్రీన్ బ్యాక్ గ్రౌండ్ లో అద్భుతమైన ఫోటోషూట్ ఇది. ఆండ్రియా ఫియర్ లెస్ స్ట్రైకింగ్ ఫోజ్ ఆకట్టుకుంటోంది. %ూశ్రీంశీ =ముఎ% – పిక్ టాక్ : నల్లటి అందాల శిల్పం దివాళి దీపాన్ని ఊరించే అందాన్ని! అంటూ దడ సినిమాలో పాట పాడిన ఆండ్రియా హస్కీ వాయిస్ తో చాలా మంది కుర్రాళ్లు ప్రేమలో పడినా, యుగానికి ఒక్కడు చిత్రంలో కార్తీ సరసన వేడిగా నటించినా కానీ ఆండ్రియాలో ప్రత్యేకతకు ఇప్పటికీ ఫ్యాన్సున్నారు. ఇలా వైవిధ్యమైన కాన్సెప్ట్ ఉన్న ఫోటోషూట్లతో తిరిగి అగ్గి రాజేస్తోంది. వయసుతో పాటు ఫామ్ కోల్పోయిందని భావించిన వారికి ఆండ్రియా తనదైన శైలిలో సమాధానమిస్తోంది. ఆండ్రియా ఇటీవల పూర్తిగా కెరీర్ పైనే శ్రద్ధ పెట్టింది. ఇంతకుముందు మాస్టర్ చిత్రంలో ఆండ్రియా కీలక పాత్రలో కనిపించింది. ఇటీవల నాలుగైదు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. ఇవన్నీ సెట్స్ లో ఉన్నాయి. కమలా కన్నన్ దర్శకత్వంలో 'వట్టామ్'.. మిస్కిన్ దర్శకత్వంలో 'పిసాసు-2' లో నటించింది. కా – మాలిగై– నో ఎంట్రీ సహా మరో రెండు చిత్రాల్లోను ఆండ్రియా నటించింది. బాబి ఆంటోని, దినేష్ సెల్వరాజ్ తెరకెక్కిస్తున్న సినిమాల్లో ను నటిస్తోంది.

# అందాల తార టాప్ యాంగిల్ షో





1999 లో బాలీవుడ్ లో మాన్ సినిమాతో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ షామా సికిందర్ సినిమాలతో కంటే బుల్లి తెర ద్వారా మంచి పాపులారిటీని సొంతం చేసుకుంది. హీరోయిన్ గా దక్కని గుర్తింపు సీరియల్స్ లో నటిగా దక్కడంతో సుదీర్ఘ కాలం పాటు బుల్లితెర ఇండస్ట్రీలో కొనసాగింది. నాలుగు పదుల వయసులో కూడా బుల్లి తెర, వెండి తెర మరియు సోషల్ మీడియా ద్వారా సందడి చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. అందుకే సోషల్ మీడియాలో ఈ అమ్మడికి మంచి ఫాలోయింగ్ ఉంది. %ూశ్రీంశీ =ముఎ% – పిక్ టాక్ : నల్లటి అందాల శిల్పం షామా సికిందర్ మరోసారి సోషల్ మీడియాలో హీట్ పుట్టించింది. ఈసారి విభిన్నంగా కెమెరా టాప్ యాంగిల్ లో ఉండగా ఫోజ్ లు ఇచ్చింది. బ్లాక్ డ్రెస్ లో క్లీవేజ్ షో చేస్తూ థైస్ అందాలను చూపిస్తున్న షామా సికిందర్ అందానికి ఉక్కిరి బిక్కిరి అవ్వడం ఖాయం అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నెట్టింట వైరల్ అవుతున్న ఈ ఫోటోలు చూసిన చాలా మంది.. ఇంతటి అందగత్తెకు ఎందుకు సినిమాల్లో ఎక్కువ ఆఫర్లు రావడం లేదు అన్నట్లుగా ప్రశ్నిస్తున్నారు. నాలుగు పదుల వయసులో కూడా పాతికేళ్ల పడుచు అమ్మాయి అన్నట్లుగా అందంగా ఉందంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అన్నింటా వేగం తగ్గిన సోనమ్ ఇలా అయితే ఎలా!





అనీల్ కపూర్ వారసురాలిగా బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన సోనమ్ కపూర్ సక్సెస్ అయిన వైనం గురించి చెప్పాల్సిన పనిలేదు. – సవారియ్యా – తో ఎంట్రీ ఇచ్చిన సోనమ్ కెరీర్ కొన్నాళ్ల పాటు దేదీప్యమానంగా సాగిపోయింది. వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకుంది. కెరీర్ పీక్స్ లో ఉండగానే వివాహం చేసుకుని సెకెండ్ ఇన్నింగ్స్ ని ప్రారంభించింది. మాతృమూర్తిగానూ మారిపోయింది. అయితే అమ్మడి సెకెండ్ ఇన్నింగ్స్ మాత్రం ఇంకా పుంజుకోలేదనే చెప్పాలి. వివాహమైన దగ్గర నుంచి చూస్తే ఆమె సినిమాల సంఖ్య తగ్గిపోయింది. మునుపటిలా సినిమాలు చేయడం లేదు. మరి అవకాశాలు రాక చేయడం లేదా? లేక వస్తున్నా కుటుంబ జీవితానికే ప్రాధాన్యత ఇచ్చి ఆమె ముందుకు రావడం లేదా? అన్నది అర్ధంకాని ప్రశ్న. అయితే వివాహ బంధం..కుటుంబ జీవితానికి విలువనిస్తూ ఆమె చేసిన కొన్ని పోస్టులు ఎంతో ఇంట్రెస్టింగ్ గా అపినించాయి. సెలబ్రిటీ హోదా అనుభవించడం కంటే? సాధరణ జీవితానికే.. అందులోనూ కుటుంబంతో కలిసి ఉండటం అంటే ఎంతో ఇష్టమని చెప్పిన సందర్భాలెన్నో. %ూశ్రీంశీ =ముఎ% – పిక్ టాక్ : క్లోజప్ క్లీవేజ్ షో తో మతి పోగొట్టింది కాబట్టి అవకాశాలు రాకపోయినా సోనమ్ వాటిపట్ల పెద్ద పట్టించుకునే టైప్ కాది తెలుస్తోంది. ఈ రెండేళ్ల కాలంలో కేవలం ఒక్క సినిమానే చేసింది. కానీ సోషల్ మీడియాలో మాత్రం అభిమానులకు టచ్ లోనే ఉంటుంది. సినిమాలు చేయకపోయినా మీడియాలో అటెన్షన్ మాత్రండ్రా చేస్తుంది. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో అలరిస్తుంది. అయితే మునుపటిలా గ్లామర్ ఫోజులకు మాత్రం దూరంగా ఉంటుంది. వివాహమైన దగ్గర నుంచి సోనమ్ తాను పెట్టుకున్న కండీషన్ మాత్రం క్రాస్ చేయలేదు. లిమిట్స్ ని మెయింటెన్ చేస్తూ ఫోటో షూట్స్ చేస్తుంది. తాజాగా సోనమ్ కొత్త ఫోటోలు కొన్ని నెట్టింట వైరల్ అవుతున్నాయి. అందులో అమ్మడు ఫ్లోరల్ ఔట్స్ పిట్స్ లో ఎంతో డీసెంట్ గా కనిపిస్తుంది. మల్టీకలర్స్ అండ్ డిజైన్ దుస్తుల్లో సోనమ్ తళుకులీనింది. ఫోకస్ అంతా డ్రెస్ ఎలివేషన్ పైనే పెట్టి చేసిన షూట్ లా ఉంది. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ గా మారాయి.



# పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఉధృతం





20డమాస్కస్‌లో తమ రాయబార కార్యాలయంపై జరిగిన దాడికి ప్రతీకారంగా ఇరాన్ ఇజ్రాయిల్‌పై డజన్ల కొద్ది క్షిపణులు, డ్రోన్లు కురిపించింది. ఇక ఇజ్రాయిల్ ఏప్రిల్ మొదటి తేదీన ఇరాన్ రాయబార కార్యాలయంపై దాడి చేసి పదమూడు మంది ప్రాణాలు తీసింది.అతున్నత హోదాగల ఇద్దరు ఇరాన్ విప్లవ సైనిక గార్డులు కూడా మరణించిన వారిలో వున్నారు. ఈ దాడి 1961 నాటి వియన్నా ఒప్పందాన్ని ఉల్లంఘించడమే. దేశాల దౌత్య సంబంధాలను నిర్దేశించే ఈ ఒప్పందంతో పాటు రాయబార కార్యాలయాల సంబంధాలపై 1963 వియన్నా ఒప్పందాన్ని కూడా ఈ చర్య అతిక్రమించింది. దౌత్యకార్యాలయాల ప్రాంగణాలపై ఎలాంటి దాడి జరపరాదని ఈ నిబంధనలు స్పష్టంగా నిషేధిస్తున్నాయి. కనుక ఇజ్రాయిల్ చర్యతో పశ్చిమాసియాలోని అత్యంత ఉద్రిక్త పరిస్థితికి అగ్గి ముట్టించినట్టయింది. అక్కడ సంఘర్షణలకు ఆజ్యం పోసింది. పశ్చిమాసియాలో దుండగీడు రాజ్యంగా వ్యవహరిస్తోంది ఇజ్రాయిల్. పాలస్తీనాపై దాని జాతి హత్యాకాండ మొదలై ఇప్పటికి ఆరు మాసాలు దాటుతోంది. 34,000 మందికి పైగా పాలస్తీనియన్లు హతులైనారు. వారిలో అత్యధికులు స్త్రీలూ, పిల్లలే, ఇజ్రాయిల్ దాడులు కేవలం గాజా ప్రాంతానికే పరిమితమై లేవు. పశ్చిమ తీరంలోనూ వందలమంది పాలస్తీనియన్లకు గురిపెట్టి మరీ ప్రాణాలుబలిగొన్నది. సిరియా లెబనాన్ ఇరాక్‌లకూ ఈ దాడిని విస్తరించింది.ఇజ్రాయిల్ ఇంత విచ్చలవిడిగా నిస్సంకోచంగా వ్యవహరిస్తున్నదంటే అమెరికా, నాటో కూటమి సర్వవిధాల బీరుపోకుండా వత్తాసునివ్వడమే కారణం. స్టాకహోంలోని శాంతి పరిశోధనా సంస్థ (ఎస్ఐపిఆర్ఐ) అంచనాల ప్రకారం 2019-2023 మధ్య ఇజ్రాయిల్ ఆయుధాలలో 69 శాతం అమెరికా నుంచే దిగుమతి చేసుకుంది. నిజానికి డమాస్కస్‌లో ఇరాన్ దౌత్య కార్యాలయంపై దాడి చేసేందుకు అమెరికా ఆయుధాలనే ఇజ్రాయిల్ ఉపయోగించుకుంది. నిజానికిది అమెరికా ఆయుధ ఎగుమతి నియంత్రణ చట్టం నిబంధనలకు వ్యతిరేకం. ఈ ఆయుధాలను కేవలం న్యాయమైన ఆత్మరక్షణకే ఉపయోగించాలని ఆ నిబంధనలు చెబుతున్నా అమెరికా పట్టించుకోలేదు. ఆపైన ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో రష్యా ప్రతిపాదించిన ప్రకటనను బలపర్చేందుకు కూడా అమెరికా బ్రిటన్ ఫ్రాన్స్ నిరాకరించాయి. ఆఖరుకు భారత ప్రభుత్వం కూడా ఈ దాడిపై కేవలం ఆందోళన వ్యక్తం చేసిందే తప్ప ఖండించేందుకు సిద్ధం కాలేకపోయింది. ఈ విధమైన నిష్క్రియా ప్రియత్వమే ఇజ్రాయిల్‌కు కొమ్ములు తెచ్చింది. అది ఇరాన్‌ను దాడికి లక్ష్యంగా చేసుకోవడం ఇదేమీ మొదటిసారి కాదు. ఇరాన్‌పై అనేకసార్లు డ్రోన్లతో దాడికి దిగింది. ఆ దేశ భూభాగంలో హత్యలకూ సైబర్ దాడులకూ పాల్పడింది. 2024 జనవరిలో ఇరాన్ లోని ఒక నగరంలో లోతుగా బాంబులు పాతి వంద మందికి పైగా ప్రజలు మరణించడానికి కారణమైంది. అగ్రశ్రేణి శాస్త్రజులు, ఇంజనీర్లు హత్యగావించబడ్డారు. ఇరాన్ అణుబాంబు తయారు చేయకుండా అడ్డుకోవాలనే సాకుతో సాగిన ఈ కవ్వింపు చర్యలన్నిటికీ అమెరికా ఆశీస్సులతో జరిగినవే. తమ సంస్థకు సంబంధించినంత వరకూ ఇరాన్ అణుబాంబు కలిగి వున్నట్టు చెప్పే సమాచారం గానీ, సంకేతాలు గానీ ఏవీ లేవని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఎఇఎ) డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రాసీ చాలా తాజాగా ఏప్రిల్ 14నే ప్రకటించారు. అయితే ఈ అంచనా అమెరికాకు గానీ, ఇరాన్‌కు గానీ పట్టదు. ఏదో విధంగా ఇరాన్‌ను కల్లోల పర్చవడమే వాటి లక్ష్యం. ఎందుకంటే పశ్చిమాసియాలో వాటి ఆధిపత్యానికి ప్రధాన సవాలుదారుగా వున్న దేశం అదే. బెంజిమన్ నెతన్యాహూ ఉద్దేశపూర్వకంగానే యుద్ధాన్ని ఎగదోస్తున్నాడు. హమాస్‌ను అణచివేయడంలో ఆయన విఫలం కావడం తప్ప ఇందుకు వేరే కారణం లేదు. దాన్ని నిర్మూలించడమే లక్ష్యమంటూ ఆయన పాలస్తీనియన్లపై మారణకాండ ప్రారంభించాడు. కానీ ఇప్పటి వరకూ బందీలను విడిపించడంలోనూ ఆయన కృతకృత్యం కాలేకపోయారు. అవినీతికీ, అసమర్థతకూ మారుపేరుగా తయారైన నెతన్యాహూ పాలనపై విసుగెత్తివున్న ఇజ్రాయిలీల ఆగ్రహం మరింత పెరగడానికి ఇవన్నీ దారితీశాయి. ఆయన రాజీనామా చేయాలంటూ వేలు లక్షల మంది ఇజ్రాయలీలు నిరంతరాయంగా నిరసనలు తెల్పుతూనే వున్నారు. ఒకసారి ఈ యుద్ధం ముగిస్తే ఇక తాను అధికారంలో కొనసాగడం తథ్యమని నెతన్యాహూకు బాగా తెలుసు. అమెరికా పశ్చిమాసియాలో మోసపూరిత పాత్ర పోషిస్తున్నది, మంటలు చల్లార్చడానికి వచ్చినట్టు నటిస్తూ వాస్తవంలో అగ్నికి ఆజ్యం పోసే పాత్ర నిర్వహిస్తున్నది. అమెరికా మిత్రదేశాలైన బ్రిటన్, వంటివి యుద్ధ విరమణకోసం జోక్యం చేసుకోవాలంటే ఆయా తమ దేశస్తుల నుంచి తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి. అవి ఇజ్రాయిల్‌కు ఆర్థిక మద్దతు, ఆయుధ సరఫరాలు నిలిపివేయడం ద్వారా ఈ పనిచేయొచ్చు.కానీ ఇజ్రాయిల్ వాటికి నమ్మకమైన మిత్ర దేశం. పశ్చిమాసియాలో వాటి పట్టు నిలబెట్టుకోవడానికి అదే సాధనంగా వుంది. మరో వైపునుంచి చూస్తే అతి త్వరలోనే ఎన్నికలు ఎదుర్కోవాల్సిన ఈ దేశాలలో ప్రజల నుంచి వచ్చే నిరసనలను విస్మరించలేవు కూడా. అందుకే ఇజ్రాయిల్ అదుపు అంటూ ఏదో అభినయిస్తున్నాయి. ఇరాన్ క్షిపణి దాడులపై అమెరికా, యూరోపియన్ యూనియన్ నాటో వంటి వాటి ప్రతిస్పందన మరోసారి వాటి కపటత్వాన్ని బహిర్గతం చేసింది. ఇరాన్ క్షిపణులు లక్ష్యాలను ఛేదించకుండా విఫలం చేయడంలో అమెరికా బ్రిటన్ జోర్డాన్ ప్రధాన పాత్ర వహించాయి. తమ చెక్కుచెదరని నేస్తమైన ఇజ్రాయిల్‌కు మద్దతు నిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. పైకి మాత్రం ఆ ప్రాంతాన్ని మరింత విస్తృతమైన యుద్ధంలోకి దించే మరే విధమైన తదుపరి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశాడు. అయితే ఇజ్రాయిల్‌ను కేవలం ప్రకటనలతో బెదిరింపులతో లంగదీయడం కుదిరేపని కాదు. దాని దురాక్రమణ చర్యలు, వలసవాద విస్తరణ చర్యల నుంచి ఇజ్రాయిల్ వత్తాసుదారులందరూ విడగొట్టుకోవడం విస్తారమైన ప్రజా ఒత్తిడితోనే సాధ్యం. అన్ని దేశాలు కూడా దానికి సైనిక రక్షణభద్రతా పరమైన లావా దేవీ లు నిలిపి వేయాలి. ఇజ్రాయిల్ జాతి హత్యాకాండ యుద్ధాన్ని కొనసాగిస్తున్న వారందరిని అంతర్జాతీయ న్యాయస్థానంలో విచారించి శిక్షించాలి. అన్నిటికన్నా ముఖ్యంగా పాలస్తీనా రాజ్యాన్ని, 1967కు పూర్వమున్న దాని తూర్పు జెరూసలేము రాజధానిని గుర్తించాలి. తక్షణ కాల్పుల విరమణ, ఆక్రమిత ప్రాంతాలన్నిటినుంచి ఇజ్రాయిల్ ఉపసంహరణతో ఈ ప్రక్రియ ప్రారంభం కావాలి. పశ్చిమాసియాలో లక్షల మంది భారతీయులు జీవిస్తున్నారు. యుద్ధం ప్రజ్వరిల్లితే వారి జీవితాలే ప్రమాదంలో పడతాయి. భారత ప్రభుత్వం చురుగ్గా జోక్యం చేసుకోవాలి. వారి క్షేమంగా బయిటపడేలా చూడాలి. ఇవేవి జరగాలన్నా-పాలస్తీనియన్లకు మన మద్దతు ఫణం పెట్టి ఇజ్రాయిల్ స్నేహం కోసం పాకులాడే విధానం తలకిందులుగా మారాలి. ఈ పూర్వ రంగంలో మన దేశ నిర్మాణ కార్మికులను ఇజ్రాయిల్‌కు పంపడం అత్యంత ప్రమాదభరితమైన పని. దాన్ని తక్షణం ఆపేయాలి. ఇజ్రాయిల్ కజ్జాకోరు పోకడలను నిర్ద్వంద్వంగా ఖండించి దాంతో రక్షణ భద్రతా ఒప్పందాలను రద్దు చేసుకుని వాటినుంచి వైదొలగాలి. పాలస్తీనాకు సంఘీభావంగా దృఢ వైఖరి తీసుకోవాలి. ఇది రాస్తున్న సమయంలో ఇరాన్ క్షిపణి దాడులకు ప్రతిస్పందన తెల్పుతానని ఇజ్రాయిల్ ప్రతిజ్ఞ వెలువడింది. అయితే అది ఏ రూపంలో వుండేది ఇంకా తెలియలేదు. తమ రాయబార కార్యాలయంపై ఇజ్రాయిల్ దాడికి సమాధానంగానే క్షిపణి దాడులు జరిపామని ఇక అది ముగిసి పోయినట్టే భావిస్తున్నానని ఇరాన్ ప్రకటించింది. ఇజ్రాయిల్ మరిన్ని దాడులకు పాల్పడితే ఊరుకోబోనని హెచ్చరించింది. సంయమనం పాటించవలసిందని, మరింత పెరగకుండా చూడాలనీ యావత్ అంతర్జాతీయ సమాజం ఇరు దేశాలకు విజ్ఞప్తి చేసింది. అయితే ఇదంతా ఇజ్రాయిల్ పైన దాని ప్రధాన వత్తాసుదారుడైన అమెరికా మీద ఆధారపడి వుంటుంది.

# అవినీతికి మూలం బిజెపి



ఎన్నికల బాండ్ల పథకాన్ని కోర్టులో సవాల్ చేసిన ఏకైక పార్టీ సిపిఎం. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా), పిఎంఎల్ఏ (ప్రివెన్షన్ ఆఫ్ మనీ ల్యాండరింగ్ యాక్ట్) లాంటి చట్టాలను రద్దు చేయాలని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెటక్టరేట్ చర్యల్ని నిరోధించాలని సిపిఎం ఎన్నికల మ్యానిఫెస్టోలో పిలుపునిచ్చింది. ప్రజాస్వామ్యానికి 2024 ఎన్నికలు ఎందువల్ల కీలకమైనవో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఫ్రంట్‌లైన్ ప్రతినిధి టి.కె.రాజాలక్ష్మికి వివరించారు. సాధారణ ఎన్నికలపై సిపిఎం, వామపక్షాల వైఖరి ఏమిటి పదేళ్ల మోడీ పాలనలో ఈ దేశ లౌకిక ప్రజాస్వామిక రిపబ్లిక్ ఉనికికే ముప్పు వాటిల్లిన తరుణంలో ఎన్నికలు జరుగుతున్నాయి. రాజ్యాంగానికి మూల స్తంభాలైన లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సమాఖ్య వ్యవస్థ, సామాజిక న్యాయాల్ని కూల్చుతున్న తీరును భారతదేశం చూస్తున్నది.

పార్లమెంట్‌లో

బాండ్ల పథకం ద్వారా నిధులను తీసుకోబోమని మీ పార్టీ ప్రకటించింది. దానికి కారణం ఏమిటి 2017లో ఎన్నికల బాండ్ల పథకాన్ని ఆర్థిక బిల్లులో భాగంగా చట్టవిరుద్ధంగా, రహస్యంగా పార్లమెంట్ ముందుకు తెచ్చినప్పుడు సిపిఎం వ్యతిరేకించింది. పార్లమెంట్‌లో చర్చ సందర్భంగా ఇతరులతో కలిసి నేను రాజ్యసభలో ప్రతిపక్షాన్ని నడిపించాను. ఎన్నికల బాండ్లనేవి రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేయడంగా పరిగణించి, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే ఈ ప్రక్రియ ద్వారా నిధులను సమకూర్చుకునే పార్టీ సిపిఎం కాదని ప్రకటించాం. ఎన్నికల బాండ్ల నిషేధం అందరికీ సమాన అవకాశాల కల్పనకు హామీ ఇస్తుందా? లెక్కల్లో చూపించని డబ్బు కూడా భారీగానే ఉందని వస్తోంది. ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమన్న సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించాలి. అయితే ఇంతకు ముందే ఈ తీర్పు వచ్చి వుండాల్సింది. పథకం వివరాలు మూడు అంశాలను స్పష్టంగా నిర్ధారించాయి. ఎ) ఇ.డి, సి.బి.ఐ, ఐ.టి లాంటి ఏజెన్సీల దుర్వినియోగం ద్వారా దోపిడీకి పాల్పడటం. బి) భారీ విరాళాలకు ప్రతిఫలంగా క్విడ్ ప్రో కో పద్ధతిలో (నీకు ఇంత నాకు అంత) ప్రాజెక్టులు, అడ్డంకుల తొలగింపులు మంజూరుచేసే ఒప్పందాలు జరగడం. సి) అనేక సంస్థలు తమ ఆస్తులు, అప్పుల పట్టికలో చూపిన లాభాల కంటే అనేక రెట్లు ఎన్నికల బాండ్లు కొనడంతో భారీగా మనీ ల్యాండరింగ్‌కు పాల్పడ్డాయి. ఈ మూడు అంశాలపై వీలైనంత త్వరలో స్వతంత్ర సంస్థల ద్వారా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని సిపిఎం కోరుతున్నది. ఆదాయపు పన్నుల శాఖ మీ పార్టీకి నోటీసులు పంపడం దైనందిన చర్యల్లో భాగమా లేక వేధించే ఉద్దేశమా సిపిఎం త్రిస్సూర్ జిల్లా కమిటీ బ్యాంక్ ఖాతాను స్తంభింపజేయడం, ఎన్నికల సమయంలో పార్టీని వేధించేందుకు తీసుకున్న ముందస్తు చర్య. ఈ ఖాతా వివరాలు రాష్ట్ర స్థాయిలో ఏకీకతం చేయబడిన దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ ఖాతాల్లో భాగంగా ఉంది. ఇవి జాతీయ స్థాయిలో ఆదాయ పన్నుల శాఖకు, భారత ఎన్నికల కమిషన్‌కు చట్ట ప్రకారం సమర్పించడం జరుగుతుంది. వాటిని వారి వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తారు. సంవత్సరం పొడవునా ఎలాంటి ఆక్షేపణలూ వ్యక్తం కాలేదు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభంలో ఇలా జరగడం రాజకీయ ప్రేరేపితంగా అర్థం చేసుకోవాలి. త్రిస్సూర్ నియోజకవర్గంలో బిజెపి పోటీ చేయడం యాదృచ్ఛికమా? ఖాతా స్తంభింపచేయడాన్ని ఖండిస్తూ ఎన్నికల సమయంలో ఇలాంటి చర్యలకు అనుమతించి, ఎన్నికల్లో అందరికీ సమాన అవకాశాల కల్పనకు ఎలా విఘాతం కలిగిస్తారని అడుగుతూ భారత ఎన్నికల కమిషన్‌కు లేఖ కూడా రాశాం.


ఆధిక్యత, రాజ్యాధికారాలను దుర్వినియోగపర్చడం ద్వారా శ్రామికుల హక్కుల్ని హరించేందుకు, అసమాన భారతాన్ని సృష్టించేందుకు, ప్రజల్ని మత ప్రాతిపదికన విభజించి, విషపూరిత మతతత్వ భావజాలాన్ని రుద్దడానికి నిరంకుశ, మతతత్వ మోడీ ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలను ఉపయోగిస్తున్నది. ఈ దేశ ప్రజలమైన మనం ఓటు ద్వారా రాజ్యాంగం నిర్దేశించిన భారత రిపబ్లిక్ యొక్క లౌకిక, ప్రజాస్వామిక లక్షణాన్ని రక్షించగలమా లేదా అనేది ఈ ఎన్నికల ఫలితాలు నిర్ణయిస్తాయి. కాబట్టి ఈ ఎన్నికలకు ప్రాధాన్యత ఏర్పడింది. భారత రిపబ్లిక్ లౌకిక, ప్రజాస్వామిక లక్షణాన్ని అసహన, ద్వేషపూరిత, హింస ఆధారిత నిరంకుశ, ఫాసిస్ట్ హిందూత్వ రాజ్యంగా మార్చడానికి బిజెపి చేస్తున్న ప్రయత్నానికి వ్యతిరేకంగా భారతదేశ రక్షణ కోసమే ఈ ఎన్నికలు. అవినీతిని సమర్థించేందుకే 'ఇండియా' బ్లాక్ ఐక్యంగా వుందన్న బిజెపి వైఖరిపై మీ స్పందన ఏమిటి ఇది హాస్యాస్పదమైన ఆరోపణ. 'ఇండియా' కూటమిలోని కొన్ని పార్టీల నాయకులపై సిబిఐ, ఇ.డి, ఐ.టి సంస్థలు అవినీతి కేసులు బనాయించినప్పుడు సదరు నాయకులు బిజెపిలో చేరిన వెంటనే ఆ ఆరోపణలన్నీ మాయమవుతాయి. దేశంలో అవినీతికి మూలం మోడీ నాయకత్వంలోని బిజెపి అనేది వాస్తవం. వామపక్షాలు, వాటి ఎన్నికల ఎత్తుగడలు, బిజెపి ఓటమి లక్ష్యంలో తమ వంతు పాత్రను పోషిస్తాయా? కేరళలో వామపక్షాలు, కాంగ్రెస్ మధ్య పోటీ, పశ్చిమ బెంగాల్‌లో త్రిముఖ పోటీ ఉంది. ఇవి, బిజెపిని ఓడించే లక్ష్యాన్నెలా నెరవేరుస్తాయి భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, భారత రిపబ్లిక్ లౌకిక ప్రజాస్వామిక స్వభావాన్ని కాపాడేందుకు, బిజెపిని ఓడించే లక్ష్యంతో ఇటీవల 'ఇండియా' వేదిక, ఢిల్లీ లోని రామ్ లీలా మైదానంలో భారీ ప్రదర్శన నిర్వహించింది. ఈ వేదిక లోని కొన్ని పార్టీల మధ్య వైరుధ్యాలున్నాయి. అయితే అలాంటి వైరుధ్యాలు కొత్తేమీ కాదు. ముఖ్యంగా ఇలాంటి వైరుధ్యాల కారణంగానే బిజెపి బలహీనపడి, ఎన్నికల్లో ఓటమి పాలైంది. రాజకీయాలంటే కూడికలు, తీసివేతలు మాత్రమే కాదన్న విషయం గుర్తుంచుకోవాలి. కేరళలో సిపిఎం నేతృత్వంలోని ఎల్‌డిఎఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని యుడిఎఫ్ మధ్యనే పోటీ నెలకొన్న ఫలితంగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలవడం లేదు. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత బిజెపికి మాత్రమే లబ్ధి చేకూర్చుతుంది. త్రిముఖ పోటీలోని వామపక్షాలు-కాంగ్రెస్‌ల కలయిక బిజెపి, తృణమూల్ కాంగ్రెస్‌లను ఎదుర్కొంటుంది. ఈ త్రిముఖ పోటీ, బిజెపి లాభపడకుండా అడ్డుకుంటుంది. ఢిల్లీలో, ఇతర చోట్ల ఆప్, కాంగ్రెస్‌ల మధ్య అవగాహన ఉన్నప్పటికీ పంజాబ్‌లో ఆప్, కాంగ్రెస్, వామపక్ష పార్టీలు విడిగా పోటీ చేస్తున్నాయి. ప్రతి రాష్ట్రంలోనూ బిజెపి ఓటమికి ఎన్నికల సర్దుబాట్లు జరుగుతున్నాయి. జెడి(యు), ఆర్‌ఎల్‌డి, పల్లవి పటేల్ అప్నాదళ్, ప్రకాష్ అంబేద్కర్ విబిఎల నిష్క్రమణ, ఎన్‌సిపి లోని చీలికను మీరు తిరోగమనంగా చూస్తారా? విపక్షాల కూటమి ఎంత వరకు పుంజుకుంటుంది 'ఇండియా' బ్లాక్ నాయకులంతా కలిసి (చాలా ముఖ్యం అయినప్పటికీ) వుంటేనే ఈ వేదిక ఐక్యంగా వున్నట్టు కాదు. భారతదేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్న ప్రజల మధ్య ఐక్యతే ఈ వేదిక ఐక్యతలోని ముఖ్యమైన అంశం. దీనిని ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటంలో చూశాం. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలన్న ప్రజల ఆకాంక్ష, ఎమర్జెన్సీ ప్రతిఘటనను బలోపేతం చేసి, అన్ని పార్టీల నాయకులు ఏకం అయ్యేలా ఒత్తిడి తెచ్చింది. ఆ దృష్టితో చూస్తే, 'ఇండియా' బ్లాక్ క్షేత్రస్థాయి నుంచి పుంజుకుంటుంది. "భారత్ ఐక్యంగా ఉంటుంది, 'ఇండియా' గెలిస్తుంది" అనే ప్రజాదరణ పొందిన నినాదమే దీనికి నిదర్శనం. 'ఇండియా' బ్లాక్‌కు ఒక ఉమ్మడి మ్యానిఫెస్టోను తీసుకొచ్చే అవకాశం ఉందా? అత్యంత ధనికుల పైన, సంపద పైన పన్నులు వెయ్యాలనీ, వారసత్వ పన్ను విధించాలనీ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు ఇవ్వాలనే సూచనలు మీ మ్యానిఫెస్టోలో చేశారు. ప్రభుత్వ రంగ పెట్టుబడుల ఉపసంహరణ గురించి ప్రస్తావించారు. మీ భాగస్వామ్య పార్టీలు వీటిని అంగీకరించకపోవచ్చేమో 'ఇండియా' బ్లాక్ లోని పార్టీలకు ఎవరి మ్యానిఫెస్టోలు వారికి వుండడం సహజం. ఎన్నికలు సమీపించే సమయానికి కేంద్రంలో ఏర్పడబోయే ప్రత్యామ్నాయ లౌకిక ప్రభుత్వం చేపట్టే కనీస ప్రాథమిక చర్యలతో ఒక ఉమ్మడి ఎజెండాను విడుదల చేస్తారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్, 1999లో ఎన్డీయే లేదా 2004లో యుపిఎ ప్రభుత్వాలు ఏర్పడినపుడు జరిగిన విధంగానే ఇప్పుడూ రూపొందిస్తారు. ఆ యా పార్టీలకు, కొన్ని సమస్యలపై కొన్ని వైఖరులు ఉన్నప్పటికీ 'ఇండియా' బ్లాక్ లోని పార్టీలన్నీ కలిసి ఒక అంగీకారానికి వచ్చిన కనీస ఉమ్మడి ఒప్పందం ఒకటి ఉంటుంది. ఇ.డి చర్యల్ని నిరోధించాలని, పిఎంఎల్ఎ, ఉపా చట్టాల్ని రద్దు చేయాలని మీ పార్టీ మ్యానిఫెస్టోలో పిలుపునిచ్చింది. ఈ రెండు చట్టాల్ని యుపిఎ పాలనలో మరింత కఠినతరం చేశారని మీ పార్టీ గుర్తించింది. అవినీతిని, తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు మాత్రమే ఈ చట్టాల్ని వినియోగిస్తున్నట్టు బిజెపి చెప్తున్నది. ఈ చట్టాల దుర్వినియోగం గురించి మాత్రమే 'ఇండియా' కూటమి ఆందోళన చెందుతున్నదా? లేక దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు వాటిని తొలగించాలని కోరుకుంటున్నదా మోడీ ప్రభుత్వం తెచ్చిన సవరణల ద్వారా ఈ రెండింటినీ ఆయుధాలుగా ఉపయోగించారు కాబట్టి ఇ.డి చర్యల్ని నిరోధిస్తూ, పిఎంఎల్ఎ, ఉపా చట్టాలను రద్దు చేయాలని సిపిఎం పిలుపునిచ్చింది. ఈ రెండు చట్టాలు (బెయిల్ పొందడానికి) అనాగరికమైన నిబంధనలు కలిగి ఉన్నాయి. ఇవి రెండూ కలిసి న్యాయశాస్త్ర సూత్రాన్ని, న్యాయాన్నందించే ప్రాథమిక నియమాన్ని తలకిందులు చేశాయి. ఈ నిబంధనలు అమల్లోకి వచ్చేంతవరకు, నేరం రుజువు అయ్యేంతవరకు ఒక వ్యక్తి నిర్దోషి అని మనకు న్యాయశాస్త్రం తెలియజేసింది. కాని నేడు, ఒక వ్యక్తి తాను నిర్దోషి అని రుజువు చేసుకునేంత వరకు, దోషిగానే ఉంటాడు. ఈ కారణంగానే ఎలాంటి అభియోగాలు రుజువు కాకుండానే ఎంతోమంది జైళ్ళలో మగ్గుతున్నారు. భీమా కోరేగావ్ కేసులో వలె ఛార్జిషీట్ వేయకుండానే అనేకమంది సంవత్సరాల తరబడి నిర్బంధంలో ఉంటున్నారు. అందుకే ఈ అనాగరిక చట్టాలు పోవాలి. ఇవి ప్రజాస్వామ్య విరుద్ధమైనవి, ఫాసిస్ట్ విధానాలకు అనుకూలమైనవి. అవినీతిని, తీవ్రవాదాన్ని ఎలా ఎదుర్కోవాలో చాలా విస్తృతంగా చర్చించారు. అవసరమైతే చట్టాల్ని రూపొందించవచ్చు. కానీ గత పదేళ్ళలో లోక్‌పాల్‌ను ఏర్పాటు చేయడంలో ఉద్దేశపూర్వకంగానే ఎందుకు తిరస్కరించిందో, ఎందుకు విఫలమైందో బిజెపి చెప్పాలి. దేశంలో 2024 ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరుగుతాయా? ఈ సవాల్‌ను ఎదుర్కోవడంలో ప్రతిపక్షాల వ్యూహం ఏమిటి ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలన్న దాంట్లో కీలకమైన అంశం అందరికీ సమాన అవకాశాలను కల్పించడమే. రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేయడం ద్వారా దానికి ఇప్పటికే తీవ్ర విఘాతం కలిగింది. ఇది బిజెపికి భారీ లబ్ధిని చేకూర్చింది. ఎన్నికల బాండ్లతో పాటు ఎలాంటి లెక్కలు, ఆడిట్ లేని, ఏమాత్రం పారదర్శకత లేని "పి.ఎం.కేర్స్" నిధులున్నాయి. ఇది ప్రధాని ఆధ్వర్యంలో ఒక ప్రైవేట్ నిధిగా ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిధి కింద 10 వేల కోట్ల రూపాయలున్నట్లు సమాచారం. ఆ విధంగా బిజెపి అమితమైన లబ్ధి పొందుతున్నది. ప్రధాని మోడీ అయోధ్యలోని రామమందిరాన్ని సందర్శించినప్పుడు కాంగ్రెస్ మ్యానిఫెస్టోపై చేసిన వ్యాఖ్యలను చూసినట్లయితే మత విభజనలను తీవ్రం చేసేందుకేనని తెలుస్తుంది. అయితే భారత ఎన్నికల కమిషన్ దాని గురించి ఏ మాత్రం పట్టించుకున్నట్లు లేదు. సోషల్ మీడియాపై ఆధిపత్యం కలిగి వున్న, మీడియాను తన గుప్పెట్లో ఉంచుకున్న బిజెపి బాగా లబ్ధి పొందుతున్నది. ఎన్నికల





# విశాఖ స్టీల్‌ప్లాంట్ మూసివేతకు అదానీ, మోడీ కుట్ర

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లోని కోక్ ఓవెన్ విభాగం నడవడానికి ఒక్కరోజుకు కావాల్సిన కోకింగ్ కోల్ కూడా లేకుండా ఖాళీ అయ్యింది. 40 సంవత్సరాల క్రితం స్టీల్ ప్లాంట్ ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు ఇటువంటి పరిస్థితి ఎన్నడూ లేదు. దీనికి నిరనగా ఏప్రిల్ 21న జరిగే "విశాఖ స్టీల్ గర్జన"లో కార్మికులందరూ పాల్గొనాలని, ప్రజలు మద్దతునివ్వాలని సిఐటియు కోరుతున్నది. స్టీల్‌ప్లాంట్‌లో మొట్టమొదటి విభాగం కోక్‌ఓవెన్. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కోక్ ఓవెన్ లైఫ్‌లైన్ లాంటిది. కోక్‌ఓవెన్ విభాగం తర్వాతే మిగిలిన సింటర్ ప్లాంట్, బ్లాస్ట్ ఫర్నేస్ విభాగాలు ఉంటాయి. కోక్ ఓవెన్ నడవకపోతే





విశాఖ స్టీల్‌ప్లాంట్ అంతా స్థంభించిపోతుంది. కోక్ ఓవెన్‌లో రోజుకు కనీసం 320 పుషింగ్‌లు తీయాలి. 320 పుషింగ్‌లు తీయడానికి కావాల్సిన ముడిసరుకు ఉండాలి. కోక్ ఓవెన్ నడవకపోతే బ్యాటరీలు దెబ్బతింటాయి. బ్యాటరీలు దెబ్బ తింటే రిపేర్లు చేయడానికి కనీసం 60 రోజులు పడుతుంది. ప్రస్తుతం ఉన్న ఐదు బ్యాటరీలు సక్రమంగా నడిస్తేనే విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తి సవ్యంగా సాగుతుంది. ఎన్నికల సమయాన్ని అదునుగా తీసుకుని విశాఖస్టీల్ ప్లాంట్‌ను ఎలాగైనా నడవకుండా చేయడానికి అదానీ, మోడీలు కుట్ర పన్నారు. గంగవరం పోర్టు యార్డులో 30 వేల టన్నుల కోకింగ్ కోల్ నిల్వ వున్నది. ఆస్ట్రేలియా నుండి వచ్చిన 1.5 లక్షల టన్నులు కోకింగ్ కోల్ గంగవరం పోర్టు బయట ఉంది. కానీ విశాఖ స్టీల్ ప్లాంట్‌లో మాత్రం నేడు ఒక్క టన్ను కూడా లేదు. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? గంగవరం యాజమాన్యం కావాలని గంగవరం కార్మికులతో వివాదం సృష్టించింది. గంగవరం పోర్టు ఏర్పడిన గత 16 సంవత్సరాల నుండి కార్మికులు 8 గంటలు పనిచేస్తున్నారు. కానీ కార్మికులకు కొత్త కాంట్రాక్టర్లను పెట్టి రోజుకు 12 గంటలు పని చేయించాలని యాజమాన్యం సిద్ధం చేస్తున్నది. ఇప్పటికే రైల్వే, వెయింగ్ సెక్షన్లలో అమలు చేశారు. దీనివల్ల ఇప్పుడు గంగవరం పోర్టులో పని చేసే కార్మికుల్లో మూడో వంతు మందికి ఉద్యోగాలు పోతాయి. కొత్త కాంట్రాక్టర్లు ఎవరిని వుంచుతారో, ఎవర్ని తొలగిస్తారో తెలియదు. యాజమాన్యం పోర్టులోని స్టాక్ యార్డులో పని చేసే 200 మంది ఆపరేటర్లకు నెలకు రూ. 15 వేలు మాత్రమే చెల్లిస్తున్నది. కానీ తమ అనుయాయులకు బెర్త్‌ల వద్ద ఒకే పని చేస్తున్న ఆపరేటర్లకు నెలకు లక్ష రూపాయలు పైగా చెల్లిస్తున్నది. స్థానికులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నది. సమాన పనికి సమాన వేతనం చెల్లించమని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. గంగవరం పోర్టు కార్మికుల సమస్యలను యాజమాన్యం ఐదు నిమిషాల్లో పరిష్కారం చేయగలరు. కానీ కావాలనే యాజమాన్యం కనీస చర్చలు కూడా జరపలేదు. కార్మికులు సమ్మె చేస్తున్నందువల్ల స్టీల్‌ప్లాంట్‌కు కోకింగ్ కోల్ సరఫరా చేయలేక పోతున్నామని నాటకాలాడుతున్నారు. ఇది పచ్చి మోసం. ఆంధ్ర రాష్ట్రంలోని పరిశ్రమలకు మణిహారంగా ఉన్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌కు అప్పగించాలనే కుట్రలో భాగమే. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నూటికి నూరు శాతం అమ్మాలని 40 మాసాల క్రితం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయినా ఒక్క శాతం కూడా వాటాలు అమ్మకుండా స్టీల్‌ప్లాంట్ పోరాట కమిటి అడ్డుపడింది. అందుకని కొత్త ఎత్తుగడతో స్టీల్‌ప్లాంట్‌ను దెబ్బ కొట్టడానికి కేంద్ర ప్రభుత్వం, అదానీ, మోడీ కలసి ఎన్నికల సమయాన్ని ఎంచుకున్నారు. ఈ సమయంలో నాయకులంతా ఎన్నికల్లో బిజీగా ఉంటారు. అదే సమయంలో ప్రభుత్వాలు జోక్యం చేసుకోకుండా అదానీ ఆపుతున్నారు. ఇంత వరకు ఈ తీవ్రమైన సమస్యపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు జోక్యం చేసుకోలేదు? విశాఖ స్టీల్‌లో బయోమెట్రిక్ పద్ధతిని అమలు చేయాలని గత నెల రోజుల నుండి ప్రతిరోజూ ఢిల్లీ నుంచి స్టీల్ శాఖ కింది స్థాయి అధికారుల వరకు డాష్ బోర్డులో ఒత్తిడి చేశారు. కానీ ఎంతో ముఖ్యమైన ముడిసరుకు సమస్యను ఎందుకు పట్టించుకోలేదు? కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా మోడీకి అతి సన్నిహితంగా ఉండే అదానీతో మాట్లాడి గంగవరం పోర్టు కార్మిక సమస్యను పరిష్కరించవచ్చు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఇనుప ఖనిజం, కోకింగ్ కోల్, కోల్, సున్నపు రాయితో సహా వివిధ ఖనిజాలను కనీసం నెల రోజుల ముందే స్టాక్ ఉంటుంది. స్టాక్ యార్డులు ఆ విధంగా డిజైన్ చేయబడ్డాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ మూడు నెలల ముందే డబ్బులు చెల్లించి కోకింగ్ కోల్ దిగుమతి చేసుకుంటారు. ఆస్ట్రేలియాలోని కంపెనీలకు ముందే డబ్బులు చెల్లించి 40 రోజుల షిప్ ప్రయాణంతో గంగవరం పోర్టుకు 5 రోజుల క్రితమే కోకింగ్ కోల్ వచ్చింది. స్టీల్‌ప్లాంట్ గంగవరం పోర్టు వద్ద గోడ మాత్రమే అడ్డం. అయినా గోడ ఇవతల ఉన్న స్టీల్‌ప్లాంట్‌కు రాకుండా అదానీ కంపెనీ అడ్డుపడుతున్నది. కావాలనే గంగవరం పోర్టులో సమస్య సృష్టించి కార్మికులను రోడ్డు పైకి నెట్టింది. కార్మికులు సమ్మెలో ఉన్నందు వల్ల కోకింగ్ కోల్ సరఫరా చేయలేకపోతున్నామని గంగవరం పోర్టు యాజమాన్యం జిల్లా అధికారుల వద్ద అబద్దాలు ఆడుతున్నారు. దేశంలోనే భారీ పరిశ్రమల రక్షణ కోసం జరిగిన పోరాటాల్లో విశాఖ స్టీల్ పోరాటం అత్యున్నతమైంది. ఈ పోరాటంలో బి.జె.పి. మినహా అన్ని రాజకీయ పార్టీలను ఒకే వేదిక పైకి తెచ్చారు. బియంఎస్‌తో సహా అఖిల భారత ట్రేడ్ యూనియన్ నాయకులంతా వచ్చి విశాఖ స్టీల్ పోరాటానికి మద్దతునిచ్చారు. దేశంలోనే 550 రైతు సంఘాలతో ఏర్పడిన కిసాన్ సంయుక్త మోర్చా ఆలిండియా నాయకులు రాకేష్ తికాయత్, అశోక్ ధావలే, వడ్డే శోభనాద్రీశ్వర రావుతో సహా పాల్గొని విశాఖ బీచ్‌లో భారీ సభ నిర్వహించారు. విశాఖ స్టీల్ కార్మికులు జరిపిన మూడు సమ్మెలకు మద్దతుగా రాష్ట్ర వ్యాపితంగా రాస్తారోకోలు, బంద్‌లు జరిగాయి. 10 వేల మందితో 10 కి.మీ మానవహారం ఈ పోరాటంలో ఒక మైలురాయి. రాష్ట్ర వ్యాపితంగా అనేక సంస్థల నాయకులు, మహిళలు, విద్యార్థి, యువజనులతో సహా అన్ని రంగాల ప్రజలు ఈ ఉద్యమంలో మమేకమయ్యారు. ఇది ప్రజల ఉద్యమం. అందుకే బి.జె.పి. నాయకత్వం ఈ ప్రజా ఉద్యమాన్ని జీర్ణించుకోలేకపోతున్నది. నేడు దొడ్డి దారిలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను మూయించాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. దీనికి నిరసనగా ఏప్రిల్ 21న జరిగే 'విశాఖ స్టీల్ గర్జన'కు ప్రజలు మద్దతునివ్వాలని కోరుతున్నాము.

## 'ధోని చాలా ఆకలితో ఉన్నాడు.. ఆపడం ఎవరి తరం కాదు'



ఐపీఎల్-2024లో చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజం ఎంఎస్ ధోని మరోసారి మెరుపులు మెరిపించాడు. ఈ మెగా లీగ్‌లో భాగంగా శుక్రవారం ఏక్నా స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో ధోని క్విక్ ఫైర్ ఇన్నింగ్స్ ఆడాడు. ఆఖరిలో క్రీజులోకి వచ్చిన ధోని బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడ్డాడు. కేవలం 9 బంతుల్లో మూడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 28 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ ఏడాది సీజన్‌లో ఇప్పటివరకు 5 సార్లు బ్యాటింగ్‌కు వచ్చిన ధోని.. అన్ని మ్యాచ్‌ల్లోనూ నాటౌట్‌గా నిలవడం గమనార్హం. ఈ క్రమంలో ధోనిపై ఆసీస్ మాజీ క్రికెటర్ టామ్ మూడీ ప్రశంసల వర్షం కురిపించాడు. 42 ఏళ్ల వయస్సులోనూ ధోని సూపర్ ఫిట్‌నెస్‌తో ఉన్నడాని మూడీ కొనియాడాడు. 42 ఏళ్ల వయస్సులోనూ ధోని చాలా ఫిట్‌గా ఉన్నాడు. అతడు చాలా ఫోకస్‌గా, ఇంకా ఏదైనా సాధించాలనే తపనతో ఉన్నాడు. అతడిని ఆపడం తరం కాదు. ధోనిలో మరో విషయం మనం మెచ్చుకోక తప్పదు. ఐపీఎల్‌కు ముందు అతడు ఎటువంటి క్రికెట్ ఆడటం లేదు. అటువంటిది నేరుగా వచ్చి ఈ మెగా టోర్నీలో ధోని అదరగొడుతున్నాడు. ఇది అందరికి సాధ్యం కాదు. అది ధోని ఒక్కడికే సాధ్యమని ఈఎస్పీన్ క్రిక్ ఈన్‌ఫోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మూడీ పేర్కొన్నాడు. కాగా ఈ మ్యాచ్‌లో సీఎస్‌కేపై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

## బౌలర్లు భయపడ్డారు.. ధోని వల్లే ఇదంతా



తమ ప్రణాళికలను పక్కాగా అమలు చేయడం వల్లే చెన్నై సూపర్ కింగ్స్‌పై విజయం సాధ్యమైందని లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కేఎల్ రాహుల్ అన్నాడు. బౌలర్లు అద్భుతంగా రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారని కొనియాడాడు. నిజానికి మహేంద్ర సింగ్ ధోని కారణంగానే సీఎస్‌కే అదనంగా 15- 20 పరుగులు రాబట్టిందన్న రాహుల్.. ఏదేమైనా గెలుపుతో మ్యాచ్ ముగించడం సంతోషంగా ఉందన్నాడు. ఐపీఎల్-2024లో భాగంగా లక్నో తమ సొంతమైదానంలో సీఎస్‌కేతో తలపడింది. అయితే, ధోని క్రేజ్ కారణంగా ఈ హెూంగ్రౌండ్‌లోనూ లక్నోకు మద్దతు లభించలేదు. స్టేడియం మొత్తం ధోని పేరుతో మారుమ్రోగిపోయింది. ముఖ్యంగా అతడు బ్యాటింగ్ చేయడానికి మైదానంలో అడుగుపెట్టగానే స్టేడియమంతా దద్దరిల్లిపోయింది. సీఎస్‌కే ఇన్నింగ్స్ పందొమ్మిదో ఓవర్లో మొహ్సిన్ ఖాన్ బౌలింగ్‌లో ఫోర్, సిక్సర్ బాదిన ధోని.. ఆ మరుసటి ఓవర్లో యశ్ ఠాకూర్ బౌలింగ్‌లో సిక్స్, ఫోర్, ఫోర్‌తో దుమ్ములేపాడు. ఫలితంగా ఆఖరి రెండు ఓవర్లలో సీఎస్‌కే ఖాతాలో 15, 19 పరుగులు చేరాయి. అయితే.. ఆఖరికి ఈ మ్యాచ్‌లో లక్నోనే పైచేయి సాధించింది. సీఎస్‌కే విధించిన 177 పరుగుల లక్ష్యాన్ని 19వ ఓవర్లోనే ఛేదించింది లక్నో. ఈ నేపథ్యంలో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, కెప్టెన్ కేఎల్ రాహుల్ మాట్లాడుతూ.. "మేము సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకున్నాం. పిచ్ స్వభావానికి తగ్గట్లుగా బౌలర్లను బరిలోకి దింపాను. నిజంగా మా బౌలర్లు అద్భుతంగా ఆడారు. ప్రణాళికలను పక్కాగా అమలు చేశారు. అయితే, ధోని క్రీజులోకి రాగానే మా బౌలర్లపై ఒత్తిడి పెరిగింది. తన రాకతోనే ప్రత్యర్థి బౌలర్లను వణికించడం ధోని క్రేజ్‌కు నిదర్శనం. మరోవైపు.. ప్రేక్షకులు సైతం ధోని నామస్మరణతో హెూరెత్తించడంతో మా యువ బౌలర్లు మరింత ఒత్తిడికి లోనయ్యారు. అందుకే సీఎస్‌కేకు 15- 20 అదనపు పరుగులు వచ్చాయి. ఇక లక్ష్య ఛేదనలో క్వింటన్ బాగా బ్యాటింగ్ చేశాడు. నేను కూడా పరిస్థితికి తగినట్లు ఆడాను. ఇక ఇక్కడే ఇలా ఉంటే.. చెన్నైలో మా పరిస్థితి ఎలా ఉంటుందో తెలుసు. అక్కడి ప్రేక్షకులనుంచి మాకు ఇలాంటి మద్దతు దొరుకుతుందనుకోవడం లేదు. అందుకే.. మా బౌలర్లకు ఇప్పటికే ఈ విషయం గురించి క్లారిటీ ఇచ్చాను. చెపాక్‌లో ఇంతకంటే ఎక్కువగా అభిమానులు పోటెత్తుతారు కాబట్టి ఒత్తిడికి లోనుకావద్దని ముందుగానే చెప్పాను. మాది యువ జట్టు చెన్నైలో ఆడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం" అని రాహుల్ చెప్పుకొచ్చాడు. కాగా లక్నో తమ తదుపరి మ్యాచ్‌లో చెన్నై వేదికగా సీఎస్‌కేతో తలపడనుంది.

## ధోని మాస్ ఎంట్రీ... ఇక చెవులు వినిపించవట..
# లక్నో స్టార్ భార్య పోస్ట్ వైరల్



ఐపీఎల్-2024... లక్నో వేదికగా... లక్నో సూపర్ జెయింట్స్- చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్.. సాధారణంగా ఏ జట్టుకైనా సొంత మైదానంలో ప్రేక్షకుల నుంచి మద్దతు లభిస్తుంది. కానీ శుక్రవారం నాటి మ్యాచ్‌లో మాత్రం లక్నో స్టేడియంలో మెజారిటీ ప్రేక్షకులు సీఎస్‌కే స్టార్ మహేంద్ర సింగ్ ధోనికి సపోర్టుగా సీఎస్‌కే జెర్సీలు ధరించి.. తలా పట్ల అభిమానం చాటుకున్నారు. ఆ దృశ్యాలు చూసిన వారు ఎవరైనా.. మ్యాచ్ చెన్నైలోని చెపాక్‌లో జరుగుతుందేమోనని సందేహపడతారనడంలో అతిశయోక్తి లేదు.

### చెవులు చిల్లులు పడేలా హెూరెత్తిన స్టేడియం

ఇక ఇలా అభిమానులు పోటెత్తినచోట ధోనికి బ్యాటింగ్ చేసే అవకాశం వస్తే.. ఇంకేమైనా ఉందా?!.. చెవులు చిల్లులు పటడం ఖాయం. అలాంటిది ధోని క్రీజులోకి రావడమే కాదు 9 బంతుల్లోనే ఏకంగా 28 పరుగులు రాబట్టాడు. మూడు ఫోర్లు, రెండు సిక్సర్లతో ధనాధన్ దంచికొట్టాడు. ఫలితంగా మైదానమంతా ధోని నామస్మరణతో హెూరెత్తిపోయింది. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ లక్నో సూపర్ జెయింట్స్ ఓపెనర్, సౌతాఫ్రికా స్టార్ క్వింటన్ డికాక్ భార్య సాషా ఇన్‌స్టాలో షేర్ చేసిన పోస్టు నెట్టింట వైరల్‌గా మారింది.

### ఇక చెవులు వినిపించవట!

ధోని బ్యాటింగ్ చేసేందుకు వచ్చినపుడు... "ధ్వని తీవ్రత 95 డెసిబల్స్‌ను తాకింది.. చుట్టూ భారీ శబ్దాలతో కూడిన వాతావరణం.. ఒక్క పది నిమిషాల పాటు ఇది ఇలాగే కొనసాగితే.. తాత్కాలిక వినికిడి లోపం రావడం ఖాయం" అంటూ తన స్మార్ట్ వాచ్ చూపించిన సందేశాన్ని సాషా పోస్ట్ చేసింది. ఇందుకు తలకొట్టుకుంటున్నట్లుగా ఉన్న ఎమోజీ జత చేసింది. ఇది చూసిన ధోని ఫ్యాన్స్.. "తలా అంటే ఓ ఎమోషన్.. అది కేవలం అతడి అభిమానులకు మాత్రమే అర్థమవుతుంది.. అందుకే ఆ హెూరు.. ఏదేమైనా మా ధోని లెవల్ వేరే" అంటూ కామెంట్లు చేస్తున్నారు. కాగా ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో కెప్టెన్ కేఎల్ రాహుల్ అద్భుత అర్ధ శతకం(53 బంతుల్లో 82)తో లక్నోను గెలిపించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. ఇక ఈ మ్యాచ్‌లో లక్నో ఓపెనర్ క్వింటన్ డికాక్ 43 బంతులు ఎదుర్కొని 54 పరుగులు చేశాడు.

## వారెవ్వా జడేజా.. క్రికెట్ చరిత్రలోనే సంచలన క్యాచ్! వీడియో వైరల్




ఐపీఎల్-2024లో భాగంగా ఏక్నా స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో చెన్నై స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా స్టన్నింగ్ క్యాచ్‌ను అందుకున్నాడు. జడ్డూ అద్భుతమైన క్యాచ్‌తో లక్నో కెప్టెన్ కేఎల్ రాహుల్‌ను పెవిలియన్‌కు పంపాడు. లక్నో ఇన్నింగ్స్ 17వ ఓవర్ వేసిన మతీషా పతిరానా బౌలింగ్‌లో తొలి బంతిని రాహుల్ పాయింట్ దిశగా కట్ షాట్ ఆడాడు. షాట్ సరిగ్గా కనక్ట్ అయినప్పటికి పాయింట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న జడేజా.. ఎడమవైపున్‌కు జంప్ చేస్తూ సింగిల్ హ్యాండ్‌తో స్టన్నింగ్ క్యాచ్‌ను అందుకున్నాడు. ఇది చూసిన రాహుల్‌తో పాటు స్టేడియంలో ఉన్న ప్రేక్షకులు మొత్తం ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. వారెవ్వా జడ్డూ సూపర్ మ్యాన్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. కాగా ఈ మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో సీఎస్‌కే ఘోర పరాజయాన్ని చవిచూసింది. తొలుత బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే.. జడేజా(57), ధోని(28 నాటౌట్) రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. అనంతరం 177 పరుగుల లక్ష్యాన్ని లక్నో 19 ఓవర్లలో కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి చేధించింది. లక్నో బ్యాటర్లలో కెప్టెన్ కేఎల్ రాహుల్(53 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్ ఆడగా.. డికాక్(54) హాఫ్ సెంచరీతో రాణించాడు. సీఎస్‌కే బౌలర్లలో ముస్తఫిజుర్ రెహ్మాన్, పతిరానా తలా వికెట్ సాధించారు.

# 'సూపర్' పోరులో జెయింట్స్ పైచేయి

### సొంతగడ్డపై లక్నో విజయం
### 8 వికెట్లతో ఓడిన చెన్నై
### రాణించిన రాహుల్, డికాక్
### ఐపీఎల్ సీజన్‌లో వరుసగా రెండు ఓటముల తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ కోలుకుంది.



కట్టుదిట్టమైన బౌలింగ్‌తో చెన్నై సూపర్ కింగ్స్‌ను నిలువరించిన లక్నో ఆ తర్వాత ఎలాంటి తడబాటు లేకుండా లక్ష్యం చేరింది. ఛేదనలో కేఎల్ రాహుల్, డికాక్ కీలక పాత్ర పోషించగా... రెండు వరుస విజయాల తర్వాత చెన్నై తలవంచింది.

లక్నో: సొంతగడ్డపై సమష్టి ప్రదర్శనతో లక్నో కీలక విజయాన్ని అందుకుంది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో లక్నో 8 వికెట్ల తేడాతో ఐదుసార్లు చాంపియన్ చెన్నైపై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన చెన్నై 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. రవీంద్ర జడేజా (40 బంతుల్లో 57 నాటౌట్‌బీ 5 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీ చేయగా... రహానే (24 బంతుల్లో 36బీ 5 ఫోర్లు, 1 సిక్స్), మొయిన్ అలీ (20 బంతుల్లో 30బీ 3 సిక్స్‌లు), ధోని (9 బంతుల్లో 28 నాటౌట్‌బీ 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. అనంతరం లక్నో 19 ఓవర్లలో 2 వికెట్లకు 180 పరుగులు సాధించి గెలిచింది. కెప్టెన్ కేఎల్ రాహుల్ (53 బంతుల్లో 82బీ 9 ఫోర్లు, 3 సిక్స్‌లు), క్వింటన్ డికాక్ (43 బంతుల్లో 54బీ 5 ఫోర్లు, 1 సిక్స్) తొలి వికెట్‌కు 90 బంతుల్లోనే 134 పరుగులు జోడించి విజయాన్ని సులువు చేశారు.

### ధోని మెరుపులు...

ఓపెనర్ రచిన్ రవీంద్ర (0) టోర్నీలో తన వరుస వైఫల్యాలను కొనసాగించగా... మరో ఎండ్‌లో రహానే కొన్ని చక్కటి షాట్లు ఆడాడు. పవర్‌ప్లే ముగిసేసరికి చెన్నై 51 పరుగులు చేసింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (17) ప్రభావం చూపలేకపోగా, నాలుగో స్థానంలో వచ్చిన జడేజా పరిస్థితిని చక్కదిద్దాడు. అయితే రహానేతో పాటు ఫామ్‌లో ఉన్న శివమ్ దూబె (3), సమీర్ రిజ్వీ (1)లను తక్కువ వ్యవధిలో అవుట్ చేసి లక్నో ఆధిక్యం ప్రదర్శించింది. ఈ సమయంలో కట్టుదిట్టమైన బౌలింగ్ కారణంగా చెన్నై బ్యాటర్లు పరుగులు చేయడంలో ఇబ్బంది పడ్డారు. ఒకదశలో వరుసగా 34 బంతుల పాటు బౌండరీనే రాలేదు! 16 ఓవర్లు ముగిసేసరికి స్కోరు 113/5. అయితే చివరి 4 ఓవర్లలో సూపర్ కింగ్స్ చెలరేగి 63 పరుగులు రాబట్టింది. మొహసిన్ ఓవర్లో సిక్సర్‌తో 34 బంతుల్లో జడేజా అర్ధ సెంచరీ పూర్తి చేసుకోగా... బిష్ణోయ్ వేసిన తర్వాతి ఓవర్లో అలీ వరుసగా 6, 6, 6 బాదడం విశేషం. అనంతరం 19వ ఓవర్లో 4, 6 కొట్టిన ధోని... ఆఖరి ఓవర్లో మరో 2 ఫోర్లు, సిక్స్‌తో చెలరేగాడు. ఏడో వికెట్‌కు ధోని, జడేజా 13 బంతుల్లో 35 పరుగులు జోడించారు.



### శతక భాగస్వామ్యం...

ఛేదనను రాహుల్, డికాక్ ఘనంగా ఆరంభించారు. వీరిద్దరిని ఇబ్బంది పెట్టడంలో చెన్నై బౌలర్లంతా విఫలమయ్యారు. ఇద్దరూ ధాటిగా ఆడటంతో పవర్‌ప్లేలో 54 పరుగులు రాగా... 10.5 ఓవర్లు ముగిసేసరికి స్కోరు 9 ఫోర్లు, 4 సిక్సర్లతో 100 పరుగులు దాటింది. 31 పరుగుల స్కోరు వద్ద డికాక్ ఇచ్చిన క్యాచ్‌ను పతిరణ వదిలేయగా, 31 బంతుల్లో రాహుల్ అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత 41 బంతుల్లో డికాక్ కూడా హాఫ్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. విజయానికి చేరువైన దశలో తక్కువ వ్యవధిలో వీరిద్దరు అవుటైనా... లక్ష్యం చేరేందుకు లక్నోకు ఇబ్బంది ఎదురు కాలేదు.

### స్కోరు వివరాలు

చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్: రహానే (బి) కృనాల్ 36బీ రచిన్ (బి) మొహసిన్ 0బీ రుతురాజ్ (సి) రాహుల్ (బి) యశ్ 17బీ జడేజా (నాటౌట్) 57బీ దూబె (సి) రాహుల్ (బి) స్టొయినిస్ 3బీ రిజ్వీ (స్టంప్డ్) రాహుల్ (బి) కృనాల్ 1బీ అలీ (సి) బదోని (బి) బిష్ణోయ్ 30బీ ధోని (నాటౌట్) 28బీ ఎక్స్‌ట్రాలు 4బీ మొత్తం (20 ఓవర్లలో 6 వికెట్లకు 176. వికెట్ల పతనం: 1-4, 2-33, 3-68, 4-87, 5-90, 6-141. బౌలింగ్: హెన్రీ 3-0-26-0, మొహసిన్ 4-0-37-1, యశ్ ఠాకూర్ 4-0-45-1, కృనాల్ పాండ్యా 3-0-16-2, రవి బిష్ణోయ్ 4-0-44-1, స్టొయినిస్ 2-0-7-1.

లక్నో సూపర్ జెయింట్స్ ఇన్నింగ్స్: డికాక్ (సి) ధోని (బి) ముస్తఫిజుర్ 54బీ రాహుల్ (సి) జడేజా (బి) పతిరణ 82బీ పూరన్ (నాటౌట్) 23బీ స్టొయినిస్ (నాటౌట్) 8బీ ఎక్స్‌ట్రాలు 13బీ మొత్తం (19 ఓవర్లలో 2 వికెట్లకు) 180. వికెట్ల పతనం: 1-134, 2-161. బౌలింగ్: దీపక్ చహర్ 3-0-26-0, తుషార్ 4-0-42-0, ముస్తఫిజుర్ 4-0-43-1, జడేజా 3-0-32-0, పతిరణ 4-0-29-1, అలీ 1-0-5-0.

## ఆర్సీబీ తుది జట్టు (అంచనా)



ఐపీఎల్-2024 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా రేపు కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది. ఈ సీజన్‌లో ఇరు జట్లు ఇప్పటికే ఓ మ్యాచ్‌లో తలపడ్డాయి. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ ఏడు వికెట్ల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. ఇప్పుడు ఈ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలని కసితో రగిలిపోతుంది. అయితే ఆర్సీబీ ఈ సీజన్‌లో అంచనాలను అందుకోలేకపోతుంది. ప్రతి ఏటా తరహాలోనే ఈ సీజన్‌లోనూ 'ఈ సాలా కప్ నమదే' అంటూ ఉత్సాహంతో బరిలోకి దిగి మరోసారి చతికలపడింది. ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో కేవలం ఒక్క విజయమే సాధించి అట్టర్ ఫ్లాప్ అయ్యింది. పాయింట్ల పట్టికలో అట్టడుగన నిలిచింది. అయితే టెక్నికల్‌గా ఆర్సీబీ ఇంకా ప్లేఆఫ్స్ పోటీలో ఉంది. ఈ సీజన్ రెండో అర్ధభాగంలో చెలరేగితే నాకౌట్ దశకు చేరే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేకేఆర్‌పై విజయం సాధించి సెకండ్ పార్ట్‌ను ఘనంగా ఆరంభించాలని బెంగళూరు ఉవ్విళ్లూరుతోంది. ప్రత్యేక వ్యూహాలతో కోల్‌కతాను ఓడించాలని ప్రణాళికలు రచిస్తోంది. బౌలర్ల కంటే బ్యాటర్ల బలాన్ని నమ్ముకుని మైదానంలో అడుగుపెట్టాలని ఆలోచిస్తోంది. ఈ క్రమంలో మరోసారి తుదిజట్టులో మార్పులు చేయాలని భావిస్తోంది. మానసిక అలసట, ఫామ్ లేమి కారణంగా విరామం తీసుకున్న మాక్స్‌వెల్‌ను తిరిగి జట్టులోకి తీసుకురావాలని చూస్తోంది. మాక్సీ సిద్ధంగా లేకపోతే కామెరూన్ గ్రీన్‌ను ఎంపిక చేయాలనుకుంటుంది. విల్ జాక్స్, టోప్లేలలో ఒకరిపై వేటు వేయాలని భావిస్తోంది. ఇటీవల కేకేఆర్‌తో జరిగిన మ్యాచ్‌లో గ్రీన్, మాక్సీ కాస్త ఫర్వాలేదనిపించే ప్రదర్శన చేశారు. దీంతో వారిద్దరిని జట్టులోకి తీసుకురావాలనే ఆలోచనతోనూ ఆర్సీబీ ఉంది. కాగా, ఐపీఎల్‌లో ఇప్పటివరకు ఆర్సీబీ, కేకేఆర్ 33 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. 19 మ్యాచ్‌ల్లో కోల్‌కతా, 14 పోరుల్లో బెంగళూరు నెగ్గింది.

### ఆర్సీబీ తుది జట్టు (అంచనా)

డుప్లెసిస్ (కెప్టెన్), విరాట్ కోహ్లి, విల్ జాక్స్/కామెరూన్ గ్రీన్, రజత్ పటిదార్, దినేశ్ కార్తీక్, సౌరవ్ చౌహన్, మహిపాల్ లోమ్రర్, లాకీ ఫెర్గూసన్, విజయ్ కుమార్ వైశాక్, మహ్మద్ సిరాజ్, టోప్లే ఆర్సీబీ జట్టు: డుప్లెసిస్, కోహ్లి, గ్రీన్ ,రజత్ పటిదార్, మాక్స్ వెల్, అనుజ్ రావత్, దినేశ్ కార్తీక్, అల్జారీ జోసెఫ్, మయాంక్ దాగర్, మహమ్మద్ సిరాజ్, యష్ దయాల్, మహిపాల్ లోమ్రర్, సుయాష్ ప్రభుదేసాయి, కర్ణ్ శర్ , విజయ్ కుమార్ వైశాక్, స్వప్నిల్ సింగ్, లాకీ ఫెర్గూసన్, విల్ జాక్స్, మనోజ్ భాండగే, ఆకాశ్ దీప్, సౌరవ్ చౌహాన్, రాజన్ కుమార్ , హిమాన్షు శర్మ, టోప్లే, టామ్ కరన్.

## టీ20 ప్రపంచకప్ జట్టును ప్రకటించేది ఎప్పుడంటే.. ఛాన్స్ దక్కేదెవరికో..



ఈ ఏడాది ఐసీసీ టీ20 వరల్డ్ కప్ జరుగనున్నది. ప్రస్తుతం కొనసాగుతున్న ఐపీఎల్-2024 తర్వాత భారత్ జట్టు మెగా ఈవెంట్‌లో పాల్గొనున్నది. అయితే, జూన్ 2 నుంచి మొదలవనున్నది. అయితే, టోర్నీకి సంబంధించి మే 1న ఆటగాళ్ల జాబితాను పంపాల్సి ఉంది. భారత జట్టు ఎంపికపై ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. టీమ్ సెలక్షన్ కోసం కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మధ్య సమావేశం జరిగినట్లు సమాచారం. టీ20 ప్రపంచకప్‌కు సంబంధించిన పేర్లను చర్చించినట్లు పలు నివేదికలు తెలిపాయి. అయితే, ఈ ఊహాగానాలను కెప్టెన్ రోహిత్ శర్మ కొట్టిపడేశాడు. తాజాగా మరో వార్త బయటకు వచ్చింది. టీ20 ప్రపంచకప్ జట్టు కోసం రోహిత్ శర్మ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగర్కర్‌తో ఈ నెల 27న సమావేశమయ్యే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఆ తర్వాత సెలెక్టర్లు తర్వాత జట్టును ప్రకటిస్తారని తెలుస్తున్నది.

### ఢిల్లీకి రోహిత్ శర్మ

ఐసీసీకి మే ఒకటి వరకు 15 మంది ఆటగాళ్ల జాబితాను ఎంపిక చేసేందుకు అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఢిల్లీలో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. 27న భేటీ జరుగకపోతే మరుసటి రోజునే ఢిల్లీలో సమావేశమయ్యే అవకాశాలున్నాయని సమాచారం. ముంబయి ఇండియన్స్ 27న ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ ఆడాల్సింది. ప్రస్తుతం సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగర్కార్ విదేశాలకు వెళ్లాడు. 27న జరిగే భేటీ కోసం నేరుగా ఢిల్లీకి చేరుకుంటాడని సమాచారం. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా, రిషబ్ పంత్, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్ ఎంపిక దాదాపు ఖాయమని తెలుస్తున్నది. అదే సమయంలో రోహిత్‌కి ఓపెనింగ్ పార్ట్‌నర్ ఎవరికి ఛాన్స్ ఎవరనేది సందేహాస్పదంగా మారింది. యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌లో ఎవరికి అవకాశం దక్కుతుందో వేచి చూడాల్సిందే.

### రోహిత్‌తో ఇన్నింగ్స్‌ను ప్రారంభించేది ఎవరు?

ప్రస్తుతం ఐపీఎల్‌లో యశస్వీ జైస్వాల్ ఫామ్ లేమితో సతమతమవుతున్నాడు. అదే సమయంలో శుభ్‌మన్ గిల్ ప్రదర్శన చెప్పుకోవాల్సినంతగా ఏమీ లేదు. ఇలాంటి పరిస్థితుల్లో విరాట్, రోహిత్ ఓపెనింగ్స్ చేస్తే ఎలా ఉంటుందనే చర్చ సైతం జోరుగా సాగుతోంది. అదే సమయంలో శుభ్‌మన్-యశస్విలలో ఒకరు బ్యాకప్ ఓపెనర్‌గా తీసుకునే అవకాశం ఉన్నది. ఈ పరిస్థితుల్లో నాలుగో స్థానంలో కేఎల్ రాహుల్, శివమ్ దూబే, రింకూ సింగ్ ఎవరో ఒకరికి అవకాశం లభించే ఛాన్స్ ఉంది. సూర్యకుమార్ మూడో స్థానంలో ఆడటం దాదాపు ఖాయమైనట్లు తెలుస్తున్నది. అదే సమయంలో రిషబ్ పంత్ ఐదు స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే ఛాన్స్ ఉంది. హార్దిక్ పాండ్యా ఫామ్ సైతం సెలక్టర్లను ఇబ్బందులకు గురి చేస్తోంది. ఈ ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటి వరకు పాండ్యా తన ప్రదర్శనతో ఆకట్టుకోలేకపోయాడు. ఆరో స్థానంలో పవర్ హిట్టర్‌కు.. ఏడో స్థానంలో జడేలా, హార్దిక్ ఎనిమిదో స్థానంలో తీసుకోవచ్చని.. మిగతా మూడు స్థానాల్లో బూమ్రాతో పాటు అవేశ్ ఖాన్, సిరాజ్, అర్షదీప్ సింగ్ పోటీపడుతున్నారు.

## ఢిల్లీ కోటలో తొలి మ్యాచ్..
## హైదరాబాద్ దూకుడు కొనసాగేనా



దూకుడే ఆయుధంగా దుమ్ము రేపుతోంది హైదరాబాద్. ప్రత్యర్థి ఎవరన్నది లెక్క చేయకుండా 'భారీ' స్కోర్ల రికార్డులను తిరగరాస్తూ చెలరేగుతోంది. మరోవైపు వరుసగా రెండు విజయాలు సాధించి హ్యాట్రిక్‌పై కన్నేసిన ఢిల్లీ.. ఇరు జట్ల మధ్య పోరుకు వేదికగా అరుణ్‌జైట్లీ స్టేడియం నిలిచింది. ఐపీఎల్ 17వ సీజన్‌లో ఇక్కడ తొలి మ్యాచ్ కావడం విశేషం.

### ఇక్కడ నలుగురు - అక్కడ నలుగురు

హైదరాబాద్ జట్టు విజయాల్లో ప్రధానంగా నలుగురు బ్యాటర్లు కీలక పాత్ర పోషించారు. ఓపెనర్లు ట్రావిస్ హెడ్ - అభిషేక్ శర్మ ఫటాఫట్ శుభారంభం అందిస్తుంటే.. హెన్రిచ్ క్లాసెన్ - నితీశ్ రెడ్డి మిగతా పని పూర్తి చేసేస్తున్నారు. గత మ్యాచ్‌లో వేగవంతమైన సెంచరీ సాధించిన ట్రావిస్ హెడ్‌ను అడ్డుకోవడం ఢిల్లీ బౌలర్లకు సవాలే. ప్రతీ మ్యాచ్‌లోనూ అభిషేక్ శర్మ తక్కువ బంతుల్లోనే భారీగా పరుగులు రాబట్టేస్తున్నాడు. ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు సాధిస్తున్న టాప్-15 జాబితాలో క్లాసెన్ 8వ స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం ఆరు మ్యాచుల్లో 253 పరుగులు సాధించాడు. హెడ్ కూడా (235) దూసుకొస్తున్నాడు. అలాగని మార్క్రమ్, అబ్దుల్ సమద్ ఆటను తక్కువ చేయడానికి లేదు. గత మ్యాచ్‌లో సమద్ కూడా రెచ్చిపోయాడు. ఢిల్లీ బౌలింగ్ విభాగం నలుగురిపై నడుస్తోంది. పేసర్లు ఖలీల్ అహ్మద్, ముకేశ్‌కుమార్, ఇషాంత్‌శర్మతోపాటు స్పిన్నర్ కుల్‌దీప్‌పైనే ఎక్కువగా ఆధారపడుతోంది. అక్షర్ పటేల్ పెద్దగా ఆకట్టుకోవడం లేదు. ఖలీల్ ఆ జట్టులో టాప్ వికెట్ టేకర్. ఏడు మ్యాచుల్లో 10 వికెట్లు పడగొట్టాడు. గత మ్యాచ్‌లో గుజరాత్‌ను 89 పరుగులకే ఆలౌట్ చేసిన ఉత్సాహంలో ఢిల్లీ ఉంది. విదేశీ ప్లేయర్ ట్రిస్టన్ స్టబ్స్ కూడా బంతితో మెరిపించడం గమనార్హం.

### ఆ ఇద్దరినీ అడ్డుకొంటే చాలు..

ఢిల్లీ జట్టులో బ్యాటింగ్ విభాగం గొప్పగా ఏమీ లేదు. ఎక్కువగా కెప్టెన్ రిషభ్ పంత్‌తోపాటు కొత్త ఆటగాడు జేక్ ఫ్రేజర్‌పై ఆధారపడుతోంది. స్టబ్స్, పృథ్వీ షా అడపాదడపా ఆడుతున్నా.. నిలకడ లేదు. కుర్రాళ్లు అభిషేక్ పోరెల్, సుమిత్ కుమార్ ప్రభావం చూపించడం లేదు. డేవిడ్ వార్నర్ ఆడేది అనుమానమే. అతడు లేకుండా బరిలోకి దిగే ఢిల్లీ.. బలమైన బౌలింగ్ ఉన్న హైదరాబాద్‌ను అడ్డుకొని మెరుగైన స్కోరు చేయడం సాహసమే అని చెప్పాలి. సీనియర్ పేసర్ భువనేశ్వర్‌కుమార్ పవర్‌ప్లేలో వికెట్లు తీయగల స్పెషలిస్ట్. కెప్టెన్ పాట్ కమిన్స్ తన పాత్రకు న్యాయం చేయడంలో ఇప్పటికే సక్సెస్ అయ్యాడు. ఆరు మ్యాచుల్లో 9 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ రేసులో కొనసాగుతున్నాడు. బౌలింగ్‌కు అనుకూలంగా ఉండే ఢిల్లీ పిచ్‌పై వీరి ప్రదర్శనే కీలకం కానుంది. జయ్‌దేవ్, నటరాజన్, మయాంక్ మార్కండే కూడా తలో చేయి వేస్తే ఢిల్లీని కట్టడి చేయడం పెద్ద కష్టమేం కాదు.

డేవిడ్ వార్నర్ కష్టమేనా?

ఢిల్లీతో మ్యాచ్ అంటే ఠక్కున గుర్తుకొచ్చే ఆటగాడు డేవిడ్ వార్నర్. సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఛాంపియన్‌గా నిలిపిన సారథిగా డేవిడ్ వార్నర్ తెలుగు క్రికెట్ అభిమానులకు సుపరిచితుడు. అతడి ఇన్‌స్టాగ్రామ్‌లో టాలీవుడ్ సినిమాలకు సంబంధించిన హిట్ డైలాగులకు యాక్షన్ చేసి నవ్వులు పూయించాడు. అలాంటి క్రికెటర్‌ను హైదరాబాద్ కెప్టెన్సీ నుంచి తొలగించడంతోపాటు జట్టు నుంచి తప్పించింది. తర్వాత ఢిల్లీ సారథిగా వెళ్లిన అతడు హైదరాబాద్‌పై మాత్రం చెలరేగిపోతుంటాడు. కానీ, చేతి వేలికి గాయం కావడంతో ఈ సీజన్‌లో గుజరాత్ మ్యాచ్‌లో వార్నర్ ఆడలేదు. అతడి గాయానికి స్కానింగ్ తీయగా.. ఎలాంటి ఫ్రాక్చర్ లేదు. కానీ, వేలి వాపుతో బాధపడుతున్నాడు. దీంతో హైదరాబాద్‌తో మ్యాచ్‌కు అందుబాటులో ఉండటం కష్టమేనని ఢిల్లీ క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.

### పిచ్ పరిస్థితి..

ఐపీఎల్ 17వ సీజన్‌లో ఢిల్లీ వేదికగా జరగబోయే తొలి మ్యాచ్ ఇదే. ఇంతకుముందు మహిళల ప్రీమియర్ లీగ్‌లో సగం మ్యాచ్‌లు ఇక్కడే జరిగాయి. దీంతో మైదానాన్ని సిద్ధం చేసేందుకు సమయం పట్టింది. డబ్ల్యూపీఎల్‌లో కొన్ని మ్యాచుల్లో భారీ స్కోర్లు నమోదైనప్పటికీ... టోర్నీ సాగే కొద్దీ పిచ్ మందకొడిగా మారిపోయింది. పేస్‌తోపాటు స్పిన్‌కూ అనుకూలంగా ఉంటుందని క్రికెట్ విశ్లేషకుల అంచనా. ఇప్పటివరకు ఇరు జట్లూ 23 మ్యాచుల్లో తలపడగా.. ఢిల్లీనే 12-11తో ఆధిక్యంలో నిలిచింది. గత ఆరు మ్యాచుల్లో హైదరాబాద్‌పై ఢిల్లీ ఐదింట్లో గెలిచింది.

### తుది జట్లు (అంచనా):

ఢిల్లీ: పృథ్వీ షా, సుమిత్ కుమార్, జేక్ ఫ్రేజర్, ట్రిస్టన్ స్టబ్స్, షై హెూప్, రిషభ్ పంత్ (కెప్టెన్/వికెట్ కీపర్), అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, ఇషాంత్ శర్మ, ముకేశ్ కుమార్, ఖలీల్ అహ్మద్. ఇంపాక్ట్ ప్లేయర్: అభిషేక్ పోరెల్.

హైదరాబాద్: ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఐదెన్ మార్క్రమ్, హెన్రిచ్ క్లాసెన్ (వికెట్ కీపర్), అబ్దుల్ సమద్, నితీశ్ రెడ్డి, షహ్‌బాజ్ అహ్మద్, పాట్ కమిన్స్ (వికెట్ కీపర్), భువనేశ్వర్ కుమార్, జయ్‌దేవ్ ఉనద్కత్, నటరాజన్